

ఆంధ్రసచిత్రవారపత్రిక
28-2-75
60



ఇది మీలో ఆశ్చర్యాన్ని కలిగించే సంగతే. 'టెరీన్'® బట్టలవలన ఎన్నో అద్భుతమైన లాభాలున్నాయి. 'టెరీన్' బట్టలతో తయారు చేయబడిన చొక్కాలు మామూలు చొక్కాల కన్న మూడింతలు మన్నిక గలవి. వాటికి మీరు కొంచెం అదనంగా చెల్లించవలసి ఉంటుంది. కాని మీరు చెల్లించేదానికి మూడింతలు విలువ లభిస్తుంది. అందుకే, బట్టలపై, 'టెరీన్' ట్రేడ్‌మార్క్ చూడడం వలన మీకెంతో లాభిస్తుంది. 'టెరీన్' బట్టలు చిరకాలపు మన్నికగలవేగాక, వాటిని వాడడం కూడా సులభం. లాండ్రీ బిల్లులు ఎక్కువగా చెల్లించే పని ఉండదు. 'టెరీన్' బట్టలతో కుట్టించిన చొక్కాను ఇంట్లో హాయిగా ఉతుక్కోవచ్చు. అది ముడతలు పడిపోదుగనుక ప్రత్యేకమైన శ్రద్ధ వహించనక్కర లేకుండా ధరించవచ్చు.

® 'టెరీన్'— కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్.

CHAITRA-CAFI-313 TEL

ఇంతకు పూర్వం ఎన్నడూ లభించని సదుపాయం!

సింగర్ సమకూర్చే మరో సదవకాశం.

మీయొక్క

మెరిట్*

కుట్టు మెషీన్

ఖరీదును

3 నెలలలో చెల్లించవచ్చు

అంతేకాదు, లిస్ట్ ప్రైస్‌కు మించి ఓ పైసా కూడా చెల్లించక్కర్లేదు.

"ఇది నిజంగా విచిత్రమే"

సింగర్ వాయిదాలలో కొనే సదుపాయాన్ని సమకూరుస్తోంది—అదనంగా ఏ మాత్రం చెల్లించే పని లేకుండా.





"నేనెంత ఆదా చేయగలనో ఊహించండి!"

దీని ఖరీదును 3 నెలలలో చెల్లించి వేస్తే మీరు ఎంత ఆదా చేయగలరో ఆలోచించండి. మీరు లిస్ట్ ప్రైస్‌కు మించి ఏమీ చెల్లించక్కర్లేదు. దీని ఖరీదును మీరు తిరిగి ఎంత త్వరగా రాబట్టగలరో ఆలోచిస్తే మీకే ఆశ్చర్యం వేస్తుంది. అయినా, ముందు ముందింక అంతా ఆదాయే మరి!

"అదనంగా ఓ పైసా కూడా చెల్లించక్కర్లేదు!"

మామూలుగా వాయిదా పద్ధతిలో కొంటే, ధర కొంచెం ఎక్కువగానే పడుతుంది. ఎందువలన?


మీరు చెల్లించే అదనపు సొమ్ము మీకా సౌకర్యాన్ని కల్పించేందుకు కంపెనీకయ్యే ఖర్చు మాత్రమే. అయినా ఫరవాలేదు. ఎందుకంటే, మీ మెరిట్ కుట్టు మెషీన్ ఖరీదును చెల్లించడంతోపాటు ఆదా కూడా చేస్తారు మరి! (ఇక మీ బట్టలకు కుట్టు కూలి చెల్లించే పని ఉండదుగా).





"ఇది చిరకాలం మన్నుతుంది!"

అవును నిజమే మరి! అయితే సింగర్ సమకూర్చే సదుపాయం కొద్ది కాలానికే పరిమితం. అందుకే త్వరపడండి. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని మీరూ వెంటనే కొనుక్కోండి. మీరు దగ్గరలోని సింగర్ షాపునుగానీ డీలర్‌నుగానీ సంప్రదించండి.



ప్రపంచానికే మేము కుట్టు పనినేర్పాము. ఇది లోక విదితమే.

సింగర్

సింగర్ సూయింగ్ మెషీన్ కం. 207, డి. ఎన్. రోడ్, బొంబాయి 400 001.

* సింగర్ కంపెనీవారి ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-79 TEL

✻ లోకం పోకడ — జయమెన్ ✻



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 28-2-'75
ఆనందనామ సం. మాఘబహుళ బ. తదియ
సంపుటము : 68 సంచిక : 24

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33-80 పై.
ఆరుమాసాల చందా – రు. 16-90 పై.
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
"చీకటి వెలుగులు"లో పద్మప్రియ

క థ లు :

లక్షల్లో ఒకడు ... 6
రాజీ (పెద్దకథ) ... 12
పులిచంపిన లేడినెత్తురు ... 34

సీరియల్ కథలు :

అహం-అనురాగం ... 19
చిగురించిన జీవితం ... 26

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ — 4, నమ్మా నమ్మకపో — 7, ప్రశ్నావళి—11, హైదరాబాద్ నోట్‌బుక్—16, ఫాలాక్స్ని డైరీ — 18, సినిమా — 22. యువతరం—28, వారఫలం—32, ధర్మపథం, డాక్టర్ సలహాలు—42.



తారకరామా పిక్చర్స్ వారి

కథానాయకుని కథ


దర్శకత్వం: డి. యోగానంద్ నిర్మాత: కె. డి. వి. ప్రసాద్, బి.ఇ.

VIJAYA

విజయా కంబైన్స్

లక్షల్లో ఒకడు

యండమూరి సత్యనారాయణరావు



"ఛీ ఛీ! ఎవడ్నడిగినా ఒకటే జవాబు. ఎదటి మనిషి బాధని గుర్తించలేని విళ్ళందరూ ఎందుకు పుట్టార్రో...!"

"సరే! యిప్పుడెవడా జవాబు చెబ్తాడో చూస్తా!"

"ఎందుకైనా మంచిది ఎవడైనా ఉన్నాడేమో మళ్లీ అదే కూత కుయ్యడానికి" చుట్టూ చూసాను–పార్కులో నేను కూచున్న చోటు నించి కనుచూపు మేరలో ఎవరూలేరు. అందుకే ధైర్యంచేసి ఆ మాటలు గట్టిగా అన్నాను.

"నేను సమర్థుణ్ణికానా ?"

"కావు, కావు" అరిచింది కాకి.

"ఛీ! వెధవ బ్రతుకు, చివరికి దీనిక్కూడ నేనంటే అలుసే."

అక్కడేఉన్న రాయి తీసి బలమంతా ఉపయోగించి దాని మీదకి విసిరాను. కాకికి తగల్టం కాదు సరికదా ఓ గజం దూరం నించి పోయిందా రాయి. ఒక్కసారిగా ఏడు పొచ్చేసింది. మళ్లీ చుట్టూ చూసి జంకుగా బీడీ, అగ్గి పెట్టె తీసాను.

"అగ్గిపుల్ల ఒకటేవుంది. దీంతో వెలుగుతుందో లేదో"

"వెల్గక్కపోతే, యింకెవర్నైనా నిప్పడిగి అంటించుకోడానికి యిదేమో బీడియాయె ఏడిసి..."

"నేనే సమర్థుణయితే ఈ బీడీ, ఒక అగ్గిపుల్లకే అంటుకొని తీరునుగాక!" గీసి బీడీ వెలిగించాను. నా ముఖం సంతోషంతో బీడీ లాగానే వెలిగింది.

"ఔను! నేనెట్లాగూ సమర్థుణ్ణే ..."

"మరెట్లా నాన్నగారి కా విషయం తెలిసేట్లు చేయడం."

"ఎట్లాగైనా తెలియాలి. లేకుంటే పొద్దుట అన్ని మాటలంటారా. నే నుత్తి వాజమ్మనట! నెత్తిన రెండ్రూపాయిలు బెట్టమ్మితే పైసాక్కూడా ఎవరూ కొనరట నన్ను!"

"అక్కడికీ బి. ఏ. పాసయ్యానా లేదా. ఉద్యోగమిప్పించలేక నా పైనపడి ఒహటే గోల !"

"ఈ దరిద్రానికి తోడన్నట్లు, ఆ కిళ్లీ కొట్టు వెధవ కూడా అప్పుడే రావాలా ... థూ ! థూ..."

చెయ్యి చురుక్కుమంది. బీడీ కింద పడేసాను.

"ఛీ ! దీనికీ తెల్సు నేనేమీ చెయ్యలేనని!" పంటితో పెదాన్ని బిగపట్టి లేచాను.

"ఇప్పుడు యింటికెళ్తే మళ్లీ గొడవ! ఛీఛీఛీ! యిండియాలో పుట్టడమే బుద్ధి తక్కువ. వెధవ నిరుద్యోగపేడుపు! వెధవది తొందరగా చచ్చినా పీడా పోవును."

"హమ్మో ... తీరా చచ్చాకా టీచరు పోస్టొస్తే...అందుకే యిప్పుడే చావకోడదు. అదేవౌతుందో చూసుకొని చావాలి."

"చక్కగా ఆ టీచరు పోస్టే వస్తేనా ... మొదట్నెల జీతం రాగానే యింట్లోంచి వెళ్లిపోయి, ఎక్కడైనా రూము తీసుకోవాలి. నా బతుకు నేనే బతుక్కోగల్నని నాన్నగారికి తెలియాలి."

"ఛా ! ఛా! నాన్నగారికి మాత్రం నేనంటే ప్రేముండదా ? ఏదో చికాకులో అట్లా అంటారే గానీ. కనుక యిహనించి నా జీతం కూడా నాన్నగారికిచ్చేసి చేదోడు వాదోడుగా ఉండాలి."

"అసలెంతో జీతం ?...బహుశా..."

"అన్నయ్యా !" పిల్చాడురవి.

"అరరే! యిల్లుదాటొచ్చేస్తున్నానే !"

"ఎంట్రా ఆ అరుపు?" వాడికేసి విసుగ్గా చూస్తూ యింట్లోకి నడిచాను.

అయినా నే నట్లా ఆలోచన్లోపడి యిల్లు దాటి పోతూండటం, రవి పిలుస్తూండటం మా కలవాటే !

"వచ్చావా! నాయనా..."నాన్నగారు నన్ను చివాట్లేసిన రోజు అమ్మట్లా అడగడంకూడా అలవాటే !

"అయినా అమ్మక్కాకపోతే నేనెవరిక్కావాలిలే."మెల్లిగా నాగదిలోకి నడిచాను.

"ఛీ ! ఎప్పుడైనా ఈ గది శుభ్రంగా ఉందా ?"

"ఆహాఁ! ఎందుకుండేదికాదు? ఇది నీ గదీ అని పేరు పడకముందు మా చఖ్ఖ్వహా ఉండేది" అంతరాత్మ జవాబు.

"ఓహ్! ఈ అంశరాత్మొకటి. యిది లేకుంటే ఎంత హాయిగా ఉండును. దీనికి రావల్సినప్పుడాదుగా పౌరుషం!"

"అన్నానికి రారా బాబూ" అమ్మ పిలుపు.

"నే రాను" అరుద్దామనుకొన్నాను. కాని నాన్నగారొస్తే తిట్లతో నంజుకోని ఆ అన్న మంతా ఎట్లాగూ తినాలి. కనుక లేచాను.

"దేనికైనా అప్లికేషను పెట్టుకోరా నాన్నా!" అంది అమ్మ, తను ప్రస్తుతాన్కి కన్నీళ్లు పెట్టుకొంటూ.

"పెట్టుకొంటాను, నా తల్లీ సుకెళ్లి ఏ రైలు కిందో పెట్టుకొంటాను, నాన్నగారేమో ఎవరికీ చెప్పరు, దక్షిణమా యివ్వలేం. మరి ఈరోజుల్లో ఉద్యోగాలు కావాలంటే ఎక్కణ్ణుంచివస్తాయ్" నేనరవగల్గింది అమ్మమీదేనని నాకు బాగా తెల్సు.

"నాన్నగారొస్తున్నారోచ్!" బయట్నుంచి కేక రూపంలో నన్ను హెచ్చరించాడు రవి.

"నాన్నగారు వీధి మలుపులో ఉండగానే వాడట్లా అరవడం, నే చేస్తున్న పనట్లాగే వదిలి నా గదిలోకి దూరడం కూడా మా కలవాటే!"

"నే నేడవాల్సింది పోయి, నువ్వెందుకమ్మా బాధపడతావ్" అంటూ కంచడన్నాన్ని రెండు ముద్దల్లో మింగి, నా గదిలోకి దూరాను.

"ఈ వెధవ రాలే యింకా!" నాన్నగారు చెప్పులిప్పుతున్న శబ్దం.

"ఆ వెధవ నేనేనని తెల్సినా, రవేమో నన్న ఆశ!"

"ఎందుకండీ వాడ్ని ఊరికా అట్లా తిడతారు" అమ్మ కంఠంలో అరుదుగా కనిపించే కోపం.

"ఆ చవలాయికి నీ సపోర్టొకటి." అమ్మ కోపానికి దడిసే నాన్నగారు ప్రస్తుతానికి నన్నాకోటాతో వదిలేసి వంటింట్లోకినడిచారు.

"ప్చ్! వెధవట వెధవ! అసలీమాట కని పెట్టిన వెధవెవడో! నా కోసమే ఆ మాట పుట్టినట్లు, ఎవరు పిలిచిన అదే మాటతోనే గదా! ఛీ! ఛీ! రఘూ అని నాకో చక్కని పేరుందని,దాంతోపిలిస్తే లోకాలేవీ మునగవనీ వీళ్లకెట్లా తెలుస్తుంది. ఇహ ఈ బతుకు మొత్తానికి వెధవనేనేమో! అసలింతవరకు ఎవరైనా పిల్చారా నన్ను రఘూ అని!"

"ఆఁ! సుమ పిల్చేది చక్కగా, రఘూ అని"

"ఔను ఐదో క్లాసులోనే నయం! సుమైనా ఉండేది చక్కగా మాట్లాడు కోటానికి!"

"నువ్వు మంచోడివి రఘూ! రామేమో ఉత్తి అల్లరి వాడు. నువ్వు హోం వర్కు చెయ్యకులే! నీకివ్వాళ జొరమొచ్చేసిందని మా నాన్నతో చెబ్తా!" అనేది నేనిచ్చిన జామకాయ తింటూ.

"ఓహో! అవునుగదూ! సుమా వాళ్ల నాన్న యించఖ్ఖా టీచరు."

"ఓనూ యింతకీ టీచరు పోస్టు సంగతే మరిచిపోయానేంటి చెప్మా యింతసేపూ... చక్కహా అదే నాకొస్తేనా!"

"ఒరే! వెధవా!"

"అరే నాన్నగారొచ్చారెప్పుడో, గదిముందర నించొని పిలుస్తున్నారు"

"నన్నేనా? ఎహేఁ! కాదు రవినేమో?"

"ఏం చేస్తున్నావురా? దున్నపోతా!"

"మర్యాదగా పిలవలేరా? ఏంటా పిలుపు? అంత బాధగా ఉంటే చెప్పేయండి, పొయ్యే సన్యాసుల్లోనయినా కలుస్తాను" అందామని ఉంది మనస్సులో.

"పలకవేరా!" అనుమానంగా లోపలికితొంగి చూసారు.

"ఏంటండీ?" మెల్లిగా అడిగాను.

"రేపు పరంధామయ్యగారి దగ్గర కెళ్లు. వాళ్లల్లుడి ఆఫీసులో ఏవో ఖాళీలున్నాయట" అంటూ వెనక్కి తిరిగారు.

"ఎవరీ పరంధామయ్య? ఎవరాఅల్లుడు? ఎక్కడా ఆఫీసు? ఎన్నా ఖాళీలు? ఏంటా ఖాళీలు?" గుక్కతిప్పుకోకుండా గబగబా అరిచాను నాన్నగారు యింట్లోంచి బైటి కెళ్లడం చూసి.

"కనుక్కొని చెప్తాలేరా బాబూ!" అంది అమ్మ వంటింట్లోంచి.

* * *

"ఇదేనా ఆ యిల్లు...ఏదో నేమ్‌బోర్డున్న ట్లుందిగా...పరంధామయ్య, రిటైర్డ్ జడ్జి హ...హా...యిదే...యిదే...లోపలివాళ్లనెట్లా పిలవడం? హమయ్యా కాలింగ్ బెల్లుందిగా... అయినావీట్లన్నమ్మిందెవడు...మోగుతుందో? మోగదో? ఏదైనా గాని మనకర్తవ్యం నెర వేర్చాలిగా! యిదే గనుక మోగినట్లైతే నాకు తప్పకుండా ఉద్యోగమొస్తుంది. ఆఁ మోగిందే...ఎవరోతలుపుతీస్తున్నట్టున్నారే!"

"అబ్బ ఈనేనా పరంధామయ్య! ఎంత నిరాడంబరంగా ఉన్నాడు? అసలు కొందరికీ ఖద్దరు బట్టలు ఎంతో హుందాని తెచ్చి పెడతాయి."

"నమస్కారమండీ"

"నమస్కారం బాబూ! ఎవరు మీరు?"

"నేను మల్లయ్య గారబ్బాయినండీ"

"హోర్నీ మల్లిగాడి కొడుకువట్రా నువ్వు! చెప్పవేంటి! ఎంతెదిగావురా! రా! రా! లోపటికిరా"

"ఆహా!! నాన్నగారికీ ఈయనకీ యింత

నమ్మా నమ్మకపో

★ ఆఫ్రికాలోగల "వెల్‌విట్సియా" మొక్క నూరు సంవత్సరాలు బ్రతుకుతుంది. కాని దాని జీవిత కాలంలో రెండే ఆకులు తొడుగుతుందిట!

★ జిరాఫీకి 18 అంగుళాల పొడవైన నాలుక వుంటుంది అంటారు.

★ మంచి జాతికి చెందిన బ్రహ్మజెముడు మొక్క నాలుగు అంతస్తుల భవనం కన్నా ఎక్కువ ఎత్తుకి పెరుగగలదుట!

★ ప్రపంచంలో అతి సులభంగా జ్ఞాపకం పెట్టుకొనే వూరిపేరు నార్వే దేశంలోగల ఒక గ్రామం — "ఏ"

★ ఒంటెకు మూడు కనురెప్పలు వుంటాయి అంటారు. రెండు ఇసుక ప్రవేశించకుండా వుండడానికి, ఇంకొ కటిదుమ్మును తుడిచివేయడానికీనుట!!

★ మనం తుమ్మినపుడు - అది గంటకు నూరుమైళ్ల వేగంతో మన నోటి నుంచి బయటకు వస్తుందిట!

★ కందిరీగలు మనిషికన్నా ముందుగానే కాగితాన్ని కనిపెట్టి గూళ్లు అల్లడం నేర్చుకున్నాయి!

పరిచయముందా! మరి నాన్నగారింత కాలం ఎందు కూరుకొన్నట్లబ్బా!"

"రామయ్యా! ఎవరూ వచ్చింది?" పక్కగదిలోంచి ప్రశ్న.

"అయ్యా! మా బామ్మర్ది కొడుకని చెప్పాను కదండీ! ఖమ్మం నించొచ్చాడు."

క్షణంసేపు నామతి పోయింది.

"వీడికేమన్నా పిచ్చా ఏం! నే ఖమ్మం నించి రావడమేమిటి? అయినా ఈ ముసలాడి పేరు పరంధామయ్య లాగా లేదు కూడాను. ఎందుకైనా మంచిది – అడిగేస్తే సరిపోతుంది."

"క్షమించాలి! మీ పేరు పరంధామయ్యేనా?"

"ఏడిశావులేరా! నేను పరంధామయ్యగారి గుమాస్తాని–అయినా మీ నాన్నన్నీ విపులంగా రాసాడ్లేరా నాక్కు. విన్నన్నేవంటాడు వెళ్లిపోయేడు. ఈరోజు నించే వంట పన్లోకి జేరు. ఏంటా బెదురు చూపులు. పద పద పద!"

"ఛూ! వంట చేయాల్ట వంట!" వాణ్ణి చూస్తే నాకసయ్యం పుట్టింది.

"ఏవయ్యా! నన్నెవరనుకున్నావో ఏమో గానీ, నేన్నీబామర్ది కొడుకునూగాదు, ఖమ్మం నించి రానూలేదూ–పరంధామయ్యగారి కోసం వచ్చాను–పొయ్యాయన్తో ఆ విషయం చెప్పు!" గసిరాను.

విషయం చూచాయగా గ్రహించాడేమో నాకేసి బెదురు చూపులు చూస్తూ గదిలోకి వెళ్లాడు.

కొంచెం సేపటికి ముతక పంచెతో, చొక్కా కూడా లేకుండా, ముక్కు మీంచి ఎప్పుడు కిందకు దొర్లుదావా? అని ప్రయత్నించే కళ్లజోడుతో మరొకడు బైట కొచ్చాడు.

"పరంధామయ్యగార్ని పిలవ్వోయ్."

"ఎవరోయ్నువ్" ఘర్జరించాడు.

"పరంధామయ్యగారు కావాలండీ" కరుస్తాడేమోనని వెనక్కో అడుగేస్తూ అన్నాను.

"కనపట్టంలా!" చుట్టూ చూసాను. ఎవరూ లేరు. "లేదు" అన్నాను.

"మంచి కళ్ల డాక్టరొక డొస్తున్నాడు, నాకు బాగా తెల్సులే..."

"చూపు కాదోయ్ కనపడంది. పరంధామయ్యగారు..." అతని మాటలు మధ్యలోనే త్రుంచేస్తూ, అసహ్యంగా చూస్తూ అన్నాను.

"యిన్ని మాటలు దేనికి, నేనే పరంధామయ్యను"

మరుక్షణం ఆయన కాళ్లమీదున్నాను. ఆ సమయంలో నాకు "ఎంత చదువు చదివినా, లోకజ్ఞానం లేని వారిపని యింతే గదా" అనిపించింది.

"మల్లయ్య కొడుకువా ఏంటి!" కళ్లు చిట్లిస్తూ అనుమానంగా అడిగాడు.

"లేవోయ్! లే! లే! మా అల్లుడొస్తున్నాడ్నీకుద్యోగ మిప్పించేస్తా, లే! లే!"

"చిన్నప్పుడు కురుక్షేత్రంలో దుర్యోధను డేసినట్టున్నాడీన" అనుకొంటూ వెనక్కి తిరిగాను.

"హోర్నీ నువ్వటోయ్! ఎన్నాళ్లకి

చూసాను ! ఏంచేస్తున్నావిప్పుడు ? అయిందా బి. ఏ. ?''

"మీరాండీ ! బి. ఏ. పాసై ఏణ్ణర్ధమైందండీ." అంటూ మా నాన్నగారు నన్ను పంపించిన సంగతి చెప్పాను.

నేను గుంటూరులో బి. ఏ. మొదటి సంవత్సరంలో ఉండగా, ఈయన సి. ఎ. నాల్గో సంవత్సరంలో వున్నాడు. బత్తాయి కాయలు తింటం దగ్గర్నించి, ఛస్పోడుకోడం వరకు కల్సే చేసేవాళ్లం.

"ఐ. ఎ. ఎస్. పాసై కలక్టరవ్వాల్సిన వాడివి నీకేంటోయ్. ఈ కష్టాలు. సరే! మా ఆఫీసులో ఎల్డీసీ పోస్టులు ఖాళీఉన్నాయి. ప్రస్తుతానికది చెయ్యి. తర్వాత చూద్దాం." అంటూ నిట్టూర్చాడు.

కలక్టరవ్వాల్సిన వాడివన్నందుకో, ఎల్డీసీ పోస్టిస్తానన్నందుకో నా మనసు సంతోషంతో ఉరకలేసింది. ఆయన కార్లోనే ఆ ఫీ సు కు తీసుకెళ్లాడు.

"కూర్చోవోయ్" అన్నాడాయన తన కెదురుగా ఉన్న కుర్చీ చూపించి.

"థాంక్యూసార్" అంటూ కుర్చీలో కూచున్నాను.

"ఇదుగోనోయ్. ఓ అప్లికేషన్రాయి" అంటూ ఓ తెల్లకాగితం యిచ్చాడు. యింతలో టెలిఫోన్ మోగింది.

"ఎస్సార్ ... ఔన్సార్ ... సరేసార్ ... అట్లాగేసార్ ... తప్పకుండా సార్ ... అది నా అదృష్టం సార్ ... పంపండి సార్ ... ఫర్లేద్సార్..." అవతల ఎవరు మాట్లాడుతున్నారో ? ఏం మాట్లాడుతున్నారో తెలీదు గాని ఈయన జవాబులు మాత్రం యివి.

"సారీనోయ్! ఆ రెండు పోస్టులకీ మినిష్టరుగారి కేండిడేట్లు ఉన్నార్ట అయ్యామెక్స్ట్రీమ్లీ సారీ! ఈ సారేవన్నా ఖాళీలుంటే తప్పకుండా ట్రై చేస్తా! అయినా నీ కెందుకోయ్ ఎల్డీసీ పోస్టు. ఐ. ఎ. ఎస్. చెయ్యి. మా లాంటి వాళ్లమే నీ దగ్గర కొస్తాం!" అంటూ లేచాడు.

"వస్తానండీ!" అంటూ లేచి బయటి కొచ్చాను.

"ఉహూ! ఐ. ఎ. ఎస్. చేస్తే తనే నా దగ్గర కొస్తాట్ట. ఏ మినిష్టర్నో అయితే ఐ. ఎ. ఎస్. లే వస్తారుగా నా దగ్గరికి. బతకలేక ఒకడేడుస్తుంటే, ఉన్న బతుకు చాలక యింకోడేడుపు." నా ఆలోచన్లకి నాకే నవ్వొస్తుంది.

"ఉద్యోగం లేదు ఏంలేదు పో, అంటే పోన్లే మామూలే అనుకొందును. యిదో కొత్తరకం బాధ"

జీవితంలో అప్పుడప్పుడు మరీ ఆశపెట్టి పారిపోయే సంఘటనలు ప్రాప్తిస్తూంటాయి. బి. ఏ. చదివానేగానీ, లోకజ్ఞానం నాకేమాత్రం లేదని యిప్పుడే తెలుస్తుంది.

"అయినా అతనుమాత్రమేం చేస్తాడ్లే, నాకేగనక ఆ ఉద్యోగమిస్తే, ఇహ, తనెళ్ళ యింకో ఉద్యోగ మెతుక్కోవాల్సి వచ్చేట్టు చేస్తాడామంత్రి!"

"అన్నయ్యా!" రవి అరుపు విని యింట్లోకి నడిచాను.

"ఏమైందిరా!" అడిగిందిఅమ్మ ఆశగా.

అమ్మ ముఖంలోకి చూసిననాకు గొంతులో ఏదో అడ్డం పడ్డట్లు అయింది. ఎంతమంది నిరుద్యోగులు, ఎట్లా యిలాంటి సంఘటన లెదుర్కొంటున్నారో నాకైతే తెలీదు. కాని నాకుమాత్రం ఆ క్షణాన నా తలని తీసుకెళ్ళి వేగంగాపోయే రైలుకింద పెట్టుకోవాలని అనిపించింది.

"అమ్మా! యిది భారతదేశం! ఎలక దూరే సందుంటే ఏనుగులే దూరాయి" నాలో నేనే నవ్వుకుంటూ గదిలోకి నడిచాను.

"ఏమయిందిరా!" అన్నాలదగ్గర నాన్నగారు అడిగారు.

జరిగిందంతా మెల్లిగా, భయంగా చెప్పాను.

"ఔన్లే! మనమొఖంచూసి ఎవడిస్తాడ్లే ఉద్యోగాలు!" చెయ్యి కడుక్కొని లేచి పోయారు నాన్నగారు.

"ఛీ వెధవా! యింట్లోంచి బైటకు నడువు" అని నాన్నగారు అనుంటే చిర్నవ్వుతో. యింట్లోంచి పోకపోయినా యింత బాధపడే వాణ్ణిమాత్రం కాదు.

"యింత చదువు చదివింది నాన్నగారి తిట్లలోని వాడి గ్రహించడానికే గదా!" అనిపిస్తుందొక్కోసారి.

"ఎన్నాళ్లరా నాయనా యిట్లా" దీనంగా గొణుక్కుంటుంది అమ్మ. పెరుగన్నం రుచి తెలీకపోయినా, కన్నీళ్లుమాత్రం ఉప్పగా ఉన్నాయి.

ముఖం తుడుచుకుంటూ బైటకొస్తున్న నాకు "ఒరే! యివ్వాళ మ్యాట్నీకి చెక్కేద్దామా!" అంటూన్న వేణు మాటలు వినిపించాయి.


వేణు పక్కింటి వాళ్ళబ్బాయనుకొంటా. రవి ఫ్రండు.

"నాదగ్గర పావలాయే ఉందిరా, ఎట్లా మరి ?" రవి ఆకాశంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు.

"మీ అన్నయ్య నడగరా"

"ఛ! వాడా! వాడికుద్యోగం లేదూ, సజ్జోగం లేదు. ఈ పావలా లాక్కోకుంటే అంతేచాలు." రవి జవాబు.

గుండెల్లోంచి ఎవరో కత్తితో చీల్చుకొని బైటకొస్తున్నట్లు అనిపించింది. గుండెను చేత్తో పట్టుకుని వెనక్కు తిరిగిన నాకు



కన్నీళ్లతో అమ్మ కనిపించింది!! తెచ్చిపెట్టు కొని చిన్నగానవ్వి గదిలోకి నడిచాను.

"ఆ రోత రగతి చదువుతూన్న రవి తెలియకే అనుండొచ్చా మాటలు. నన్ను మాత్రమే అంటున్నానని ఉద్దేశపడి అనుండొచ్చు, కానీ...ఈ దేశంలోని లక్షలాది నిరుద్యోగుల్ని అన్నట్టుకాదా? ఈ దేశాన్ని పరిపాలిస్తున్న మంత్రుల్ని అన్నట్టుకాదా!"

"అసలు ప్రతీ మంత్రినీ పదవిలోకి వచ్చే ముందు ఓ నాలుగు నెలలు ఏ ఆఫీసులోనో గుమాస్తాగా చేయమనాలి. ఆ జీతంతోనే ఆ నాలుగు నెలలూ బతకమనాలి. అప్పుడు ఈ భారతదేశం ఓ నాలుగు సంవత్సరాల్లో బాగు పడుతుంది."



బోర్నియో నుంచి ఒక జర్మన్ ఓడలో అక్రమంగా తీసుకుపోబడిన ఈ కోతి గత మార్చి నుంచీ ఫ్రాంక్‌ఫర్ట్ జంతు ప్రదర్శనశాలలో ఉన్నది. అక్కడ దాన్ని కొనేవారు ఎవరూ లేకపోవడంతో ఆ తస్కరించిన వ్యక్తి తిరిగి దాన్ని బోర్నియో తీసుకువెళ్లడానికి నిర్ణయించుకున్నాడు. ఉరాంగ్—ఉటాన్ అనబడే జాతికి ఈ చెందిన కోతులు 5,000 దాకా మాత్రం బోర్నియో, సుమత్రాలలో యింకా మిగిలి ఉన్నాయి. ఇవి అంతరించిపోయే ప్రమాదం వుందని జంతు నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

లక్షల్లో ఒకడు

గదిలో కూచోబుద్ధికాక మళ్లీ బైటి కొచ్చిన నేను "నాన్నా రవీ! యింకెప్పుడూ అన్నయ్యనలా అనకురా" అంటూ అమ్మ రవికి రూపాయి యివ్వడం చూసాను.

గబగబా గదిలోకి వచ్చి పాంటూ, షర్టు వేసుకొన్నాను.

"ఇహ, ఈ యింట్లో ఉండలేను" అని నా కర్థమైంది.

"నా దగ్గరున్నది రూపాయిన్నరేననీ, దాంతో మంత్రిగారబ్బాయి కాల్చే సిగిరెట్లు ఓ రెండు కూడా రావనీ నాకు తెల్సు... నాకున్నది బి. ఏ. డిగ్రీ మాత్రమేననీ, అదెందుకూ పనికిరాదనీ అది ఈ భారతదేశంలో రిషెలాగే వాళ్లలో చాలా మందికి కూడా ఉన్నదనీ" నాకు తెల్సు

"కానీ జీవితంలో ఏదో సాధించగలననే ఆశ నన్ను ముందుకు లాగిందా క్షణాన."

"నాన్నగారి బాధా, అమ్మ ఆప్యాయతా, రవి అమాయకత్వం, పరంధామయ్యగారి అల్లుడి భయం" ఒకటొకటిగా గుర్తొచ్చాయి.

డబ్బుల్లేని ప్రయాణీకు లేం చేస్తారో నేనూ అదే చెయ్యదలచు కున్నాను. మెల్లిగా రైల్వేస్టేషనుకు నడిచాను.

"ఆకలేస్తుంది. బీదవాడని తెలిస్తే చాలు, ఈ ఆకలికి మహా సరదా! లేకుంటే యింట్లో వెయ్యని ఆకలి రయిల్ స్టేషన్లో ఎందుకు వేస్తుంది? జామకాయల బండీ వైపు నడిచాను.

"రెండు పైసలకు జామకాయ కాదుగదా, రేగిపండు కూడా యివ్వను. ఫో! పొయ్యింకో ఎనిమిది పైసలు అడుక్కొచ్చుకో!" ఓంద్ర పెడుతున్నాడు బండివాడు.

"నాలుగు రోజుల్నించి మంచినీళ్లే తాగుతున్నా బాబయ్యా! ఒక్క చిన్న కాయ యియ్యి!" అంటూ రెండు పైసల్ని యిస్తూ దీనంగా అడుగుతుంది ముసలిది.

"చెప్పు తెగాలా! ఛంపేస్తా! ఫో ఫో!" అరుస్తున్నాడు బండివాడు.

ఆమె రెండు పైసలివ్వకుండా అడుక్కున్నట్లైతే నేనంత బాధపడే వాణ్ణి కాదు—కానీ ఆ రెండు పైసలు యివ్వడంలో ఆమెకు గల ఆత్మాభిమానం తెలుస్తుంది.

అమెరికాలో వివాహానికి ప్రాముఖ్యం దిగజారిపోవుచున్నదని ఒక సర్వే ద్వారా తెలిసింది. ఇది శాశ్వతమైన సూచనా? లేక యుద్ధానంతర మేర్పడిన పరిస్థితుల యొక్క తాత్కాలిక ప్రభావమా అన్నది తేలలేదు. వాటి అర్థమేమైనా, గత సంవత్సరంలో జారీ అయిన వివాహపు లైసెన్సుల సంఖ్యను 1973 సం. వాటితో పోలిస్తే 54 శాతం తగ్గిపోయినట్లు అంచనా!

"జీవితంలో యిలాంటి చిన్న చిన్న సంఘటనలే పెద్ద పెద్ద సత్యాలను తెల్పుతాయేమో! కనీసం అట్లా అనిపించొచ్చు నాలాటి వారికి."

ఏది ఏమైనా యిప్పుడా జామకాయల బండివైపు వచ్చుండకపోతే నేను ఏ మద్రాసో వెళ్లి లక్షలతో తిరిగివచ్చేవాణ్ణో, లేకుంటే ఆకలిబాధ భరించలేక ఆత్మహత్య చేసుకొనేవాడినో చెప్పలేను. కానీ ఆ ముసలావిడను చూసింతర్వాత భారతదేశంలో ఎంతమంది నాకంటే నికృష్టమైన బ్రతుకు బ్రతుకుతున్నారో అర్థమైంది. నేను యింట్లోంచి బైటకుపోతే ఏమాత్రం విలువచేస్తానో తెలిసినట్లయింది. నేను యింట్లోంచి బైటి కొచ్చేప్పుడు నాకుకలిగిన ఉత్సాహం, ఉత్సుకత యిప్పుడు ఊదేసినట్లయింది.

"మీకేం కావాలి బాబూ" బండివాడి పిలుపుతో ఈ లోకానికి వచ్చాను. ఆమెను తిట్టిన గొంతుకేనా యిది అనిపించింది.

జేబులోంచి రూపాయిన్నరాతీసి, ఆ ముసలిదాని గుప్పిట్లోపెట్టి, యింటివైపు నడిచాను.

"అన్నయ్యొచ్చాడోచ్" అనరిచాడు రవి యింట్లో కడుగు పెట్టగానే.

నాన్నా, అమ్మా గబగబా బైటకొచ్చారు.

అమ్మ నా నోట్లో లడ్డూ పెట్టింది.

"నీకు టీచరుగా పోస్టింగార్డర్స్ వచ్చాయిరా యివ్వాల్టి పోస్టులో" నాన్నగారు నిర్మలంగా నవ్వుతున్నారు.

సంగతి అర్థమైంది,

ఆ విధంగా ఓ నలుగురు కాబోయే నిరుద్యోగులకు తండ్రినై, కొన్నివందలమంది కాబోయే నిరుద్యోగులకు మాస్టారినై, దేశంలో ఒకనిరుద్యోగిసంఖ్య తగ్గించాను.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. జె. ఆర్. విశాఖపట్నం.

తెలివైన మీ సమాధానాలు చదువుతూంటే మీకో డాక్టరేట్ ఇవ్వాలని నేను స్నేహితులు నిర్ణయించుకున్నాం. మీకేమైనా అభ్యంతరమా?

అభ్యంతరంన్నర సార్ ! నా తెలివిని డాక్టరేట్ సోలతో కొలిస్తే భరించలేను.... అది దిన దినం క్షణక్షణం అనుక్షణం విస్తరిస్తూ పోవాలన్న కోరిక వుంది నాకు. దాన్నలా మీ డాక్టరేటుతో ఆపేస్తారా?

శ్రీ శుభ. రామచంద్రపురం.

మీరు ఒక వ్యక్తిని ఎంత అభిమానించినా, మీకు నచ్చని విషయం గురించి ఆ వ్యక్తిని విమర్శించగల ధైర్యం ఉందనిపించింది. రంగనాయకమ్మగారి మీద మీరు రాసిన లేఖ.

నిజమే. నాకు రంగ ఎంత ఇష్టమో రామాయణమూ అంతే ఇష్టం. రామాయణం మీద అలాంటి కొత్త భాష్యాలు రాసి కాలం వృధా చేస్తూందని బాధ. రామాయణంలో, భారతంలో, వేదాలలో, ప్రబంధాలలో స్త్రీలెలా ఉంటే ఇప్పుడెందుకు? ఆనాడు ఎన్ని టన్నుల నెయ్యి హోమంలో పోస్తే ఇప్పుడెందుకు? . . ప్రస్తుతం వదలి భూతంలోకి చూడ్డం— పలాయన వాదం కాదా? ఈ సమాజంలో జీవచ్ఛవాలలాగా బ్రతికేస్తున్న స్త్రీ జాతి మాట వదలి— సీత, సావిత్రి, అనసూయలకు జరిగిన అన్యాయాలు మనం కడిగి వడబోస్తే— ఏమిటి అర్థం? అంత దారుణమైన పరిస్థితిలో యీనాటిస్త్రీ లేదని సంతోషించమనా?!

ఎస్. వి. ఎల్. ఏలేశ్వరం.

పెద్ద చదువులు చదువుకుంటేనేనా మనిషికి విలువ? చిన్న చదువుకి లేదా?

ఏది పెద్ద చదువు? ఏది చిన్న చదువు? ఎవరు చెప్పకలరు? ఈ మధ్య మన ప్రధాని బొంబాయి వెళ్లినప్పుడు ఒక్క పదేళ్ల క్రితం దాకా రిక్షా లాక్కుంటున్న నిరక్షరాసుడ్ని— ఇప్పుడు ఫ్యాక్టరీలకు అధికారి అయిన సంగతి చెప్తూ పరిచయం చేయబడ్డాడని వార్తలు చూడలేదా? అదే— అతి అధునాతనమైన ఇంజనీరింగ్ శాస్త్రీయ విజ్ఞానపారంగతులై డిగ్రీ కాగితాలు చేతపట్టుకు తిరుగుతున్న ఉన్నత విద్యావేత్తలని చూడ్డంలేదా?...

జి. వి. ఎస్. ఎల్. ఎస్. విశాఖపట్నం.

ప్రస్తుతపు ప్రపంచంలో మానవుడు ఏ ఆశతో జీవిస్తున్నాడండీ?

రాగల రోజులు బాగుండొచ్చన్న ఆశతో.

జి. ఆర్. బి. చేవూరు.

మనిషికి జన్మ నిచ్చినది తలి తండ్రులే అయినా దానికి న్యాయం చేకూర్చేది తాళి కట్టిన భార్యే కదా? అటువంటప్పుడా భర్త మానవత్వం లేకుండా ప్రవర్తిస్తూంటే ఆ భార్య ఎవరి మాట వినాలి?

బాగుంది చిట్టి చెల్లెలా సందేహం? . . . పరమానందయ్య శిష్యుల అనుమానంలాగే ఉంది! ఈ మీమాంసకే స్థానం ఉండదు— అంతరంగంలో — ఏది మంచిది అని తోచి— అదే చేసినప్పుడు (ఎటొచ్చీ నీ మంచి ఎదుటి వాడికి ప్రాణ హాని కాకూడదు!)

పి. ఆర్. ఎస్. వేములవాడ.

తల్లి కడుపు చూస్తుంది. భార్య?

పర్సు చూస్తుంది!

ఎమ్. ఎస్. ఎస్. పామిడి.

జీవితం కష్టసుఖాల మిళితం అంటారు. నా జీవితంలో సుఖం అన్నది మచ్చుకైనా లేదు. కన్నీటి గాథలా సాగిపోతూంది . . .

ఇంకేం? మంచి సినిమా కథ అవుతుంది. ఎంత ఏడుపుగొట్టు కథ అయితే అంత మంచిది అంటారు—'ఆడవాళ్లు లైక్ చేస్తారు సార్, ఆడవాళ్లు చూస్తే— ఇంకా సినిమాకి ఢోకా లేదన్నమాట!'

టి. ఆర్. కె. పెనగలూరు.

మీ జవాబుల్లో స్త్రీలను పొగిడి, పురుషులను తీసివేస్తూంటారు. ఇది మీకు న్యాయమేనా?

న్యాయమే. మనవాడంటూ ఉంటే— ముందు అయినవాళ్లకి వడ్డించడా?!

పి. ఎన్. ఆర్. ! హైద్రాబాదు.

కొందరికి స్వతంత్రం ఇవ్వడం ప్రమాదం అంటాను.

నిజమే మరి. కొందరికి స్వతంత్రం ఇస్తే మన జేబులోనే చెయ్యిపెడతారు!! ●

(గత సంచిక తరువాయి)

రాజీ

గోకరాజు సీతాదేవి

నాలుగు రోజులు గడిచిపోయాయి. అతను ఏ ప్రైములో వస్తాడో అని ఆఫీసుకి వెళ్ళేవరకూ చూడటం ఆ పైన ఆఫీసు నించి యెటూ వెళ్ళకుండా యింటికి చేరుకోవటం చేసింది. విసుగెత్తి మరికొన్నాళ్ళు శలవు పెట్టాడేమో అనుకుని బోర్ అనిపిస్తే ఆఫీసు వదలగానే సినిమాకి వెళ్ళి యింటికి వచ్చి మేడమెట్లు యెక్కబోతూంటే అలెండరు తల్లి.

''అయ్యో వైదేహమ్మగారూ మూర్తి బాబు ఆరింటినించీ గదిముందు కూచున్నారు. సాధ్వీమణమ్మగారైనాలేదు ఆఖల్లో తాళమే'' అంటూ వార్త అందించింది. వైదేహి 'అయ్యో' అనుకుని గబగబా మెట్లెక్కి పైకి వచ్చింది. మూర్తి బెడ్డింగ్, సూట్‌కేసూ గదిముందు పెట్టి యిటూ అటూ పచార్లు చేస్తున్నాడు.

'' సారీ అండీ ! యెంతసేపైంది ... నేనూ...'' తడబడిపోయి తాళం చెవితెచ్చి అందించింది. మూర్తి అది తీసుకుని గది తెరిచి లైటు వేసి ''కాసిని మంచినీళ్ళు యిస్తారా'' అనేసి నీళ్ళు తీసుకుని తలుపు వేసుకుని బట్టలు మార్చుకుని, రెండు గ్లాసులు నీళ్ళు తాగి అలాగే లైటు తీసేసి నిద్రపోయాడు.

వైదేహికి చాలా బాధగా వుంది. కానీ ఏంచెయ్యలేక పూరుకుంది. సాధ్వీమణికి తెలుస్తే భోజనానికి పిలుస్తుందేమో కానీ నే నింతరాత్రివెళ్ళి 'ఆయన వచ్చారు' అని చెప్పటం యెలా ! అర్థంలేని ఆలోచనలతోనే నిద్రపోయింది. మరో రెండు రోజులు జరిగి పోయాయి. మూర్తి మెట్లు దిగుతూ ఒక సారీ యెక్కుతూన్నప్పుడు ఒకసారీ కన్పించి నపుడు. 'హలో' అని పల్కరించాడు. అంతే. పరిచయం అంతకుమించి ముందుకు పోలేదు.

''ఏంమనిషి'నన్ను ముట్టకు నా మాలకాకి అన్నట్లు' విసుక్కుంది. ఈ బ్రహ్మచారి కాక మరేవర్కింగ్ గర్ల్ ఈ గదిలో వున్నా యెంత బాగుండేది. యెంచక్కా సినిమాలకీ షికార్లకీ షాపింగులకీ హోటళ్ళకీ వొక్కటేంటి యెక్కడికైనా వెళ్ళవచ్చు. పోనీ వివాహితుడైనా భార్యతోనన్నా కాసేపు కబుర్లు చెప్పి కాలక్షేపం చేసేపని. ఛీఛీ నా అదృష్టం యిక్కడా యింతే'' అనుకుంది యిప్పటికి వందసార్లన్నా.

అయితే ప్రక్క గదిలోని మూర్తి మాత్రం నిశ్చింతగా రకరకాల వంటలు చేస్తూ కొత్త రకాల మీద ప్రయోగాలు చేస్తూ హాయిగా స్నేహితులతో ఆదివారాలు ఎంజాయ్ చేస్తున్నాడు. ఆఫీసరు అయినా కూడా యింత వోర్పుగా యెలా చేయగలడో యెంత ఆలోచించినా అర్థం అయి చావ లేదు వైదేహికి.

ఆదివారం మరీ బోర్ కొడుతోంది వైదేహికి. సినిమాకి పోదామన్నా మంచివిలేవు.

సాధ్వీమణితో కాలక్షేపం చేదామంటె 'వంట్లో బాగాలేదు' అంటూతలుపు ఘడియ బిగించుకుని నిద్రపోతోంది. వాళ్ళ ప్రక్క వాటాలో వున్న కమల పుట్టింటికి వెళ్ళటంతో ఆ మేడలో వున్న మగాళ్ళందరూ అక్కడ, పేకాట వేసుకుని కూర్చున్నారు. ఆనందమూర్తి గొంతు మరీ పెద్దగా విన్పిస్తోంది. అగోల సాధ్వీమణి యెలా భరిస్తోందోగానీ తనైతేనా చింతబరికె తెచ్చి అందర్నీ చావబాది తరిమి కొట్టేయాలన్నంత కోపం వచ్చింది. ఈ సాధ్వీమణి పుద్యోగం వెలిగిస్తోందే కానీ ఒట్టి గంగి రెద్దు మొహం అని లోలోపల పళ్ళు కొరుక్కుంది. వాళ్ళపేకాటమాత్రం జోరుగా సాగిపోతూనే వుంది. వైదేహికి వళ్ళంతా మంటలెత్తినట్లై 'అబ్బ ! వెధవ ఆదివారం' అని ఇరవైయ్యో సారి తిట్టుకుని తన గదిలోకి వచ్చి ఏం తోచక పెట్టితెరిచి చీరలన్నీతీసి మళ్ళా సర్ది పెట్టింది. రేడియో పెట్టింది. ఓ చెత్తనాటకం మూడో సారి ప్రసారం అవుతూంటే 'భగవాన్'అని రేడియో నోరు నొక్కి 'ఛీఛీ' అనుకుంటూ యిటూ అటూ పచార్లు చేస్తున్న వైదేహికి ప్రక్క గదిలోనించి సన్నగా పాడుతూన్న మూర్తి గొంతు విని అలాగేనిల్చి ''అయితే ఈ బ్రహ్మచారి మహాశయుడు ఆ ఆటలో లేడా ? లేక అయిపోయి వచ్చేశాడా !''అనుకుని ఈ వాళ ఈయనతో కాలక్షేపం చెయ్యక తప్పదులా వుంది అనుకుని అద్దంలో ముఖం చూసుకుని కాస్త పౌడరు రాచుకుని బొట్టు పెట్టుకుని అతనిగది వాకిట్లోకి వెళ్ళినిల్చుంది తలుపుదగ్గరగా వేసివుంది. అతని ఈలపాట మాత్రం విన్పిస్తూనే వుంది. తలుపు 'టిక్ టిక్' శబ్దంచేసేసరికి లోపలి ఈలపాట ఆగి పోయింది. 'యస్‌కమిన్' మూర్తి గొంతు విన్పించింది మృదువుగా. వైదేహి ఒక్క అడుగులోపలకివేసింది. తలుపురెక్క బార్లా తెరిచి 'నమస్కారం' అంటూ. మూర్తి యెంబ్రాయిడరీ కుడుతూన్న వైట్‌క్లాతు చటుక్కున టేబిల్‌మీద పెట్టి టవలుభుజాన వేసుకుని రండి' అన్నట్లు ప్రతినమస్కారం చెయ్యలేదు. ''నమస్తే''అన్నాడు చిరునవ్వుతో కుర్చీ చూపిస్తూ. అతనికళ్ళు మాత్రం 'ఏం కావాలి!'అన్నట్లు చూస్తున్నాయి. వైదేహికి లోలోపల వళ్ళు మండిపోతోంది. ఆప్రశ్నార్థకమైనదృష్టికి. అయినా శాంతంతెచ్చుకుంటూ ''మీరు వెళ్ళలేదూ పేకాటకి. లేక అయిపోయి వచ్చేశారా''గదిని పరీక్షిస్తూ అడిగింది. ఆగది కాస్త పెద్దదే. అంతా నీట్‌గా సర్ది వుంది. షర్టులూ పాంట్లూ హేంగర్లకి వ్రేలాడుతూన్నాయి కొన్ని. ఒకమూల వంట సామాను సర్ది వుంది. గోడకి అతనిదే ఒకఫోటో మరిరెండు సీనరీలున్న కేలండర్లూ వున్నాయి.

పరీక్షించటం అయిన తర్వాత మళ్ళీ మూర్తివైపు తల తిప్పింది.

''నాకు పేకాటరాదు'' అన్నాడు వైదేహివైపే చూస్తూ.

''నిజంగా ?''

''నిజం''

మళ్ళీ యేం మాట్లాడాలో తెలియలేదు వైదేహికి. అతనూ ఏంమాట్లాడాలా అనే ఆలోచిస్తున్నట్లు కన్పిస్తున్నది.

''మంచి సినిమాలు కూడా యేంలేవు''

''ఔను''

''మీకు ఈ ఆదివారాలు బోర్‌గా అన్పించవూ'' వైదేహి వేసిన ఈ ప్రశ్నకి మూర్తి చిరునవ్వు నవ్వుతూంటే మరీ మండింది. అయినా రెట్టించి అడిగింది.

''లేదు''

''ఎందుకని ?''

''ఎందుకు ? అంటే చెప్పడం కష్టమే. కానీ యెప్పుడూ యేదో ఒక పనిమీద మనసుని 'లగ్నం' చేస్తే బహుశా 'బోర్' అన్పించదేమో !''

''యెప్పుడూ యేదో ఒక పని మీదా వుంటుంది''

"... ..."

"ఆఫీసు వున్న రోజుల్లో ఫర్లేదు. కానీ ఆదివారాలు ఈ దిక్కుమాలిన భాగ్యనగరంలో మరీ డల్‌గా గడుస్తున్నాయి."

"స్నేహితులని సంపాదించుకోండి."

"నాకు చేతకాదు. లేకుంటే ఒకనెల బాగా మాట్లాడిన లత అనే టైపిస్టు సడెన్‌గా మాటలు బంద్ చేసింది. మాదో వెధవ ఆఫీసు. మరింకెవ్వరూ ఆడపిల్లలు లేరు. యింక యిల్లుదగ్గరంటారా సాధ్వీమణి గారు ఒక్కరేగా. ఆవిడకి ఆదివారాల్లో తల నొప్పో, నిద్రో సరిపోతుంది. కానీ నాకా తల నొప్పిరాదు, నిద్రారాదు."

మూర్తి వైదేహి మాటలు వింటూనే లేచి అల్మారా తెరిచి బిస్కెట్ పాకెట్ తీసి ప్లేటులో పెట్టి టీ తయారుచేసి రెండు కప్పుల్లో పోసి తీసుకోండి అంటూ యిచ్చాడు.

వైదేహి 'టీ' తాగి 'థాంక్స్'అంది కప్పు క్రింద పెట్టి.

"నో మెన్షన్"

"మీకిలా టీ, టిఫెనూ, వంట చేసుకోవడం 'బోర్' అన్పించదూ"

"లేదు. అలవాటైపోయింది"

"నాకు వంటపని అంటేనే బోర్"

మూర్తి జవాబు చెప్పకుండా నవ్వి వూరుకున్నాడు. ఇతనితో మాటలు పెంచడం కష్టమే అనుకుని మరోసారి గదిఅంతా కలయజూసి సగంకుడుతూ వదిలిన యంబ్రాయిడరీ క్లాతుని చేతిలోకితీసుకుని చూస్తూ

"అరె! మీకు ఈపనికూడా వచ్చునా!" అంది ఆశ్చర్యంగా చూస్తూ. మూర్తిముఖం యెరుపురంగుకు తిరిగింది.

"మీకు రాదా"

"ఊహూ! అని చెప్పటానికి సిగ్గుపడను. కానీ యేంటిది 'ఫర్ గెట్‌మి నాట్' అక్షరాలు అందంగా బాగా కుదిరాయి. చాలా బావుంది. కలర్ ... మాచింగ్ ... "

మూర్తి పేపరు ముఖానికి అడ్డం పెట్టుకున్నాడు యేదో చదువుతూన్నట్టుగా. యింతలో పద్నాలుగేళ్ళకుర్రాళ్ళు యిద్దరు "నమస్కారంబాబుగారూ" అంటూ వచ్చారు.

"రామూ గోపీ! యిప్పుడొచ్చారేంటీ. ఏం కావాలి" అంటూ మూర్తి పలకరించాడు వాళ్ళని

"జీతం కట్టేశాం బాబుగారూ. పుస్తకాలు కొన్ని మార్కెట్టులో దొరికాయి. ఈరెండూ దొరకలేదు ..." అంటూ ఓ చీటీ అందించారు.

"నేను చూసి తెస్తాను. నాలుగురోజుల తర్వాత రండి. బాగా చదువుతున్నారుగా" అంటూ లేచి బిస్కెట్లు చెరోనాలుగూ పెట్టి "అన్నట్టు ఆ బట్టలు కుట్టించుకున్నారా" అన్నాడు.

"టైలర్ యింకా యివ్వలేదు." అన్నారు యేక కంఠంతో.

"ఈసారి ఆ బట్టలు వేసుకుని వచ్చి చూపండి. ఈ పదిరూపాయలూ వుంచుకోండి" అని కాయితంయిస్తే అదిఅందుకొని నమస్కరించి వెళ్ళిపోయారు. తిరిగి గదిలో నిశ్శబ్దం ఆవరించింది. వైదేహి వాళ్ళని గురించి యేమైనా చెప్తాడేమో అని రెండు నిముషాలు చూసింది. కానీ మూర్తి చెప్పేలా లేడు. తనే అడిగింది కుతూహలం ఆపుకోలేక.

"ఆ అబ్బాయిలు యెవరు?" అని



"హైస్కూల్లో చదువుకునే స్టూడెంట్సు"

"నే అడిగింది వాళ్ళ వివరాలు. అంటే మీకు యేమన్నా ... ..."

"ఓ అదా! అలాంటిదేం లేదు. కానీ చాలా తెలివిగలవాళ్ళు. బాగా చదువుతారు. నాకుతెల్సింది అంతే"

వైదేహికి చాలా చికాకొచ్చింది. లేచి వెడతాను అంది. మూర్తి ఆమెవెంట ఒక అడుగు వేశాడు. మీకేమన్నా బుక్స్ కావాలా! అనటంతో ఎంతో సంతోషంగా "ఓ...కావాలి ఏం వున్నాయి మీ దగ్గర" అంది

"మీకెలాంటివి కావాలి"

"సినీ మాగ్జయిన్స్ అంటే యిష్టం"

"ఓహో! సారీ అలాంటివి లేవు"

"మరేం వున్నాయి"

"విశ్వనాథవీ, అడవి బాపిరాజువీ... శరత్‌వీ... చూడండి శరత్ ఈ నవల మీరు చదివారా" అంటూ అందించిన నవల పట్టుకుని తనగదిలోకివచ్చి విస్సిరి పారేసింది. మంచం మీదికి ఒరిగిపోయింది. అంతలోనే వాచీచూస్తే అర్ధగంట మూర్తిరూములో గడిచిందని గహించి ఆశ్చర్యపోయి 'అరె! అర్ధగంట యేంమాట్లాడాం. తెలియకుండానే గడిచిపోయింది' అనుకుంది.

మళ్ళీ వైదేహికి టైము గడవటంలేదు. అబ్బబ్బ అనిలేచి బట్టలు మార్చుకుని చూసిన సినిమాయె అయినా మళ్ళీ వెళ్ళి 'క్యూ'లో యెర్రటి యెండలో అర్ధగంట నిలబడి అమ్మయ్య అనుకుంటూ హాల్లోకివెళ్ళి కూర్చుంది. యింట్రవల్‌లో ప్రక్కకితిరిగి చూస్తే వెనకసీట్లో మూర్తి అప్పుడే వైదేహిని చూశాడు. 'హలో' అంటూ పల్కరించాడు. "సినీమాకి వెడతానని చెప్పనే లేదు" నిష్టూరంగా అనే వైదేహివైపు స్నేహపూర్వకంగా చూస్తూ

"ఈ అభియోగం నేనూ చేస్తున్నాను." జవాబుచెప్పండి అన్నట్లు చూశాడు.

'భలేవారు' అంటూ నవ్వింది. మూర్తి కోకోకోలా రెండు తెప్పించాడు. వైదేహి తాగేసి 'థాంక్స్ చెప్పను' అంది ఓరగా చూస్తూ 'నేను ఆశించలేదు' అన్నాడు కాస్త బెరుకుని వదిలి హాయిగా కబుర్లు చెప్పేస్తూ.

"మీరింత సరదాగా కబుర్లు చెప్తారని సాధ్వీమణి యెప్పుడూ చెప్పలేదే"

"మీరు అడిగారేంటి" కోకోకోలా కుర్రాడికి డబ్బులిస్తూ.

"మీతో మాట్లాడటం కష్టంలా వుందే"

"అహహ ... అలాఅని మానేయకండి" అంటూండగానే లైట్లుపోయి తిరిగి సినిమా ప్రారంభమైంది. వైదేహికి అతను లేచివచ్చి తన ప్రక్కన ఖాళీగా వున్న కుర్చీలో కూర్చుంటే బాగుండు అన్పించింది. కానీ మూర్తి రాలేదు. పిక్చర్‌ని తదేకంగా చూస్తున్నాడు. వైదేహికి మాత్రం పిక్చరు మీద మనస్సు నిలవడం లేదు.

"ఏంటీ యితని మనస్తత్వం అని ఆలోచిస్తోంది. పిక్చరు పూర్తిఅయి బైటకివచ్చి మూర్తి స్కూటర్‌దగ్గరకి వెళ్లబోతూ.

"రిక్షా చూసుకుంటారా! లేక ఆటో పిలవనా" అన్నాడు.

"ఏదీ అక్కరలేదు"

"మరి"

వైదేహి అలాగే నిల్చుంది. జనం వెళ్ళి పోతున్నారు.

"బస్‌లోవస్తే చాలా టైము అవదూ!"

"అవుతుంది ... కానీ ... చీకటి పడితే నాకు భయం" మూర్తి ముఖంలోకి చూస్తూ అంది.

"అలాగా!..."అన్నాడు అంతే...

"మీరూ నాతో బస్‌లో రండి"

"నాకు స్కూటర్ వుందే..."

"పోనీ మీస్కూటర్‌మీద నేనొస్తాను" కోపం మింగుతూ అంది.

క్షణం తెల్లబోయినట్లయినా అది కన్పడనీయకుండా "అయితే వుండండి తీసుకువస్తాను" అంటూ స్టాండులోనించి తెచ్చి దగ్గరగా ఆపాడు. వైదేహి క్షణం తటపటాయించింది. 'మరేం ఫర్వాలేదు' అనుకుని యెక్కి కూర్చుంది. మూర్తి రోడ్డుమీదే దృష్టినిల్పి నడుపుతూ యేం మాట్లాడలేదు.

"ఛెత్ ఏంమనిషి" యింతోటి లిఫ్ట్ ఎవరిక్కావాలి...పళ్ళు కొరుక్కుంది.

ఎర్రలైటు వెలగటంతో రిక్షాలూ కార్లూ స్కూటర్లూ వరుసగా ఆగిపోయాయి. మూర్తి స్కూటరూ ఆగిపోయింది. పచ్చ లైటు కోసం అందరూ చూస్తున్నారు. "నమస్కారం సార్" యికిలిస్తూ పల్కరిస్తున్నాడో నల్లటి నడివయస్కుడు 'నమస్కారం' మూర్తి పొడిగా అనేసి తల తిప్పి పచ్చలైటు కోసం చూస్తూంటే "ఫామిలీని యెప్పుడు తీసుకొచ్చారుసార్" అంటూండగానే మూర్తి స్కూటర్ స్పీడుగా ముందుకుపోనిచ్చాడు.

'ఇంకాస్సేపు ఆగితే నీ సొమ్మేంపోతుందనీ అప్పుడే వెలిగి చచ్చావు పచ్చలైటూ'అనుకుంది కోపంగా. 'పాపం ఆఫీసులో వాడులా వుంది' అని తృప్తిగా నవ్వుకుంటూ.

స్కూటర్‌దిగి లోపలికి వస్తున్నవైదేహిని ఆ మేడలో కాపురాలున్న వాళ్లు యిద్దరు



ముగ్గురు ఓసారి చూసి మళ్లీ తల తిప్పుకున్నారు. వైదేహికి యేదో పెద్ద ఘన కార్యం చేసినట్లు గర్వంగావుంది. మనస్సుకి తృప్తిగా కూడా వుంది.

మూర్తి మాత్రం అతి మామూలుగా తన గది తాళం తీసుకుని లోపలికి వెళ్లిపోయాడు. వైదేహికారాత్రి అంతా సరిగ్గా నిద్రపట్టలేదు యేవేవో ఆలోచనలు అలా అలా సాగిపోయి మగత నిద్రలోకి జారిపోయింది. ఆ నిద్రలో యేదో గమత్తయిన కల.

మూర్తి తనని పెళ్లి చేసుకుంటానని మాట యిచ్చినట్లూ యిద్దరూ యెంతో సంతోషంగా సినిమాలూ షికార్లూ తిరుగుతూ కాలం గడుపుతూండగా మూర్తి హఠాత్తుగా ఒక అందమైన అమ్మాయిని తీసుకువచ్చి "వైదేహీ నన్ను క్షమించు. ఈ అమ్మాయిని తప్ప మరెవర్నీ పెళ్లి చేసుకోలేను" అని ఆ అమ్మాయి ముందరే చెపుతూంటే వైదేహికి వళ్లంతా మంటలు పెట్టినట్లై "మోసం. దగా...నువ్వు...నువ్వు దుర్మార్గుడివి, రాక్షసుడివి నమ్మించి...మోసం చేస్తావా" అంటూ పెద్దగా అరవాలని ప్రయత్నించింది కానీ నోరు పెగల్లేదు. వళ్లంతా చెమటలు పట్టి మెలుకువ వచ్చేసింది. రెండు నిమిషాలు ఆలోచించిన తర్వాతగానీ యిది కల అని అర్థం కాలేదు. అప్పుడింక "అమ్మయ్య కలేకదూ!" అనుకుని లైటువేసి గ్లాసుడు మంచినీళ్లుతాగి "మూర్తి హాయిగా నిద్రపోతూ వుంటాడా!" ఆలోచనవచ్చి గడియారం వైపుచూసింది పదిన్నర అయింది అంతే. ఈ బ్రహ్మచారి మహాశయుడికి అప్పుడే నిద్ర యెక్కడ పడుతుంది. అనుకుంటూ తలుపు తీసుకుని అడుగులో అడుగువేస్తూ మూర్తి గది కిటికీ దగ్గరనిల్చి తొంగిచూసింది.

తలదగ్గరున్న లైటు వెల్తురులో రెండు దిళ్లు యెత్తు పెట్టుకుని ఒకదిండు గుండె మీద పెట్టుకుని గట్టిగా బిగించి పట్టుకుని పుస్తకం చదువుకుంటూ వచ్చే ఆవులింతని ఆపుకోటానికి వ్యర్థప్రయత్నం చేస్తున్న అతన్ని యింకాస్సేపు అలాగేచూస్తూ నిల్చోవాలన్పించింది వైదేహికి. కానీ యేదో భయం అన్పిస్తోంది. పోనీ తలుపుతట్టి "నాకు నిద్ర రావటంలేదు కబుర్లు చెప్పండి" అని అడిగితే '...అమ్మయ్యో రాత్రి సమయంలోనా! వద్దు' అనుకుంటూండగానే మూర్తి చదివే పుస్తకం ప్రక్కనపెట్టి కుడిచెయ్యి చాచి లైటు స్విచ్ ఆఫ్ చేసి కళ్లు మూసుకున్నాడు, వత్తిగిల పడుకుని.

"ఛీఛీ..." అనుకుంటూ తన గదిలోకి వచ్చి తలుపు ఘడియ గట్టిగా బిగించుకుని లైటు తీసి మంచం మధ్యగా చేతులు పెట్టుకొని చాలాసేపు అలాగే కూర్చుండిపోయింది.

"ఛీఛీ ... ఒక్క సినిమాలో జరిగినట్లు యే చిన్న విషయం నిజ జీవితంలో జరిగి చావదు. పైగా ఆ సినిమాలు చూసినందు వల్ల మనస్సు వుద్విగ్నమవటం తప్పించి ... వెధవ సినిమాలు. ఛెత్ చస్తే చూడకూడదు. కట్నం యివ్వకుండా యే వెధవా ఆడపిల్లని పెళ్లాడడు. ఫారెన్ కారులో వెళ్లే యే భాగ్యవంతుడూ రంగు వెలిసిన చీర కట్టుకుని బస్‌స్టాపులో నిల్చుంటే దయతల్చి 'లిఫ్ట్' యివ్వడు. పోనీ రిజిష్టర్ మారేజీ చేసుకొనేందుకైనా ఒక్క మగవాడు ముందుకు రాడు. సమాజం యింకా డబ్బుమీదే నడుస్తూంటే నాలాంటి ఆడపిల్లలు యిలా కన్యలుగా వుండిపోవల్సిందేనా. యిలా యెన్నాళ్లు మనస్సుని కోరికలనీ ఆశలన్నీ బిగపట్టుకుని కాలం దొర్లించటం. నేను ఒక్కదాన్నేనా! నాలాంటి కన్యలు వేలూ లక్షలూ యెందరో ఈ దిక్కుమాలిన భారతదేశంలో" అనుకుంటూవుంటే వైదేహి కళ్లలో నీళ్లు సుళ్లు తిరిగాయి. అంతలోనే మనస్సుకి తనకితనే యిలా నచ్చచెప్పుకుంది.

"నాన్నకే డబ్బుంటే నన్నిలా వంటరిగా యింతదూరం పంపేవారా! నామీదవిశ్వాసం వుంచి నా సుఖాన్నే కాంక్షించి నా కర్తవ్యాన్ని హెచ్చరించి మరీ మరీ చెప్పి పంపారు. నా మంచి చెడులు నావే అనేది పరోక్షంగా అర్థం అయేలా చెప్పారు. నిజమే. ఒక వయస్సు వచ్చింతర్వాత యెవరి జీవితం వారిదే దాన్ని పూలబాటల్లో నడుపుకోవటం కానీ అడ్డదారుల్లోకి తిప్పుకోవటం కానీ వాళ్ల చేతుల్లో వుంది కనుకనే చాలా నిగ్రహంతో వ్యవహరించాలి. ఔను. ఆడపిల్లనే అయినా నా జీవితం నా కలల కనుగుణంగా తీర్చిదిద్దుకోవాలి."

దూరంగా యేదో శబ్దమైంది. వైదేహి ఆలోచనలు ఆగిపోయాయి వైదేహి లేచి కిటికీలోనించి రోడ్డుమీదకి చూస్తూ నిల్చుంది. అప్పటికి టైము యెంత అయిందో కానీ బీటు కానిస్టేబులు బూట్లు టకటకా శబ్దంచేస్తూ తిరుగుతూన్నాడు. అలా రోడ్డుమీదకిచూస్తూ తిరిగి ఆలోచనల్లోకి జారిపోయింది.

"యిదేంటి! నాకు తెలియకుండానే నా ఆలోచనలిలా కొత్తదార్లని పడుతూన్నాయి. మనస్సు యేదో సరికొత్త లోకాలని వూహిస్తోంది యెలా జరుగుతోంది... అలా అయిదు నిమిషాలు నిల్చుని విసుగ్గా తిరిగి పడుకోబోతూ టేబుల్ పైకి అప్రయత్నంగా చూసింది. దానిమీద కొన్ని పుస్తకాలు మూర్తి యిచ్చినవి పడివున్నాయి. అతను పుస్తకాలు యిస్తూ.

"చూడండి వైదేహిగారూ, మనిషికి మంచి స్నేహితులు పుస్తకాలు. వీటి ఆసరాతో మనం... మనల్ని సంస్కరించుకోవటమే కాదు ప్రేమించటం ప్రేమించబడటం. యింకా చాలాచాలా చెయ్యవచ్చు. నిజం చెప్పాలంటే ఒకరచయిత ప్రభావం అతని పుస్తకం చదివే పాఠకుడి మీద చాలా వుంటుందండీ. మనం మన అభిరుచులకి అనుగుణంగా పుస్తకాలని యెన్నుకుని చదవటం అలవాటు చేసుకోవాలంటాను. మీరేమంటారు" అన్నప్పుడు తను జవాబు చెప్పలేకపోయింది. మెల్లగాలేచి తన గదిలోకి వచ్చేసింది.

వూ అనుకుంటూ ఆలోచనలు ప్రక్కకి నెట్టి కళ్లు గట్టిగా మూసుకుని నిద్రపోవటానికి ప్రయత్నిస్తోంది వైదేహి.

(ఇంకా ఉంది)

స్థూలకాయులకో చిట్కా

వలంగా వున్నవాళ్లు అంటే లావుగా వున్నవాళ్లు తమ స్థూలకాయం తగ్గటానికి వైద్యులను హింసపెట్టకుండా వారానికోరోజు ఉపవాసం చేయటం మంచిది అని యిటీవల ఒక ఆరోగ్య శాస్త్ర నిపుణుడు ప్రకటించారు. స్థూలకాయులకు వచ్చే వ్యాధుల పై చర్చించే నిమిత్తం యీ మధ్య పశ్చిమ జర్మనీలో జరిగిన ఆరోగ్య మహాసభలో పై 'కిటుకును' వెల్లడిస్తూ ప్రొఫెసర్ హాన్స డి చూనీట్ గారు ఉపవాసం రోజున స్థూలకాయులు మూడు లీటర్లు నీళ్లు మాత్రం త్రాగాలి అని కూడా చెప్పారుట!

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

శాసనసభలో కాంగ్రెస్ బలం :

21 మంది శాసనసభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరడంతో శాసనసభలో కాంగ్రెసు బలం ఇప్పుడు 241కి పెరిగింది. మొత్తం శాసనసభ్యుల సంఖ్య 288. ఆ మధ్య నాలుగేళ్ల క్రింద ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో "ఆయారాం, గయారాం"ల సంఖ్య దాగుడు మూతలుగా సాగింది. ఇప్పుడు కాంగ్రెసు బలం బట్టి ఆంధ్రప్రదేశ్‌లోను ఇలాటి వ్యవహారం జరగడం సహజమే శాసనసభ్యులు పార్టీలు ఫిరాయించడం శ్రీ సి.వి.కె. రావు అన్నట్లు సభా హక్కులకు భంగకరమూ, వారు రాజీనామా యిచ్చి, తిరిగి కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికలలో పోటీచేయాలనడమూ నిజమే అయినా, ఆయా నియోజకవర్గాల వారికి లేని ఆసక్తి ఇతరులకెందుకు? ఇలాటి వ్యవహారాలనే మన పూర్వులు "కందకు లేని దురద కత్తిపీట కెందుకు" అని నిర్వచించారు

శ్రీ పి టి. రెడ్డి షష్టిపూర్తి :

సుప్రసిద్ధ చిత్రకారుడు, శిల్పి, 40 ఏళ్ళుగా శిల్ప చిత్రలేఖనాలకు జీవితం అంకితం చేసినవాడు అయిన శ్రీ పాకాల తిరుమలరెడ్డి జనవరి 28న 'సుధర్మ' ఆధునిక లలిత కళాశాలలో షష్టిపూర్త్యుత్సవం జరుపుకొన్నారు. ఈ షష్టిపూర్తి ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ ఆర్టిస్ట్స్ యాజమాన్యాన వేదోక్తంగా జరిగింది. ఉదయమూ సాయంకాలమూను. ఉదయం ప్రముఖ విద్వాంసులు శ్రీయుతులు ఖండవల్లి నరసింహశాస్త్రి, సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి, ఖండవల్లి లక్ష్మీరంజనం, కేశవపంతుల నరసింహశాస్త్రి, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని మొదలయినవారు, శ్రీ పి. టి. రెడ్డిని, ఆయన సతీమణి శ్రీమతి డాక్టర్ యశోదారెడ్డిని ఆశీర్వదించారు. సాయంకాలం జరిగిన విందుకు పుర ప్రముఖులు పలువురు, విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు మొదలయినవారు వచ్చారు. వారికి షష్ట్యబ్ధపూర్తి ఉత్సవ సంఘం కన్వీనరు శ్రీయుతులు దొరైస్వామి (కళాకారుడు), తిరుమల రామచంద్ర స్వాగతం చెప్పి పి. టి. రెడ్డి సుధర్మ గ్యాలరీలోని చిత్రాలు చూపారు. మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు దేశంలోనే ఇలాటి వ్యక్తిగతమయిన చిత్రశాల లేదని శ్రీ రెడ్డి లక్ష్యాలు, ఆదర్శాలు గొప్పవని ప్రశంసించారు. కళాకారులు శ్రీ కె. రాజయ్య మొదలయినవారు రెడ్డి దంపతులకు చిత్రాలు మొదలయినవి బహూకరించారు. రెడ్డి దంపతులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆశీస్సులు పొందారు.

రామానంద తీర్థ స్మారకం :

స్వాతంత్ర్య మహాయోధుడు స్వామి రామానంద తీర్థ విగ్రహాన్ని సుల్తాన్‌బజారులో ప్రతిష్ఠించాలని ఆయన నివసించిన ఇంటి పరిసరాలలో ఒక పబ్లిక్ హాలును నిర్మించాలని రామానందతీర్థ స్మారక సంఘం ఇటీవల నిర్ణయించింది. దీనికి కాగల వ్యయానికి నిధి సేకరణ నిమిత్తం తెలంగాణాలో జిల్లాకొక సంఘం స్థాపించబడింది. ఈ సంఘాలు చెరి లక్ష రూపాయలు, జంటనగరాల సంఘం పది లక్షలు సేకరించాలని నిర్ణయించబడింది. ఈ తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశకర్తలుగా మంత్రి శ్రీ చొక్కారావు, శ్రీ టి.హయగ్రీవాచారి నియమితులయారు.

శ్రీ వేంకటనారాయణ హితవు :

రాష్ట్ర సమాచార కేంద్రంవారు ఫిబ్రవరి 2న ఏర్పాటుచేసిన కొండా వెంకటప్పయ్య 109వ జయంతిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణ ప్రసంగిస్తూ, యువకులు శ్రీ కొండా వెంకటప్పయ్య గుణగణాలను అలవరచుకోవాలన్నారు. వెంకటప్పయ్య గాంధీజీ గౌరవాదరాలు చూరగొన్న మహనీయుడని, ఇలాటి గొప్పవారి జీవిత చరిత్రలు పాఠ్యక్రమంలో ఉండాలని ఆయన అన్నారు. మాజీమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీమతి కొండా పార్వతీదేవి, దేశభక్త వెంకటప్పయ్య త్యాగాలు పేర్కొన్నారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. డి. జగదీశన్ సభ్యులకు స్వాగతం చెప్పారు. అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ క్రోవి రామారావు ధన్యవాదాలు చెప్పారు.


ఉపశ్రుతి :

"చూచారా మన ప్రభుత్వానికి తెలుగు సంస్కృతి అంటే ఎంత శ్రద్ధో! ఈ సంవత్సరాన్ని తెలుగు సంస్కృతి సంవత్సరంగా ప్రకటించింది సుమా!"

"అవునవును. ఐక్యరాజ్యసమితివారు ఈ సంవత్సరాన్ని మహిళా సంవత్సరంగా ప్రకటించారే. దానికీదీనికి ఏమైనా సంబంధం ఉందా?" ఒకరు ప్రశ్నించారు.



జనవరి 28న షష్టిపూర్త్యుత్సవం జరుపుకొన్న సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీ పాకాల తిరుమలరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి డాక్టర్ యశోదారెడ్డి.



త్వరలో విడుదల!
ఒక చల్లని చూపుతో
ఒక తియ్యని మాటతో
నిరవధిక వాత్సల్య సుధలతో
నిరతాన్నదాన గరిమతో
అనంత శాంతినీ ఆనందాన్నీ
హాయినీ ప్రసాదించడమేకాక
అహర్నిశమూ
జన సహస్రాలకు
నవజీవన మార్గ
దర్శనాన్నిస్తున్న
ప్రేమస్వరూపిణి.
మాతృశ్రీ పబ్లికేషన్స్ ట్రస్ట్
సమర్పించు
అమ్మ
(వర్ణచిత్రం)
కూర్పు, దర్శకత్వం: M.S.N. మూర్తి
ఛాయాగ్రహణం: వి.వి. చంద్రమోహన్
సంగీతం: సుసర్ల దక్షిణామూర్తి & పామర్తి
రచన: కొండముది రామకృష్ణ
విజయా రిలీజ్
VIJAYA

డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపే వారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది. —సం.

* ఫాలాక్షుని డైరీ *

మంత్రిగారింట్లో బాంబులు

యూనియన్ కమ్యూనికేషన్‌మంత్రి మిస్టర్ శంకర్‌దయాల్‌శర్మగారి యింట్లో ఆయన పడకగదిలోకి ఎవరో వెళ్ళి వో రెండు నాటు రకం బాంబులు వ్రేలాడదీశారటా గదిలో. రెండోతారీఖు రాత్రి భోపాల్‌లోని ఆయనింటికి వో ఆగంతుకుడు వెళ్లి కరెంటుతీగలు, లైట్లు రిపేరీ చేయాలన్నాడట. అవి బానేవున్నాయని చౌకీదారనేసరికి టెలిఫోనుబాగు చేస్తానని సంబరపడ్డాడటతను. అదీ బానే వుందయ్యా అంటే వెళ్లిపోయాడట. సోమవారం ఉదయం చౌకీదారు ఆ మంత్రిగారి పడకగదిలోకి వెళ్లేసరికి కిటికీకి వ్రేలాడుతున్న రెండు బాంబులు కనబడ్డాయట. అవేమిటో తెలీక, పీకి నీళ్లతొట్టెలో గిరాటు వేశాడట. అవితడిసిపోవడంవల్ల ఏ టయిముకి ప్రేలేలా చేశారో కనుక్కోడం కుదరలేదని నిపుణులు అన్నారట. ఇంతకి ఆ మంత్రిగారరాళ్లోలేరట.

రక్తదానంగా మారిన రక్తపాతం

బొంబాయికి చెందిన కార్వాల్నానగర్‌లో "గురుద్వారా"ను మేం నిర్మించామంటే మేం నిర్మించామని సిక్కులు కొంతమంది రెండు తెగలుగాచీలి, కత్తులు, కఠారులు పుచ్చుకుని ఆ స్థలాన్ని రణరంగంగా మార్చేలోగా కొంత మంది చూపరులు, పోలీసులు చేరి వారిని శాంతపరచారట. ఎలాగూ రక్తపాతానికి సిద్ధపడ్డాముకదాని ఆ ఘర్షణపడ సిద్ధపడ్డసిక్కులు "బ్లడ్ బ్యాంకు"ను కేకేసి రక్తదానం చేశారట. సేలపాలయ్యే రక్తం బాటిలు పాలవుతే ఆనకది ఎవరి ప్రాణదాతగానైనా మారవచ్చునని వారు ఆ నిర్ణయం తీసుకున్నారట— ఆహో ! !

నిరసన తెచ్చిన ముప్పు

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మీటింగు జరుగుతూ కొన్ని కొత్త మున్సిపల్ పన్నులను ప్రవేశ పెట్టుతుండగా చూపరులు గ్యాలరీలోంచి వో యువకుడు ఆ పన్నులకు నిరసనగా కాగితాలు విసిరాడట. దాంతో నిహాల్‌సింగ్ అనే కవున్సిలరుకు ఒళ్లుమండి సర్రున జేబులోంచి రివాల్వరు తీసి ఆ యువకుణ్ణి కాల్చేస్తానని సంబర పడ్డాడట. తోటివారు ఆయన్ని వారించారట. రక్షణాధికారులా యువకుణ్ణి బయటకు మోసుకు పోయారట. ఫన్నీ.... పార్లమెంటులోనే జరుగుతూంటే కార్పొరేషను మీటింగోలెక్కా ! ! యధా పార్లమెంటు... తథా . . .

నాటి ప్రెసిడెంటు నేడు ఎంబాసిడరా ?!


యావత్ యునైటెడ్ స్టేట్స్‌కూ ప్రెసిడెంటుగా వుండి, కాలం కలిసిరాక పదవిని కోల్పోయి, నవ్వుల పాలయిన నిక్సన్ తాను యునైటెడ్ స్టేట్స్ తరఫున చైనా దేశంలో ఎంబాసిడర్‌గా వుండడానికి కూడా యిష్టపడుతున్నట్టు "టైమ్స్" అనే పత్రిక రాసిందట.

లవ్ ఈజ్ బ్లైండ్

బెడ్‌ఫోర్డు (ఇంగ్లండు)కు చెందిన 20 ఏళ్ల టాన్యా హెవీలాక్ అనే వో "పోలీసు అధికారిణి"పద్దెనిమిదేళ్ల రఫేల్‌సిల్వెస్ట్రీ అనే యువకుణ్ణి నడిరోడ్డులో గలాటా చేస్తున్నందుకు అరెస్టు చేసిందట. అతను జైలులోవుండగా టాన్యాకిఆతని మీద అభిమానం పుట్టి అది ప్రేమగా మారిస్థిరపడిందట. ఆ రఫేలీ గతంలో కొన్ని దొంగతనాలుకూడా చేశాడట. ఆతన్ని ప్రేమించటం, వివాహం చేసుకోదలచటం చట్ట విరుద్ధమనీ, పోలీసు డిపార్టుమెంటును వదలుకొని ఆ పని చేయాలని, లేపోతే అతణ్ణి వివాహం చేసుకోవీల్లేదని పోలీసు అధికారం అనేసరికి ఆమె ఠక్కున తనవుద్యోగానికి రాజీనామా పడేసి ''ఐవిల్ మేరీహిమ్'' అందట—ఏమాశ్చర్యం !

ఖూనీకోరు డాక్టర్

రాయచూరు జిల్లాకు చెందిన డియోడర్గ్‌లో ఆరువేల రూపాయిల కిమ్మతుచేసే నగలూ నట్రా కోసం కొందరొకామెను చంపి, నగలు తీసుకుపోతూ పోతూ ఆ యింటికి తాళంవేసేశారట.పోలీసులు ఆరా తీయగా ఆ యిల్లు వో డాక్టరుకు చెందినదని తేలిందట. మరి కాస్త విచారించేసరికి హత్యచేసినదా డాక్టరే నని పించి, ఆ డాక్టర్‌గారిని అరెస్టు చేశారట.



సీరియల్

అహం—అనురాగం

జి. పరిమళా సోమేశ్వర్

(గత సంచిక తరువాయి)

ఆ వూపుకి వెళ్ళి పెట్టెలో బోర్లాపడ్డాడు. ఆ వూపు అతనిని ముందుకుకాక వెనక్కి నెట్టిందంటే అప్పటికి అతని శరీరం తునాతునకలై పోయేదే!

కాని అతని శరీరానికి అపాయం తప్పినా హఠాత్తుగా ఊడిపడ్డ ఆ ఆగంతకుడిని చూసి పెట్టెలోని మనుష్యులు మాత్రం అపాయాన్ని శంకించి అదురుకున్నారు.

''అమ్మో'' అంటూ ఒక స్త్రీ కెవ్వున కేక వేయటంతో బోర్లాపడి పెదవిని, నుదుటిని చిట్లగొట్టుకున్న రవి మెల్లగా ముఖం పైకెత్తి చూసేడు. అతని ముఖంమీది రక్తాన్ని చూసి ''అమ్మో'' అని గట్టిగా రెండు కళ్ళూ మూసుకుని పక్కనే వున్న ఒక నడివయస్కుని కరచుకుంది.

ఆ హడావిడిలో ఆమె పమిట జారిపోయింది. వక్షోజాలలో సగభాగం బయటికి కనపడేంత లోతుగా కత్తిరింపబడిన జాకెట్టును ధరించిన ఆ సుందరాంగి తనని అంత దగ్గరగా కావలించుకునేసరికి వాట్. సిక్స్టీనైన్ మైకంలో వున్న ఆ నడివయస్కుడు ఈగను తోలినంత అలవోకగా ఆమె నవతలకు నెట్టి ''ఏమయింది రాణీ?'' అంటూ మత్తుగా అడిగేడు.

పక్కనే ముసుగుతన్ని పడుకున్న మరొక స్థూలకాయుడు రొప్పుకుంటూ లేచి ''యాందయ్యా? ఎవురువు నువ్వు? ఈడకెందు కొచ్చినావు?'' అంటూ అరచేడు.

రవి హీనస్వరంతో ''నేను, నేను'' అంటూ మెల్లగా లేచి నిలబడబోయేడు.

విస్కీ మత్తులో వున్న నడివయస్కుడికి రవి స్థితిని చూసేక కాస్త మత్తు వదిలినట్లయింది.

తూలుతూ లేచి నిలబడి రవిని లేవదీయటానికి ప్రయత్నించేడు. ఆ ప్రయత్నంలో రవిని కౌగలించుకున్నంతపని చేసేడు. అతని ముఖం నుండి వస్తున్న విస్కీ వాసన వెగటుగా వున్నా అతని స్పర్శలో ఏదో మార్దవం, స్నేహభావం వున్నట్లు తోచింది ఆ అరక్షణంలోనూ రవికి. మెల్లగా రవిని సీటుమీద కూర్చోపెట్టేడు

తరువాత ఏం జరగనట్లే గ్లాసులోకి విస్కీని వంచి గటగట తాగివేసేడు.

''ఇప్పుడు చెప్పు భాయీ! నువ్వెవరవు? ఏమిటి నీ పేరు? ఏది నీ వూరూ? చూస్తుంటే థర్డ్‌క్లాసు ప్రయాణీకుడిలా వున్నావు. మరి యీ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులోకి దూకి ముఖం బద్దలు కొట్టుకోవలసిన ఖర్మేం పట్టింది చెప్పు'' అంటూ అడిగేడు.

అతని మాటలు అతని ప్రయత్నంతో నిమిత్తం లేకుండా వస్తున్న మాట నిజమేగాని ఎర్రబారిన అతని కళ్లల్లో సాధారణంగా తాగుబోతుల కళ్లల్లో వుండే కఠిన రేఖలుగాని, విశృంఖలతగాని ఏమాత్రం లేవు పైగా అతని కళ్లల్లో ఏదో ఆర్ద్రత వుంది.

రవి మాటలు కూడదీసుకుని ఏదో చెప్పబోయేలోగానే పక్కనేవున్న స్థూలకాయుడు ''ఏందయ్యా ఆ ఆవారాగాడితో మాటలేంది? బయటకు గెంటెయ్యక?'' అంటూ విసుక్కున్నాడు.

అతనుమాత్రం ఆ మాటలు విననట్లే తన పక్కనేవున్న చిన్న టవలును రవికిచ్చి ''వెళ్లి ఆ వాష్ బేసిన్ దగ్గర ముఖం కడుక్కుని తుడుచుకురా. అన్నీ తరువాత చెప్పుదువుగాని'' అన్నాడు సానుభూతిగా.

తాగుబోతులలోకూడా అంతటి మంచితనం వుంటుందని ఎన్నడూ ఊహించుకోని రవి మంత్రముగ్ధుడిలా లేచి అతను చెప్పినట్లే చేసేడు.

ముఖం కడుక్కున్న తరువాత అతని నుదురుమీద, పెదవి దగ్గర ఏర్పడిన గాయాలు స్పష్టంగా కనపడుతున్నాయ్. వాటి వంకనే చూస్తూ ''రాణీ! నీ పౌడరుడబ్బా యిలా యియ్యి'' అన్నాడు.

రాణి పమిట సర్దుకుంటూ పౌడరుడబ్బాని అందించింది.

రవి ''థాంక్స్'' అని అందుకుని గాయాల దగ్గర కొంచెం పౌడరద్దుకున్నాడు.

''ఫరవాలేదు. చిన్న గాయాలే తగిలినయ్.'' అన్నాడతను.

''కాస్త పుచ్చుకుంటావా?'' అంటూ గ్లాసులోకి విస్కీని వంపి అందించబోయేడు.

> *జరిగిన కథ 12:* స్త్రీల కళాశాల లెక్చరర్ శ్యామల, విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లివచ్చి, అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి ఎ. తప్పిన పేద చిరుద్యోగిని అతనిద్వారా తెలుసుకుంటుంది. చంద్రను పెళ్లి చేసుకోవటానికి కూతురు శ్యామల నిరాకరించగా దిగులుతో ఆరోగ్యం చెడి మరణిస్తారు వెంకటేశ్వరరావుగారు. చంద్ర హెచ్చరిక లెక్కచేయక రవినే వివాహం చేసుకుంటుంది శ్యామల. ఇతరుల సూటిపోటీ మాటలవల్ల మనస్తాపం చెందిన శ్యామల వత్తిడితో అయిష్టంగా బి. ఏ. పరీక్షకు కట్టి తప్పుతాడు రవి. తను పనిచేస్తున్న కంపెనీలో రిట్రెంచిమెంటువల్ల వుద్యోగం పోయి మానసికంగా దిగజారిపోయిన రవి– శ్యామల తొందరపాటుతనంవల్ల ఇల్లు విడిచి వెళ్లిపోతాడు. తన తొందరపాటుకు పశ్చాత్తాపపడ్డ శ్యామల బాబులో రవిని చూసుకుంటూ, రవి కుటుంబాన్ని ఆదరిస్తుంది. ఇంట్లోంచి వచ్చేసిన రవి మరునాటి రాత్రి రైల్లో మద్రాసు బయల్దేరతాడు.

''నో. థాంక్స్'' అన్నాడు రవి చెయ్యి నడ్డుపెడ్తూ.

''ఐతే బుద్ధిమంతుడివే నన్నమాట! ఏమన్నా చదువుకున్నావేమిటి?'' అనడిగేడు గ్లాసులోది నోట్లోకి పోసుకుంటూ.

''బియ్యే వరకు చదువుకున్నానండీ. కాని...'' అంటూ ఆగిపోయేడు రవి.

''కాని...? ఆగిపోయేవేం? చెప్పు?'' అన్నాడతను కుతూహలంగా.

రాణికూడా అతను బియ్యే అనటంతో వంగి పమిటను జార్చుకుంటూ అతనినే పరకాయించి చూడసాగింది.

స్థూలకాయుడు మాత్రం మళ్ళీ విసుక్కుంటూ ''ఏంది అశ్వనిబాబూ! ఆడితో నీకేంటి పోనీ! పక్క స్టేషన్లో దించేసి పీడొదిలించుకోక ఆడితో నీకేంది మాటలు? బియ్యే సదివిండట బియ్యే! బియ్యే సదివిన మొగం యిట్టనే వుంటుందా?'' అన్నాడు.

''బియ్యే చదివేడు గనుకనే ముఖం యిట్లా వుందండీ. లేకపోతే మీలాగానే ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో ప్రయాణం చేస్తూ ముఖాన పంగనామాలు పెట్టుకునేవాడు'' అంటూ తన జోక్‌కి తానే సంతోషిస్తున్నట్టుగా గట్టిగా నవ్వేడతను.

అతని నవ్వును చూసి అందులో ఏదో జోక్ వుందికాబోలు ననుకుని చీర వూడిపోయేంతగా పడిపడీ నవ్వింది రాణి.

నవ్వులైన తరువాత అతను ''ఊఁ. మధ్యలో ఆపేసేవే? చెప్పు'' అన్నాడు.

రవి సంకోచపడుతూ ''నేను బియ్యే ప్యాసవలేదండీ, ఒక పార్టు పోయింది'' అన్నాడు.

''అదీ! అల్లా చెప్పు. నీ వాలకం చూసి ముందే అనుకున్నాను యిలాటిదేదో జరిగిందని. బియ్యే తప్పేవని యింట్లోవాళ్లు నిన్ను కోప్పడి వుంటారు. అభిమానంతో నువ్వు యిల్లువిడిచి పారిపోయి వచ్చేవు. ఔనా?'' అన్నాడు.

రాణి అతని బుజంమీద చరిచి ''మొత్తానికి రచయితవనిపించేవు అశ్వనిబాబూ! ఆయన వాలకం చూసి అతని కథంతా వూహించేసేవే! యింకేం? ఈసారి నామాలుగారు తీయబోయే సినిమాకి కథ యిలాగే ప్రారంభించు'' అంది.

తన వీపుమీద వున్న రాణి చేతిని తీసివేస్తూ ''చూడు రాణీ! నువ్వు ఎంత సిగ్గులేనిదానివైనా మగవాణ్ణయిన నాకు కాస్త సిగ్గూ, అభిమానం, పరువూ ప్రతిష్ఠ వున్నయ్. అలా మరీ మీద మీదకు రాకు. ఎదురుగా పెద్దమనిషి వున్నాడు'' అన్నాడు అశ్వనిబాబు.

''అబ్బో. అంతోటి పెద్దమనిషి – హుఁ!'' అంటూ బుంగమూతి పెట్టి అవతలకు జరిగి కూర్చుంది రాణీ.

వాళ్ల సంభాషణ సగం అర్థమయి, సగం అర్థం కానట్లయి అయోమయంగా చూస్తున్న రవి ముఖంలోకి చూసి అతను నవ్వేడు. ''మేమెవరమా అని ఆశ్చర్యపోతున్నావు కదూ? నా పేరు అశ్వనిబాబు. సినీ రచయితను. నా పేరు విని

ఉండవులే. సినిమా నటీనటుల పేర్లకున్నంత పలుకుబడి రచయిత కెందుకుంటుంది? మా పేరును వెండి తెరమీద అరసెకనుకంటె ఎక్కువ చూపించరు. అందుకే నా పేరు నీకు తెలిసి ఉండదు. ఈవిడ ప్రఖ్యాత సినీతార కావాలని కలలు గంటున్న రాణి. ఈమె మొదటి సినిమా తాలూకు కొన్ని షూటింగులను హైదరాబాద్‌లోని సారధి స్టూడియోలో పూర్తి చేసుకుని తిరిగి మద్రాసు వెళ్తున్నాము. ఆయన పేరు నామాలు. ఆయన అసలు పేరేమిటోగాని ఆయన ముఖాన్న ఉన్న అందమైన నామాలను చూసి ముచ్చటపడి మా సినీ రంగంలో అందరూ ఆయనని నామాలుగారూ అనే పిలుస్తాము. రచయితలచేత, దర్శకులచేత పని చేయించుకుని సాధ్యమైనంతవరకు పైస లివ్వకుండా ఎగనామాలు పెట్టటం ఆయన హాబీ! అందుకే 'నామాలు'గారు సార్ధక నామధేయులైనారు. మరి మా ఇంట్రడక్షన్ అయిపోయింది. 'నువ్వే చెప్పాలి.'' అంటూ ముగించేడు అశ్వని.

రవి అతని మాటలు వింటూ కలగంటున్నట్లు ఫీలయ్యేడు. అశ్వని పేరు అతనికి సుపరిచితమే! అతను సినిమాలకు వ్రాసే సంభాషణలంటే రవికి ఎంతో యిష్టంకూడాను. ఆ అశ్వనే యితననుకునే సరికి రవికి ఎంతో సంతోషం కలిగింది.

''నా పేరు రవి. నేను బియ్యే ఫెయిలయింది యిప్పుడు కాదు. ఏడు సంవత్సరాల క్రితం.

అహం — అనురాగం

ప్రస్తుతం నేను యింట్లోనుండి పారిపోయి వచ్చిన మాట నిజమేగాని, కారణాలు మాత్రం నన్నడగకండి. ఇప్పుడు నేనేవీ చెప్పగల స్థితిలో లేనందుకు మీరు నన్ను మన్నించాలి అశ్వనిబాబూ'' అన్నాడు.

''ఫరవాలేదు. ఒకరికి యిష్టంలేని పనిని నేనెన్నడూ చెయ్యనీయను. నేనలా చెయ్యగలిగి ఉంటే... యీ స్థితిలో ఉండేవాడినేకాను.'' అంటూ ఒక్కసారిగా విషాదంగా ముఖం పెట్టేడు అశ్వని.

చటుక్కున మాట్లాడటం ఆపివేసి సీసా ఎత్తి గటగట త్రాగివేసేడు.

అతని స్థితిని చూసి రాణీ, రవి యిద్దరూ కంగారు పడ్డారు.

నామాలు మాత్రం ఏమాత్రం చలించలేదు. అతనికి అశ్వని వాలకం బాగా అలవాటులాగానే ఉంది. ''ఆయన్ని మాట్లాడించక యింక పండుకో రాణీ! ఏమయ్యోయ్ నీ పేరేందన్నావూ? పక్క స్టేషన్లో రైలాగగానే దిగేసి మర్యాద దక్కించుకో. లేకపోతే గెంటెయ్యాల్సి వస్తుంది అఁ'' అంటూ ముసుగు బిగించి పడుకున్నాడు.

నామాలు అన్ని మాటలంటున్నా రవికి ఎందుకో బాధ కలగలేదు. అతని సంస్కారమే అంత. అంత కంటె సున్నితంగా మాట్లాడటం చేతకాదు అతనికి అని సరిపెట్టుకున్నాడు రవి. కాని అనుకోకుండా



కలిగిన అశ్వనిబాబుతోటి పరిచయాన్ని అంత త్వరగా త్రెంచుకోవటం యిష్టం లేకపోయింది రవికి. అందుకే కుతూహలంగా, గౌరవ పూర్వకంగా అశ్వని వంక చూస్తూ కూర్చున్నాడు రవి.

అశ్వని కూడా తనలాగానే రచయిత అని వినే సరికి ఒక ఆత్మబంధువు దొరికినట్లు సంబరపడ్డాడు రవి. రక్త సంబంధ మొక్కటేకాదు. బంధుత్వాన్ని కలిపే విషయాలు చాలా ఉన్నాయ్ ప్రపంచంలో. అందులో 'వృత్తి' కూడా ఒకటి.

కులమతాలు ఏవైనా, ఏ కాలంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా ఎలాటి పరిస్థితులలో పుట్టి పెరిగినా రచయితలందరి హృదయాలలోనూ కలిగే 'స్పందన' ఒకటే! ఎంతటి విరుద్ధమైన మనస్తత్వాలైనప్పటికీ, ఎన్ని భిన్నాభిప్రాయా లున్నప్పటికీ రచయిత లందరికీ కలసి కొన్ని సామాన్య సూత్రాలు, నియమాలు, అభిరుచులు తప్పక ఉంటాయి. అందుకే రవికి అశ్వని సమక్షంలో ఎంతో హాయిగా ఉంది. తనుకూడా రచయితేనని, అందువల్ల అతనికి దగ్గర బంధువుననీ అశ్వనితో చెప్పుకోవాలనుంది.

కొంతసేపు విషాద గంభీర ముద్ర ఆవహించినా వెంటనే అశ్వని మామూలు మనిషై కులాసాగా నవ్వుతూ ''ఏమిటి భాయ్? ఏమిటి విశేషాలు? మాట్లాడవేం? ఎక్కడిదాకా ప్రయాణం? అన్నట్టు గమ్యం లేని బాటసారివి కాదూ? కనీసం టిక్కెట్టయినా కొన్నావా?'' అనడిగేడు.

''టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేంత నీచుణ్ణి కానండీ నేను.'' అన్నాడు రవి అభిమానంగా.

''అమ్మమ్మ! అంత కోపం తెచ్చుకోకు. టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే గతి యింకా పట్టలేదు అను. అప్పుడే యేమయింది? ముందు ముందు ఎన్ని ఎదురు దెబ్బలు తట్టుకోవాలో! అవన్నీ తట్టుకోవలసి వచ్చినప్పుడు యీ నోటితోనే నువ్వు ''కొన్ని పరిస్థితుల ప్రాబల్యంవల్ల టికెట్టు లేకుండా ప్రయాణం చేయవలసి వచ్చింది. అంత మాత్రాన నన్ను నీచుడిగా జమ కడ్తారా?'' అంటావు. అలా నీచేత పరిస్థితులే అనిపిస్తాయోయ్. పరిస్థితులంటే ఏమిటనుకున్నావ్? దొంగను దొరగా, దొరను దొంగగా, మార్చే శక్తి వాటికున్నది. ఏమంటారు నామాలుగారూ?'' అన్నాడు.

అప్పటికే గుర్రుపెట్టి నిద్రపోతున్న నామాలు అతని ప్రశ్నకు జవాబివ్వలేదు.

''కుంభకర్ణుడు నిద్రపోయేడూ? ఐతే యింక తెల్లవారేవరకు భయంలేదు. అఁ ఇంక చెప్పండి మీ కథ'' అంటూ రవి వైపుకు చూసేడు అశ్వని.

''నేను... నేను... కూడా కథలు అవీ వ్రాస్తావండీ, తరచు తెలుగు వార, మాస పత్రికలలో నా కథలు, వస్తూంటయ్. ఇంతవరకు రెండు నవలలు కూడా అచ్చయినయ్...'' అంటూ సిగ్గుతో సగం చచ్చి చెప్పిన రవి, చెప్పిన తరువాత మరింత సిగ్గుపడ్డాడు. అలా తను చెప్పటం అహంభావపూరితంగా ఉంటుందేమోనని కించపడ్డాడు.

ఏమిటో పాడు. రచయిత అనగానే ఆ బలహీనత కూడా సహజ లక్షణమేనేమో! తాను వ్రాసి అంతటితో తృప్తి పడడు. దానిని నలుగురూ చదవాలి. చదివేక పొగిడినా, తెగిడినా ఫరవాలేదు. తన

రచనలను, అందులో వ్యక్తమయ్యే వ్యక్తిత్వాన్ని వాళ్ల గుర్తించాలి. అదే ప్రతి రచయిత యొక్క కోరిక. అలా ఒకరు తనని గుర్తించే స్థితిలో లేనప్పుడు తనంత తానే గుర్తింపబడేందుకు ప్రయత్నిస్తాడు.

రవి యిబ్బందిలో పడటం అశ్వని గమనించక పోలేదు. కాని రవి రచయిత అని విన్నాక అతనిలో అసూయ అనే భావం ఏమాత్రం కలగలేదు. ఎందుకంటె రవిలాటి వర్ధమాన రచయితలను చూసి అసూయ పడకుండా వారిని మెచ్చుకుని, వారిని వృద్ధిలోకి తీసుకురావటానికి కావలసినంత కీర్తిని, ధనాన్ని అప్పటికే అతను పుష్కలంగా ఆర్జించి ఉన్నాడు.

అందుకే ''పేరేమిటన్నావ్ ? రవా ? నీ కథలు చదివేను. చాలా బాగా వ్రాస్తావు. తప్పకుండా వృద్ధిలోకి వస్తావు'' అన్నాడు.

పైకి ఏదో అతనిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో అన్నాడేకాని నిజానికి అశ్వని రవి కథలను చదవనే లేదు. కనీసం అతని పేరును కూడా వినలేదు.

రవికింకా యిలాటి విషయాలు అనుభవంలో లేవు కనుక అతను చెప్పేది నిజమేనని నమ్మి సంతోషించేడు.

అశ్వనికి అసలు కథలు, నవలలు చదవటానికి తీరికే ఉండదనీ, రోజులో ముప్పాతికభాగం మద్యపానం వల్ల ఏర్పడిన మైకంలోనే ఉండిపోతాడనీ, మిగిలిన టైములో నిద్రపోగా ఒకటి రెండు గంటలు టైము లభిస్తే అప్పుడు మాత్రం కుదురుగా వ్రాస్తాడనీ రవికి అవన్నీ ఏం తెలుసు ?

రవి ముఖంలోని సంతోషాన్ని అశ్వని అర్ధం చేసుకున్నాడు. ''ప్రస్తుతం ఏం వ్రాస్తున్నారేమిటి ?'' అనడిగేడు. ఒకప్పుడు తను అలాటి పరామర్శలకు, పలకరింపులకు ఎంతగా పొంగిపోయేవాడో అశ్వనికి బాగా గుర్తుంది.

''ఒక నవలను వ్రాస్తూ ఉన్నాను. కాని ఆ కాగితాలు యింట్లోనే ఉండిపోయినయ్.'' అన్నాడు రవి. అతనికి వెంటనే యిల్లు, శ్యామల గుర్తుకు వచ్చి మనసు అదోలా అయిపోయింది.

''వాటిని వెంటతెచ్చుకునే వ్యవధికూడా లేక పోయిందన్నమాట ! ఫరవాలేదు. మళ్లీ ప్రారంభించవచ్చు.'' అన్నాడు ఓదార్పుగా అశ్వని. కాని రవి బాధపడుతున్నది కాగితాలను గురించి కాదని అతనికి తెలుసు.

''ఇంతకూ యీ ఫస్టు క్లాసు కంపార్టుమెంటులోకి ఎలా ఊడిపడ్డారో చెప్పనేలేదు.'' అంది రాణి పమిట సర్దుకుంటూ.

ఇందాక అశ్వని మాటలకు కోపం తెచ్చుకుని దూరంగా జరిగి కూర్చున్నా రవికీ, అతనికీ మధ్య జరుగుతున్న సంభాషణని శ్రద్ధగా వింటున్న రాణి యింక తన కోపాన్ని మర్చిపోకుండా ఉండలేక పోయింది. పైగా రవి ముఖంలోని సౌమ్యత, అతని కళ్లల్లోని కాంతి, అతని మాట తీరులోని సంస్కారం ఆమెను బాగా ఆకర్షించినయ్.

''అదేమంత పెద్ద కారణం కాదులెండి. దాహం వేసింది. మంచినీళ్లు తాగుదామని పంపుకోసం వెతుకుతూ ప్లాట్‌ఫారం అంతటా తిరిగేను. తీరా పంపు కనపడి నీళ్లు త్రాగబోయేసరికి రైలు కదిలింది. ఆ హడావిడిలో నా పెట్టె యేదో గుర్తించలేక పోయేను. చేతి కందిన కడ్డీ పట్టుకుని యీ కంపార్టుమెంటులోకి వచ్చిపడ్డాము'' అనిచెప్పేడు రవి.

''పోన్లే దారి తప్పి వచ్చినా చేరవలసిన చోటుకే చేరేరు'' అంది రాణి.

''ఔను, వస్తూనే ఎదురు దెబ్బకూడా తగిలించుకున్నాడు. ప్రాణం పోలేదు. ఇంక నయం'' అన్నాడు అశ్వని.

''రైలాగినట్లుంది. నన్ను దిగిపొమ్మంటారా?'' సభ్యతకోసం అడిగేడు కాని అక్కడనుండి వెళ్లటానికి రవికి ఏమాత్రం యిష్టం లేదని అతని ముఖమే చెప్తోంది.

''మీకు వెళ్లాలని నిజంగా మనసులో ఉందా ?'' ఎదురు ప్రశ్న వేసేడు అశ్వని. అతని కళ్లల్లో కొంటెతనం తొంగిచూస్తోంది.

రవికి ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు.

చివరి కెలాగో గొంతు పెగల్చుకుని అన్నాడు. ''మీ ఊహ సరియైనదే! ఇక్కడనుండి వెళ్లాలంటే — నాకు చాలా బాధగా ఉంది. కాని థర్డు క్లాసు టిక్కెట్టుతో యీ ఫస్టు క్లాసు కంపార్టుమెంటులో ప్రయాణం చెయ్యటంవల్ల నాకు, నావల్ల మీకు కూడా యిబ్బంది కలగవచ్చునని భయపడుతున్నాను.'' అన్నాడు రవి.

''ఇబ్బందేముందిలే ! డబ్బేగా ! కావాలంటే నే నిస్తాను. కూర్చో'' అన్నాడు అశ్వని.

''అబ్బ ! మీరెంత మంచివారు అశ్వని బాబూ !'' అంటూ అతని బుజంమీద చెయ్యి వేసింది రాణి.

''చూడు రాణీ ! నా మంచితనాన్ని లోకువగా తీసుకుని నువ్వు మరీ అంతగా నన్ను యిబ్బందిలో పెట్టకు. మీదమీదకు రాక కాస్త దూరంగా కూర్చుందూ, నీకు పుణ్యముంటుంది'' అన్నాడు అశ్వని.

''అబ్బ ! పొండి. మీరెప్పుడూ అంతే !'' అంటూ బుంగమూతి పెట్టి అవతలకు జరిగింది రాణి.

''అలా బుంగమూతి పెడితే తను చాలా అందంగా ఉంటుందని పాపం రాణి అనుకుంటుంది. కాని ఆ పోజులో ఆమె ఎంత అసహ్యంగా ఉంటుందో ఎంత చెప్పినా ఆమె గ్రహించదు.'' అన్నాడు అశ్వని.

అశ్వని అంత ఘాటుగా మాట్లాడుతుంటే రవికి భయం వేసింది. ఎంత చనువుంటే మాత్రం ఒక స్త్రీని — అందునా సినిమాతారను పట్టుకుని అసహ్యంగా ఉందని అంటే ఊరుకుంటుందా ?

కాని చిత్రం ! రాణి అతని మాటలకు ఏమాత్రం కించపడలేదు సరికదా ముసిముసిగా నవ్వుకుంది.

అది చూసి రవి చాలా ఆశ్చర్యపోయేడు. అశ్వనికి, ఆమెకూ అలాటి సంఘటనలు, సంభాషణలు అతి సామాన్యం కాబోలు అనుకున్నాడు.

''మద్రాసులో దిగగానే సరాసరి ఎక్కడకు పోతారు రవిగారూ ?'' అనడిగింది రాణి.

తమ యింటికి ఎక్కడ రమ్మంటుందోనని కంగారువడ్డాడు రవి. ''మా స్నేహితుడు — అదే చిన్ననాటి ఫ్రెండు — అదే క్లాస్‌మేటు ... ఉన్నాడు. వాడిదగ్గరకు వెళ్తాను.'' అన్నాడు తడబడుతూ రవి.

''ఆ స్నేహితుడెవరో నాకు తెలుసు'' అన్నాడు అశ్వని.

''మీకు తెలుసా ?'' రాణితోపాటు రవికూడా ఆశ్చర్యపోయేడు.

''ఔను. వాడే వీడు'' అంటూ చూపుడు వ్రేలితో తనవైపుకు చూపించుకున్నాడు అశ్వని.

''మీరు ... మీరు నా క్లాసుమేట్ కాదుగా'' అన్నాడు గుటకలుమ్రింగుతూ రవి.

''అతను మీ చిన్ననాటి స్నేహితుడు కాదుగా. ఇప్పుడేకదా అతనితో మీకు పరిచయమయింది.'' తన సందేహాన్ని వెల్లడిచేసింది రాణి.

''కావచ్చు. కాని యీ క్షణంనుండి అతను నా స్నేహితుడు'' అన్నాడు అశ్వని.

''మీకు ... మీకు ... ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియటంలేదు...'' అన్నాడు రవి. అతని కళ్లు సంతోషంతో, కృతజ్ఞతాభావంతో చెమర్చినయ్.

''ఎలా చెప్పుకోవాలో తెలియనప్పుడు చెప్పటం మానెయ్. నీకు చిన్ననాటి స్నేహితుడు, క్లాస్‌మేట్ లాటి శాల్తీ మద్రాసు మహానగరంలో ఎక్కడా లేడని నాకు తెలుసు. ఇల్లువిడిచి కట్టుబట్టలతో పారిపోయి వచ్చినవాడివి, ప్రాణప్రదంగా వ్రాసుకుంటున్న నవల తాలూకు కాగితాలనుకూడా వెంట పెట్టుకు రాలేకపోయిన ఏకాకివి — అంత పెద్ద పట్టణంలో ఏ ఆసరా లేకుండా ఎలా బ్రతుకుతావు ? నువ్వుకూడా మా కులంవాడివే కనుక — అదే మాలాగానే రచయితవే కనుక నిన్ను ఆదుకోవలసిన నైతిక బాధ్యత నామీద వున్నది. నాకు చేతనైనంత సహాయం చేస్తాను. ఆ తరువాత నీ కాళ్ల మీద నువ్వు నిలబడగలిగినవాడివైన తరువాత నీ యిష్టమైతే నాదగ్గర వుండు. లేకపోతే నీ ఇష్టం వచ్చిన చోటుకి పో. నాకేం అభ్యంతరంలేదు.'' అంటూ రవి ముఖంలోని కృతజ్ఞతా భావాన్ని చూడలేకనా అన్నట్లు ముఖం పక్కకు తిప్పుకుని విస్కీబాటిల్ తెరచి గటగట త్రాగివేసేడు అశ్వని.

తరువాత సీటు వీపుకు చేరగిలబడి అర్ధనిమీలిత నేత్రాలతో చూస్తూ కూర్చున్నాడు.

''మీరు ... మీరు ... నిజంగా చాలా గొప్పవారు'' అన్నాడు రవి అతని చేతిని తన రెండు చేతుల్లోకి తీసుకుంటూ.

అశ్వని నవ్వేడు. ''నేను ... గొప్పవాణ్ణా ? కావచ్చు. లేకపోతే నా బ్రతుకులో ఎందుకింత చీకటి ? నా గుండెలో ఎందుకింత ఆరాటం ?''

హఠాత్తుగా అతనిలో వచ్చిన ఆ మార్పుకు రవి కంగారుపడ్డాడు.

''ఆయనంతేనండీ. ఏమిటో ఎప్పుడూ బాధ, చీకటి, దుఃఖం అంటూ వుంటారు. మంచిగా మాట్లాడుతున్నట్లే వుంటారు. ఉన్నట్టుండి పిచ్చిగా మాట్లాడేస్తారు. మీరేమీ గాభరా పడకండి.'' అంది రాణి. [ఇంకా వుంది]



సినిమా విశేషాలు

కలియుగ కృష్ణుడు

"బంట్రోతు భార్య" చిత్రాన్ని అందించిన హాస్య నటుడు అల్లురామలింగయ్య తలపెట్టిన రెండవచిత్రం పేరుయిది. పేరునుచూచి పౌరాణికం అనుకునేరు. సాంఘిక కథే అయినా ... పురాణ పురుషుడగు కృష్ణుడు ముఖ్య పాత్రను పోషించే గమ్మత్తయిన ఘట్టాలు యీ చిత్రంలోని ప్రత్యేక ఆకర్షణలు కాగలవు.

తమిళంలో బహుళ ప్రజాదరణ పొందిన ఈ కథ తెలుగులో కూడా అదే ఆదరణకు పాత్రమయ్యే పంథాలో దర్శకుడు దాసరి నారాయణరావు యీ చిత్రాన్ని ట్రీట్ చేస్తున్నారు.

సంభాషణలకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత వుండడంవల్ల, ఆ పనిని కూడా దాసరి చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద, దాసరి సత్యనారాయణమూర్తి నిర్మిస్తున్నారు.

ఒక పేదవాడు ధన ధాన్యాలకు అధిపతి అయిన తరుణాన, కృష్ణుడు సాక్షాత్కరించడం, డబ్బున్నంత మాత్రాన ఏదైనా చెయ్యొచ్చు అనుకున్న ఆ ధనవంతుడికి గుణపాఠం నేర్పడం "కలియుగ కృష్ణుడు" చిత్రంలోని ముఖ్య అంశం. పేదవాడు మరియు ధనవంతుడుగా సత్యనారాయణ, కృష్ణుడుగా రామకృష్ణ నటించగలరు.

పిచ్చి వాణిశ్రీ !

ప్రాణప్రదంగా ప్రేమించిన బాబు శాశ్వతంగా దూరమయ్యాడు ఆ బాధను తట్టుకోలేక మన స్థిమితాన్ని కోల్పోయింది. తన అర్ధాంగికి మామూలు స్థితి రావాలని, ఆమెను ఆసుపత్రిలో చేర్పించాడు. ఇరవై యేళ్లు దాటినా, ఆమె కళ్లనుండి బాబు రూపం పోదాయె. ఆమె కోలుకోదాయె.

కన్నకూతురు నాలుగేళ్ల అబ్బాయితో అమెరికాకు ప్రయాణమైంది. తల్లి దీనావస్థను తండ్రి ముఖంగా విని తల్లడిల్లిపోయింది. తల్లి వున్న వైద్య గృహానికి కుమార్తె వెళ్లింది. మాతృదేవతను చూచి కూతురు కన్నీరు కార్చింది.

చేతుల్లో గుడ్డలమూట పెట్టుకుని, దానిని బాబుగా పరిగణించి, జోలపాట పాడింది. ఏమని ?

"ముద్దుల మాబాబు నిద్దరోతున్నాడు
పద్దు చేశారంటే ఉలికులికిపడతాడు
నా బాబుకు నేపాడే లాలిపాట
ఈ లోకానికంతటికీ జోలపాట" అంటూ

పిచ్చి పిచ్చిగా నవ్వుతూ, ఏడుస్తూవున్న తల్లిని చూడగానే, కుమార్తె వెక్కి వెక్కి ఏడవసాగింది. "కట్" అన్నారు దర్శకుడు కె. విశ్వనాథ్. ఈ హృద్యమైన ఘట్టం డి. వి. ఎస్. రాజుగారి రంగుల చిత్రం "జీవన జ్యోతి"లో కసాయి గుండెలను కూడా కరిగిస్తుంది. తల్లిగా అగ్రనటి, కుమార్తెగా లక్ష్మీసరస్వతి నటించారు. ఈ చిత్రంలో శోభన్ కథానాయకుడు. విజయా పిక్చర్స్ విడుదల.


నటి జయంతి ప్రత్యేక చిత్రం

"అభిమానవతి" కి కరుణకథ మాతృక

డూండీగారి దర్శకత్వంలో రూపం అందిన "అభిమానవతి" చిత్రానికి, రామలక్ష్మిరాసిన "కరుణకథ" మాతృక అని తెలిసింది. ఈ నవలను అన్ని భాషలలో నిర్మించే హక్కును, త్రిమూర్తి ప్రొడక్షన్స్ అధినేతలకు యిచ్చినట్టు, "అభిమానవతి" కథకురాలు, మాటల కర్తయగు రామలక్ష్మి చెప్పారు. ఈ చిత్రానికి జి. సాంబశివరావు, సి.బాబ్జి నిర్మాతలు. ఈ చిత్రంలో కృష్ణనటన అపూర్వంగా ఉన్నట్టు, కరుణగా వాణిశ్రీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించినట్టు తెలిసింది. హృదయాన్ని కదిలించే సన్నివేశాలు, చక్కిలిగింతలు పెట్టే సన్నివేశాలు, లేతగుండెలలో పన్నీటిజల్లు కురిపించే శృంగార సన్నివేశాలు "అభిమానవతి" చిత్రంలో వుండడం వల్ల, అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకోగలదని అనడంలో తప్పులేదు.

"అభిమానవతి" చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణ కాగలదు. చక్రవర్తి సంగీతం ప్రత్యేక ప్రశంసలకు గురికాగలదు. దేవరాజ్ ఛాయాగ్రహణం ప్రత్యేకతను పొందగలదు. ఈ చిత్రంలో ప్రభాకరరెడ్డి, శరత్‌బాబు, ప్రమీల, ఎస్వరలక్ష్మి, శుభ, మాడా, టి. జి. కమల, రావి కొండలరావు ముఖ్య తారాగణం.

స్త్రీ జీవితానికి సంబంధించిన యీ కరుణ కథకు ఆంధ్రుల అభిమానం లభించడము తథ్యము. శ్రీ ఫిలింస్ విడుదల.



"అభిమానవతి"లో ఒక దృశ్యం

బంగారు పతకం

కళా దర్శకుడు రాజేంద్రకుమార్ సమర్పించు ఆదిత్య చిత్ర వారి చిత్రానికి "బంగారు పతకం" అని పేరు పెట్టినట్టు నిర్మాతలు దుడ్డు వెంకటేశ్వరరావు, మహేష్ చెప్పారు.

ఈ చిత్రంలో "నటరత్న" మేజరుగా, కిసాన్‌గా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. మేజర్ ప్రజ్ఞాప్రాభవాలను మెచ్చి ప్రభుత్వం బంగారు పతకం యిస్తే, వ్యవసాయ రంగంలో ప్రతిభను ప్రదర్శించిన రైతుకు ప్రభుత్వం బంగారు పతకం ప్రకటిస్తుంది. తండ్రికి, కుమారుడికీ బంగారు పతకం లభించడంవల్ల ఈ చిత్రానికి ఆ పేరు ఎంతేని సమంజసము అనేది దాసరి వాదంలో న్యాయం అగుపిస్తుంది.

"బంగారు పతకం" చిత్రంలో జమున, మంజుల, నాగేష్, అల్లురామలింగయ్య మరియు సత్యనారాయణ ప్రధాన తారాగణం. మాటలను రాసి, సినిమా అనువాదం సమకూర్చి, దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు గడుసరి.

సంగీతానికి రాజేశ్వరరావు, ఛాయకు కన్నప్ప, కూర్పుకు బాలు అధిపతులు.

బంగారు మనిషి

"బడిపంతులు" చిత్రాన్ని నిర్మించిన త్రివేణి ప్రొడక్షన్స్ వారు, యీతూరి "బంగారుమనిషి" ని రంగుల్లో నిర్మిస్తున్నారు. నిర్మాత పేర్రాజు ఈ కథను నిర్ణయించడానికి ఒక సంవత్సరం స్క్రిప్టు తయారీపై కూర్చున్నారు.

మార్చి ఒకటిన "బంగారుమనిషి" షూటింగు ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి యిరవైనాలుగున మొదటి పాట రికార్డింగు జరుగుతుంది. ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీత దర్శకుడు.

జిల్లా కలెక్టరుగా నటరత్న కొత్తతరహా పాత్రను పోషిస్తున్న ఈ చిత్రంలో కలెక్టర్ని కన్న తండ్రిగా గుమ్మడి, అదే కచేరీలో ప్యూనుగా పని చెయ్యడం "బంగారు మనిషి" కథలోని విశేషాంశం. ఇందులోని సహాయ పాత్రలను ప్రభాకరరెడ్డి, శ్రీధర్, కె. వి. చలం, అల్లురామలింగయ్య, రమాప్రభ పోషిస్తున్నారు.

రచయిత గొల్లపూడి; కెమరామెన్ విఠల్; దర్శకత్వం ఏ. భీంసింగ్ అవడంచేత, కథలో సెంటిమెంటల్ టచస్ ఎక్కువగా వుండటంవల్ల, "బంగారు మనిషి" చిత్రం ప్రతి మనిషిని ఆకట్టుకోగలదు.

విజయలలితకు కొత్త పదవి

"నటరత్న" మనసు చాలా మంచిది. వెన్నవంటిది. ఆయన ఆశీర్వాదబలంతో కథానాయికగా వేషం ధరించిన వహీదా, విజయ, సరోజాదేవి దేదీప్యమానంగా వెలుగొందిన విజాన్ని ప్రేక్షకులు కళ్లారా చూశారు.

చిరంజీవి. బాలకృష్ణ చేత భీమకవి వేషం వేయిస్తూ, తను కళింగ గంగుగా నటిస్తున్న "వేములవాడ" చిత్రం యొక్క షూటింగు జనవరి 30 న ప్రారంభమైంది.



"పూర్ణమ్మ కథ"లో ఒక దృశ్యం



''జీవన జ్యోతి'లో శోభన్, వాణిశ్రీ

మొదటిరోజన రాజ దుస్తులలో రామారావు, ఆయన సరసన విజయలలిత అగుపించారు. నటరత్న ప్రక్కన విజయలలితకు కొత్తపదవి లభించింది. సరోజా, వహీదా, విజయవలె విజయలలిత కూడా చిత్ర చిత్ర ప్రవర్ధమానం కాగలదు.

చాలాకాలం తరువాత, ఒక జానపద చిత్రం రావడంవల్ల, 'నటరత్న' యువరాజు పాత్రను పోషించడంవల్ల, 'భీమకవి'కి అమోఘ ఆదరణ లభించగలదు.

''వేములవాడ'' భీమకవి చిత్రానికి సముద్రాల, దక్షిణామూర్తి, సత్యనారాయణ ముఖ్య సాంకేతిక అధిపతులు. ముఖ్య పాత్రలను సత్యనారాయణ, కాంతారావు పోషించగలరని తెలిసింది.

''మాయా మచ్ఛీంద్ర''లో రామకృష్ణ



గజలక్ష్మి చిత్ర

వర్ణ చిత్రాన్ని నిర్మించే మరొక కొత్త సంస్థ వాహినీ స్టుడియో సమీపాన వెలసింది. సంస్థ పేరు గజలక్ష్మి చిత్ర.

హిందీలో సంవత్సరం దాటినా, యిప్పటికీ దీటుగా నిలబడిన ''**యాదోంకీ బారాత్**'' చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నది సంస్థ.

ఆంధ్రుల అభిమాన అగ్రనటుడు, మాస్ అపీల్ వున్న ఒకే నటుడు అగు ''నటరత్న'' ధర్మేంద్ర పాత్రను పోషించడానికి ఎప్పుడైతే అంగీకరించారో, అప్పుడే యీ చిత్ర నిర్మాతకు కనకవర్ష ప్రాప్తి వున్నదని బల్లగుద్ది చెప్పొచ్చు. ఇట్టి చిత్రానికి (దర్శకుడుగా) తగిన వ్యక్తి ఎస్. డి. లాల్ అని నిర్మాతకూ తెలుసు. ప్రేక్షకులకూ తెలుసు. ఈ చిత్రంలో విజయ ఆరోరా పాత్రను మురళీమోహన్, జీనత్ పాత్రను లత పోషిస్తున్నారు. మంచి ఎంపిక. సహకార దర్శకుడు కృష్ణకిశోర్; అతగాడికి సరిపెల్ల చిట్టిబాబు సహాయకుడు.

ఈ చిత్రం యొక్క సాంకేతిక శాఖలను శేఖర్—సింగ్, బి. ఎస్. కృష్ణ, దండపాణి, గొల్లపూడి నిర్వహిస్తున్నారు. సంగీతాన్ని చక్రవర్తికి యిచ్చారు. ఎన్టీఆర్ నటించే చిత్రానికి, చక్రవర్తి పనిచేసే ప్రథమ చిత్రం యిది. దీనిని ప్రెస్టీజ్‌గా భావించి, శ్రోతలను మెప్పించాలి.

ఈ చిత్రంలోని సహాయ పాత్రలను ప్రభాకర రెడ్డి, రాజబాబు, గిరిబాబు, త్యాగరాజు, భీమరాజు, తారిక్, కాంతారావుగారి యిద్దరబ్బాయిలు పోషిస్తున్నారు. గెస్టుగా నటించడానికి నాగభూషణం, కాంతారావు, రాజనాల, బాలాజీ, పుష్పలత అంగీకరించారు.

వై. వి. రావు కొత్త చిత్రం

'నటరత్న' ఆశీర్వాద బలంతో, ప్రేక్షకులిచ్చిన అమోఘ ఆదరణబలంతో ''నిప్పులాంటి మనిషి'' చిత్రం ఎనిమిది కేంద్రాలలో శతదినోత్సవం జరిపుకోగలిగింది.

శతదినోత్సవం జరుపుకున్న చిత్రాన్ని నిర్మించినందుకు రవిచిత్ర అధినేత వై. వి. రావును అభినందించడానికి వెళ్లినప్పుడు, ఆ అర్హత, యోగ్యత కలగడానికి 'నటరత్న' సహకారం, ప్రేక్షకుల అంగీకారం ముఖ్యకారణాలని చెప్పారు.

తరువాతిచిత్రం ఎప్పుడు అని ప్రశ్నించాను. ఎన్టీరామారావుగారు ఎప్పుడు కాల్‌షీట్లు యిస్తే, అప్పుడే అన్నారు. బహుశా జూన్‌నుంచి వుండొచ్చు అన్నారు.

హిందీలో ప్రజాదరణను పొందిన ''రోటీ'' చిత్రాన్ని తెలుగులో నిర్మించే హక్కులను కొన్నట్లు చెప్పారు.

రాజేష్‌ఖన్నా పాత్రను 'నటరత్న' పోషిస్తారు. ముంతాజ్ వేషాన్ని ప్రేక్షకులు యిష్టపడే నటికి యివ్వనున్నారు.

''నిప్పులాంటి మనిషి'' చిత్రాన్ని సర్వజన రంజకంగా చిత్రీకరించిన ఎస్.డి. లాల్ దర్శకత్వాన్ని, మాటలను మనోరంజకంగా మలచిన గొల్లపూడి రచనను, అందాన్ని పొదిగిన ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రహణాన్ని ''రోటీ''కి నిర్వహించ గలరని నిర్మాత వై. వి. రావు చెప్పారు.

రామారావుకు రఫీ

మంచి చిత్రాలను నిర్మించగల ప్రతిభ, ప్రేక్షకులు యిష్టపడే చిత్రాలను అందించగల అనుభవం వున్న వ్యక్తి పుండరీకాక్షయ్య.

గత ఏడు ఆయన నిర్మించిన ''మనుషుల్లో దేవుడు'' ప్రజాభిమానాన్ని చూరగొనింది. ఈ యేడు ఆయన సంగీతరసభరితమైన సంసార చిత్రాన్ని అందిస్తున్నారు.



అందుకే, విఖ్యాత నేపథ్య గాయకుడు మహ్మద్ రఫీ చేత, నందమూరికి పాడించడానికి నిర్ణయించినట్టు, శ్రీ భాస్కర చిత్ర అధినేత చెప్పారు. ఈ చిత్రానికి సాలూరి హనుమంతరావు సంగీతసారధి.

బస్తీ పిల్లగా వాణిశ్రీ నటిస్తున్న పుండరీకాక్షయ్య గారి వర్ణ చిత్రంలో అన్నాచెల్లెలుగా రామారావు, విజయలలిత; యితర పాత్రలను జగ్గయ్య, గుమ్మడి పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గొల్లపూడి రచనను, సత్యనారాయణ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. బి. వి. ప్రసాద్‌కు మళ్ళీ వచ్చిన బలే ఛాన్సు యీ చిత్రం.

పుండరీకాక్షయ్య నిర్మించే చిత్రాలలో సంగీతం ప్రత్యేకతను బడసియుంటుంది. ఈ చిత్రంలో సంగీతానికి ప్రాధాన్యత ఎక్కువ గావడంచేత, మరీ మరీ బాగుంటుంది. ఎన్టీఆర్ నటిస్తున్న యీ చిత్రం ఏఎన్ఆర్ ద్వారా విడుదలవుతుంది.

"మాయా మచ్ఛీంద్ర" చిత్ర విశేషాలు !


పి. యస్. ఆర్. పిక్చర్స్ రంగుల్లో నిర్మిస్తున్న ''మాయా మచ్ఛీంద్ర'' చిత్రం శరవేగంతో తయారౌతోంది. ఇటీవల క్షీరసాగరమదనం, మోహిని రూపంలో మహావిష్ణువు వచ్చి, రాహువును శిక్షించి, దేవతలకు అమృతాన్ని పంచడం మున్నగు ముఖ్యమైన సన్నివేశాలను, ఈ చిత్రానికిగానూ చిత్రీకరించారు ట్రిక్ ఫొటోగ్రఫీ నిపుణుడైన దర్శకుడు బాబూభాయ్‌మిస్త్రీ.

మహావిష్ణువు — మచ్ఛీంద్రుడు, మహారాజు పాత్రలను నటరత్న నందమూరి, మహాలక్ష్మి — మహారాణి పాత్రలను వాణిశ్రీ ధరించగా, శివుడిగా రామకృష్ణ, నారదుడిగా కాంతారావు, మోహినిగా కాంచన, ఆంజనేయుడిగా అర్జా జనార్దనరావు, రాజనర్తకిగా ధనశ్రీ, పార్వతిగా అనిత నటిస్తున్నారు.

పింజల సుబ్బారావు భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రానికి గబ్బిట వెంకట్రావు చిత్ర కథను, మాటలను, కె. ఎస్. ప్రసాద్ ఛాయను, సత్యం స్వరాలను, సమకూరుస్తున్నారు. చిత్రం ఇప్పటికి సగం పూర్తయింది.



''బలిపీఠం''లో



నవ్వించే చిత్రం !

సురేష్ యింటర్నేషనల్ నిర్మిస్తున్న ''అమ్మాయిల శపథం'' చిత్రం ప్రేక్షకులను ఆద్యంతం నవ్వుల వర్షంలో ముంచెత్తుతుంది. విచిత్ర కథాగమనంతో, వింత పాత్రలతో సాగే యీ చిత్రం ప్రజల డెందాలకు ఆనందాన్ని సరఫరా చేస్తుంది.

''తల్లికోసం, ఆమె కడుపున పుట్టిన యిద్దరమ్మాయిలు గమ్మత్తయిన శపథాన్ని చేస్తారు. ఇద్దరూ ఒకే యింటికి కోడళ్ళు అవుతారు. భర్తలను తల్లిదండ్రుల నుండి విడదీస్తారు. అయిక మత్యంగా వున్న కుటుంబంలో కలతలు కల్పిస్తారు. ఇట్టి గుణాతిశయాలను గొన్న అమ్మాయిల పాత్రలను చంద్రకళ, లక్ష్మి పోషిస్తున్నారు. ఆ యిద్దరినీ పెండ్లియాడిన భర్త పాత్రలను రామకృష్ణ, చంద్రమోహన్ పోషిస్తున్నారు.

అబ్బాయిల తండ్రిగా సత్యనారాయణ మరొక వెరైటీ వేషాన్ని వేస్తున్నారు. ఇంటి పని మనిషిగా రమాప్రభది కూడా వెరైటీ వేషమే. ఈ చిత్రానికి విజయభాస్కర్ వినిపించిన నాలుగు పాటలు మధుర మధురంగా వున్నాయి. జి. వి. ఆర్. శేషగిరిరావుకు పేరును తెచ్చే చిత్రం ''అమ్మాయిల శపథం.''

ఋణం తీర్చేది ఎలా ?

క్యారెక్టర్ నటుడు సత్యనారాయణను ''అమ్మాయిల శపథం'' సెట్లో కలిసినప్పుడు, ఆయన్ను చూడడానికి సుమారు వందమంది అభిమానులు వచ్చారు.

అందులో కొందరు రంగారావుగారు లేని లోటును తీర్చారు అన్నారు. మరికొందరు వీరాకు పోటీ మీరే అన్నారు. ఇంకొందరు ఈ సినిమా రంగానికి మణిదీపం వంటి వారు అన్నారు.

వారందరికీ చేతులు జోడించి నమస్కరించి ప్రేక్షకుల ఆశీర్వాద బలమే తన అపూర్వత్వానికి గాని, పేరు, ప్రతిష్టలకు గాని రక్షగా వుంటుంది, అన్నారు సత్యనారాయణ.

''రోజూ వందలాది ఉత్తరాలు వస్తున్నట్టు, అభిమానులు కురిపిస్తున్న ఆశీస్సులను చదువుతున్నప్పుడు ఒళ్ళు గగుర్పొడుస్తుంది'', అన్నారు అన్ని వేషాలను నొప్పించగల సత్యనారాయణ.

ఆయన చూపించిన ఒక వుత్తరాన్ని చదివి, ఆశ్చర్యచకితుడ్ని అయ్యాను.

''ఈజిప్టుకు నైలునది ఎంత అవసరమో, తెలుగు సినిమా రంగానికి సత్యనారాయణ అంతే అవసరము'' అని ఆ లేఖలో పేర్కొన్నారు. వారి ఋణం తీర్చేది ఎలా ?

— శ్రీనివాస్

''లక్ష్మణరేఖ''లో జయసుధ



"ఇక్కడే నిల్చుని మాట్లాడుదామంటారా! లేక పోతే, అదిగోండి, ఆ కనిపిస్తోన్న రెస్టారెంట్‌లో కూచుందామా? అది, మీ యిష్టం..." అన్నాడు, శ్రీధర్.

"ఈ రోడ్డుమీద మాట్లాడ్డం యేమిటి? రెస్టారెంటుకే పోదాం పదండి." అందామె హుషారుగా. ఆమెకీ ఆసక్తిగానే వుంది, ఆయన తననించి తెలుసుకోదల్చిన వివరాలేమిటోనని.

ఇరువురూ వెళ్ళి, రెస్టారెంట్‌లో ఓ కార్నర్‌లో కూచున్నారు. ఇద్దరికీ కాఫీ ఆర్డరిచ్చాడు శ్రీధర్.

"ఇప్పుడు కాఫీ యెందుకండీ?" బిడియంగా అందామె.

"ఫరవాలేదులెండి ... వూరికనే కూచోవడం యిబ్బందిగా వుంటుంది ... ఆఁ... నా మాటకి విలువిచ్చి, నన్ను నమ్మి, మీతో మాట్లాడ్డానికి అవకాశం కలిగించారు ... అందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను..." మరోసారి కృతజ్ఞత చెప్పుకున్నాడు.

"దానికేంగాని, నానుండి మీకు కావల్సిన వివరాలేవిటో చెప్పండి..." సూటిగ చూస్తూ అంది. అనవసరమైన వూకదంపుడు కబుర్లు వొద్దని హెచ్చరించినట్టుగా వున్నాయి ఆమె చూపులు.

బోయ్, కాఫీ తెచ్చి వెళ్ళిపోయాడు.

"నన్ను అపార్థం చేసుకోకండి. మీతో కేవలం సరదాగా, ఆషామాషీగా మాట్లాడాలనే తాపత్రయంతో మిమ్మల్ని ఆపలేదు. బలమైన కారణం వుంది. దాపరికం లేకుండా, ఒక్క విషయం చెప్పండి. మీతో బాటా షాపు దగ్గర మాట్లాడుతున్న వ్యక్తి ఎవరు?" ఆమె మొహంలోకి పరిశీలనగా చూస్తూ, అన్నాడు శ్రీధర్.

ఆమె మొహంలో రంగుమారడం, శ్రీధర్ గమనించాడు. ఆమె అనుమానాస్పదంగా, శ్రీధర్ మొహంలోకి చూసింది.

"ఆ వివరాలు మీకెందుకూ?" అసహనంతోనే ప్రశ్నించింది.

నిజమే మరి! స్వవిషయాలు, యెవరో ముక్కూ మొహం తెలీని పరాయి వ్యక్తి అడిగితే, అసహనానికే దారి తీస్తుంది.

"ఆ వివరాలు అవసరం గాబట్టే, అడుగుతున్నానండీ! అతను శ్రీనివాసేనా?"

"అతని పేరు మీకెట్లా తెలును?" యీసారి ఆమె కంఠస్వరం మారింది, ఆశ్చర్యానుభూతితో.

శ్రీధర్ మందహాసం చేశాడు.

"అతనెవరో నాకు తెలీకుండావే, యింతటి ఆసక్తిని చూపుతున్నానంటారా? ఇప్పుడు చెప్పండి... శ్రీనివాసేనా?"

"ఔనండీ! శ్రీనివాసే!"

"ఆయన యిక్కడేం చేస్తున్నాడు?"

"ఏదో కాలేజీలో లెక్చెరర్‌గా వుంటున్నాడు..."

"ఎన్నాళ్ళయి మీతో పరిచయం యేర్పడింది?"

ఆ ప్రశ్నకి, కాస్త చకిత అయ్యిందామె. తనతో శ్రీనివాస్‌కి యెన్నాళ్ళయి పరిచయమైతే యీయనకెందుకో?... మనసులో అనుకుంది. ఆమె ఆలోచిస్తుంటే, శ్రీధర్‌కి ఓ సందేహ మొచ్చింది — కొంప

చిగురించిన జీవితం

ముద్దంశెట్టి హనుమంతరావు

(గత సంచిక తరువాయి)

దీసి, ఆమె అతని భార్య కాదుకదా!... అని.

"మీరు యెందుకు సందేహిస్తున్నారో, నాకు అర్థం కావడంలేదండీ! పోనీ, యిది చెప్పండి... అతనికి వివాహ మయ్యిందా?" ఆమె అతని పెళ్ళి అవునో కాదో తెలుసుకోడానికి, డొంకతిరుగుడుగా ప్రశ్న వేశాడు.

"వివాహం కాలేదనే చెప్పాడాయన..." అందామె.

తన సందేహం నివృత్తి అయినందుకు, తృప్తిగా ఓ నిట్టూర్పు విడిచాడు, శ్రీధర్.

"శ్రీనివాస్ మిమ్మల్ని ప్రేమిస్తున్నాడా?... అఫ్‌కోర్స్... ఇది మీ స్వవిషయం అయినా, మీ శ్రేయస్సుకోరి అడుగుతున్నాను."

శ్రీనివాస్ జీవితంలో, యేదో రహస్యం యిమిడి వుంటుందేమోనని యిప్పుడనిపిస్తోందామెకి. ఆమెలో మరికాస్త ఆసక్తి పెరిగింది.

"ఔనండీ? ప్రేమిస్తున్నానంటున్నాడు. నాకోసం యే త్యాగమైనా చెయ్యగలనంటున్నాడు."

"మరి మీరు?...అతణ్ణి ప్రేమిస్తున్నారా?"

క్షణం యోచించిందామె.

"ఆ విషయం ప్రస్తుతానికి ఖచ్చితంగా చెప్పలేను. అతణ్ణి స్టడీ చేస్తున్నాను. మగవారిని చప్పున నమ్మేయలేం కదండీ!" నవ్వుతూ అంది.

"అతని గత చరిత్ర యేమైనా మీకు తెలుసా?"

"తెలీదండీ!"

"తెలుసుకోవాలన్న అభిలాష వుందా?"

"ష్యూర్ ... అభిలాష వుండకపోవటమేమిటండీ? నన్ను మనసారా ప్రేమిస్తున్నానని, ఆరాధిస్తున్నానని, చెబుతున్న వ్యక్తి విలువ తెలుసుకోవడం ఎంతో అవసరం కదండీ? చెప్పండి..." కాఫీ సిప్‌చేస్తూ అంది.

"మనం మాట్లాడుతూ కొద్ది నిమిషాలు గడిచినా, మనం పరస్పరం పరిచయం చేసుకోలేదు.

జరిగిన కథ 4: డాక్టర్ రామరాజు యశోదమ్మల సంతానం శ్రీధర్, సీతలు. మెడిసిన్ చదివిన శ్రీధర్ ప్రయివేట్ డిస్పెన్సరీ ప్రారంభిస్తాడు. తనని ప్రేమించి, అమాయకంగా నమ్మిన సీతను పెళ్ళి చేసుకొనటానికి సంశయించిన శ్రీనివాస్,ఆమె తల్లి కాబోతోందని తెలుసుకుని వెంటనే ఆ వూరినుంచి వెళ్ళిపోతాడు. వంశ గౌరవం నిలుపుకోవటంకోసం సీతతోసహా తలిదండ్రులను తీర్థయాత్రలకు పంపిన శ్రీధర్ తన ప్రాక్టీసును మద్రాసుకు మార్చేస్తాడు. హఠాత్తుగా ఒక అమ్మాయితో శ్రీనివాస్‌ను చూచిన శ్రీధర్ ఆమెని కలుసుకుంటాడు.

ఎట్లేన్స్ పేర్లు..." నవ్వుతూ అని "నా పేరు శ్రీధర్. ఈమధ్యనే యిక్కడికొచ్చాను. నాకో డిస్పెన్సరీ వుంది...మరి, మీ పేరు?" అన్నాడు ఆసక్తిగా ఆమెకేసి చూస్తూ.

"విజయ. నేను పుట్టిందీ, పెరిగిందీ, చదివిందీ యిక్కడే. బి. ఏ. వరకు చదివి మానేశాను. పై చదువులు చదవడానికి అవకాశం వున్నా, ఆసక్తి లేదు." అంటూ తనని గురించి క్లుప్తంగా చెప్పింది, విజయ.

"ఇక శ్రీనివాస్ కథ వినండి ... అతను విశాఖపట్నంలో ఓ కాలేజీలో లెక్చెరర్‌గా పన్చేసేవాడు. అతనితో మా చెల్లాయికి పరిచయం ఏర్పడింది. తరువాత, మా యింట్లో మనిషిగా మసలే సన్నిహితత్వం అతనితో మా అందరికీ ఏర్పడింది. అయితే, ఆ సన్నిహితత్వపు విలువల్ని కలుషితం చేస్తాడని ఎవ్వరమూ అనుకోలేదు. ఇంత చదువుకున్నవాడి హృదయం, విషంతో నిండివుంటుందని, మానవత్వం అన్నది లోపిస్తుందని, నేనెప్పుడూ వూహించలేదు. మా చెల్లాయి సీత, మీలా చదువుకున్నదేగాని, అమాయకత్వం ఆమెలో ఓ పాలెక్కువగా వుంది. ఆమెని మంచిమాటలతో మైమరపించి, వివాహం చేసుకొంటానని, నమ్మించి ద్రోహం చేశాడు." ఓ నిట్టూర్పు విడుస్తూ, బాధగా అన్నాడు, శ్రీనివాస్.

"ఎవరు? యీ శ్రీనివాసే?" వినస్తోతూ కల్లింతవి చేసుకుంటూ అంది, విజయ.

"ఔనండీ! ఈ శ్రీనివాసే! ఎప్పుడైతే పరిస్థితి విషమించిందో, మాకు తెలీకుండా విశాఖపట్నం నుండి మకాం యెత్తేశాడు. అతను తిరిగి వస్తాడని యెన్నాళ్ళో ఎదురుచూశాం. కాని, రాలేదు. మా చెల్లాయి తన తెలివితక్కువతనానికి దుఃఖించి, జీవితంపట్ల విరక్తిని పెంచుకుని, ఆత్మహత్యకు వూనుకుంది. అదృష్టవశాత్తూ, మా నాన్నగారిచే రక్షింపబడింది. ఇప్పుడామె బిడ్డ తల్లి. ఎప్పటికయినా శ్రీనివాస్ అగుపిస్తాడని, లేదా తన తప్పు తెలుసుకుని, తిరిగివస్తాడని ఆశించి, యిక్కడికి వచ్చేశాం. నేనిక్కడ ప్రాక్టీసు ప్రారంభించాను. అయితే, మా చెల్లాయికి పుట్టినవాడు, కేవలం నా కొడుకుగానే వ్యవహరించబడుతున్నాడు. మా చెల్లాయి అవివాహిత. నా భార్య చనిపోయిందని, ఆ బిడ్డ మిగిలాడని చెబుతున్నాం. కాని, నిజానికి నాకు వివాహం కాలేదు. మా వంశ గౌరవం నిలబెట్టుకుని, మా చెల్లాయిని దక్కించుకుందుకే యిన్ని అబద్ధాలు చెబుతున్నాం. మేం ఏ పరిస్థితుల్లో వున్నామో, మీరు వూహించగలరు. మిమ్మల్ని యీ విషమ పరిస్థితినుంచి తప్పించి, తోటి స్త్రీ గౌరవం కాపాడి, ఆమె జీవితాన్ని సరిదిద్దడం, యిప్పుడు మీ చేతుల్లో వుంది. మీ సరసను శ్రీనివాస్ అగుపించినప్పుడే, అతణ్ణి నిలదీసి అడిగేవాణ్ణి. కాని, కపట ప్రవృత్తి గల శ్రీనివాస్, అప్పటికి యేవో అబద్ధాలు కల్పించి చెప్పి, తన నిజరూపం బైటపడకముందే, యీ మహాపట్నం నుంచి పలాయనం చిత్తగిస్తాడన్న భయంతో వూరుకొని, మీ సహకారాన్ని అర్థిస్తున్నాను..." అంటూ ముగించాడు శ్రీధర్. అతని

కళ్లల్లో సన్నటి నీటిపొర తళుక్కుమనడం, గుర్తించింది విజయ.

విజయ హృదయం ఆర్ద్రమయింది. బాహ్యంగా అంత అందంగా, సున్నితంగా అగుపించే శ్రీనివాస్ హృదయంలో, యింతటి కర్కశం వుంటుందని, ఆమె వూహించలేకపోయింది. ఒకవిధంగా ఆలోచిస్తే, యీరోజు శ్రీనివాస్ శ్రీధర్ కంటబడ్డం, నిజంగా తన అదృష్టమే అనుకోవాలి. లేకపోతే తననీ మంచిమాటలతో మభ్యపెట్టి, నమ్మించి వంచించినా ఆశ్చర్యం వుండదు ... అనుకుందామె. శ్రీనివాస్‌పై వెల్లమాలిన కోపమూ, ద్వేషమూ ఏర్పడ్డాయి. సీతపట్ల సానుభూతి, జాలి కలిగినయ్. శ్రీధర్ లాంటి అన్నయ్య వున్నందుకు, సీత గర్వించాలి. అది ఆమె అదృష్టమే ... అనుకుంది. ఈ పరిస్థితుల్లో తాను శ్రీనివాస్‌కి తగిన బుద్ధి చెప్పి, సీత సంసారాన్ని చక్కదిద్దాలి ... అనుకుందామె.

విజయ మౌనంగా ఆలోచిస్తూవుంటే, శ్రీధర్ సహనం కోల్పోతున్నాడు. కంగారుపడ్డాడు.

"ఏవిటండీ ఆలోచన? నా మాటల్ని విశ్వసించలేకపోతున్నారా?" అన్నాడు.

"అబ్బే! ఆదేం కాదండీ! శ్రీనివాస్ కపట ప్రవర్తన గురించి ఆలోచిస్తున్నాను. మనిషికి చదువు, సంస్కారం వున్నా, మనస్సు యెందుకంత విషపూరితంగా వుంటుందో, అర్థం కాదు. నిజం చెప్పాలంటే, మీరు యీనాడు శ్రీనివాస్‌ని చూడ్డం, నాతో యీ వివరాలన్నీ చెప్పడం, నా అదృష్టమే అనుకుంటాను. అందుకు, నా కృతజ్ఞత చెప్పుకోవాలి మీకు. అంతా విన్నాక, శ్రీనివాస్‌ని నేను అసహ్యించుకోకుండా వుండలేకపోతున్నాను. ఈ విషయంలో, మీకు తప్పకుండా సహకరిస్తాను. నాలాంటి ఓ యువతి జీవితాన్ని చక్కదిద్దుతాను. శ్రీనివాస్‌కి తగిన గుణపాఠం నేర్పుతాను. మీరు నిశ్చింతగా వుండండి..." అంది కాస్తంత ఆవేశంతో. ఆమె కళ్ళల్లో కొత్త కాంతి పుంజుకుంది.

శ్రీధర్ ఆనందానికి, అవధుల్లేకపోయాయి. అతని మొహం, వికసించింది. కళ్ళల్లో అంతవరకూ దోబూచులాడే ఆవేదన, ఆరాటం, అంతమయ్యాయి. రిలీఫ్ వచ్చినట్టుగ తృప్తిగ, ఓ నిశ్వాసం విడిచాడు.

"థాంక్స్! మీలోగల విశాల భావాలకి నే నెంతో ముగ్ధుడనవుతున్నానండీ! మనం యిప్పుడేం చెయ్యాలో, ఓ పథకం వెయ్యాలి."

"నే నప్పుడే ఆలోచించానండీ! మోసాన్ని, మోసంతోనే ఛేదించాలి." వుత్సాహంగా అంది, విజయ.

"ఏవిటండీ?" ఆసక్తిగా అడిగాడు, శ్రీధర్.

"వస్తోన్న ఆదివారం. నా పుట్టినరోజు. ఆ రోజు, మీరూ, మీ చెల్లాయి, రావాలి మా ఇంటికి. శ్రీనివాస్ తప్పకుండా వస్తాడు."

"మీ పుట్టిన రోజు పండగ సందర్భంలో యీ గొడవ అసమంజసంగా వుంటుందండీ!" నిరుత్సాహంగానే అన్నాడు, శ్రీధర్.

విజయ నవ్వింది. ఆమె నవ్వినప్పుడు మరీ అందంగా అగుపించింది. ఆమె యెందుకు నవ్విందో, అర్థం కాలేదు శ్రీధర్‌కి.

"మంచివారేనండీ! పథకమని ముందే చెప్పానుగా! పుట్టిన రోజంటే, నిజమైన పుట్టినరోజు కాదు. ఒక అవకాశం కోసం కల్పించిందే! ఆ రోజు మీరూ, మీ చెల్లాయి, ఆమె బిడ్డ, శ్రీనివాస్—వీళ్ళే వస్తారు. అఫ్‌కోర్స్! మా అన్నయ్య వుంటాడనుకోండి. ఆ కార్యక్రమం అంతా నామీద విడిచిపెట్టండి."

శ్రీధర్, ఆమెను మనసులో యెంతో అభినందించుకున్నాడు. ఆమె సహృదయతను హర్షించాడు. ఆమె సమర్థతపై అతనికి నమ్మకం ఏర్పడింది.

"మీరు అంత నమ్మకంతో చెబుతూవుంటే, యింక కావల్సిందేవిటి? అయితే, మమ్మల్ని ఎన్నింటికి రమ్మంటారు? మీ యింటి అడ్రసు యివ్వండి." అంటూ జేబులోంచి ఓ కాగితం ముక్క, కలం అందించాడు ఆమెకి.

ఆమె తమ యింటి అడ్రసు రాసిచ్చింది. "ఆదివారం సాయంత్రం అయిదు గంటలకి రండి." అంది.

"తప్పకుండా వస్తాం ... భారమంతా మీమీదే వేస్తున్నాను. ఈ కొద్దిపాటి పరిచయాన్ని పురస్కరించుకుని, మీరు యెంతో సహాయం చేయబోతున్నారు. అందుకు, యెలా కృతజ్ఞత చెప్పుకోవాలో బోధపడ్డంలేదు."

"దానికేంలెండి. నిజానికి మీరే నాకు సహాయం చేశారు." నవ్వుతూ అంది. "పోదామా?"

"పదండి..."

శ్రీధర్ బిల్లు చెల్లించాడు. ఇద్దరూ బైటికొచ్చారు. "మీరు నన్ను అపార్థం చేసుకోకపోతే, మీకు అభ్యంతరం లేకపోతే, స్కూటర్‌మీద మిమ్మల్ని మీ యింటివద్ద డ్రాప్ చేస్తాను. మీ యిల్లు చూసినట్టు వుంటుంది." అన్నాడు.

"అపార్థం చేసుకోడానికేముందండీ? పదండి..." అంటూ స్కూటర్ వెనకసీట్లో కూచుంది, విజయ.

శ్రీధర్, స్కూటర్ని పోనిచ్చాడు. విజయ త్రోవ చెబుతోంది. వాళ్ళింటి ముందాపమంది. స్కూటర్ ఆగింది. బైట నేమ్ ప్లేటు చూశాడు. కె. రంగనాథం అని వుంది. ఆమధ్య తన పేషెంటుగా వుండి, యింటికొచ్చిన రంగనాథం గుర్తుకొచ్చాడు. మళ్లీ సరిపెట్టుకున్నాడు. రంగనాథం పేరుగలవాళ్లు యెంతోమంది వుంటారని;

"వస్తానండీ!" అన్నాడు, విజయ దిగంగానే.

"అదేవిటి? ఇంట్లోపలికి రాకుండా వెళ్లడం సబబుకాదు ... రండి..." మందహాసంతో అంది విజయ.

"క్షమించాలి. నేనో పేషెంటుని చూడాలని చెప్పానుగా! మరేం అనుకోవద్దు. ఆదివారం ఎట్లాగూ వస్తానుకదూ! బై...బై..." అంటూ చెయ్యి వూపుతూ స్కూటర్ పోనిచ్చాడు, శ్రీధర్.


'నైస్‌ఫెలో' అని మెల్లగా తనలో తనే అనుకుంటూ, గేటు త్రోసుకొని లోపలికి నడిచింది, విజయ.



యువతరం

ఉద్యమం మహోధృతంగా సాగిన రోజుల్లో ఒక నాటి సాయంకాలం విజయవాడ తాలూకా ఆఫీసు ఎదురోడ్ల కూడలిలో ఒకవిద్యార్థి నాయకుడు ఫెళ ఫెళార్భాటంగా గంభీరంగా ఉపన్యాసం చేస్తూంటే అతణ్ణి గ్రీట్ చేయడానికా ? అన్నట్లు ఓ కారు జై ఆంధ్రా జెండా తగిలించుకుని వేదిక వెనక్కువచ్చి ఆగింది. కాని అది పోలీసుల కారు. అందులో ఆ యువ వక్తను అరెస్ట్‌చేసి పట్టుకుపోడానికి పోలీసులు గత్యంతరం లేక అలా వచ్చారు. ఆ విద్యార్థి నాయకుడి పేరు ముప్పవరపు వెంకయ్య నాయుడు. వెంకయ్యనాయుడు ఉద్యమ కార్యాచరణ సంయుక్త సంఘ నాయకుడు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో న్యాయశాస్త్రం అధ్యయనం చేస్తున్న విద్యార్థి. యూనివర్సిటీలో అతని వక్తృత్వ పటిమ తెలియని విద్యార్థి వుండడంటే అత్యుక్తి లేదు. ఓ ఏడాది ప్రెసిడెంట్ అయినాడు. క్కోక్కో, చెడుగుడు లాంటి దేశీయ క్రీడలలో మేటి. — ఆంధ్రోద్యమంలో దూకి వీర విహారం చేసి అధ్యయనం పాఠాలూ, అనుభవం గుణపాఠాలూ నేర్చుకున్న యువ కిశోరాలలో ఒకడు. స్వతహాగా 'సమ్మె' లంటే వ్యతిరేకిస్తానని చెప్పాడు. చదువు దారి దాందే, పోరాటం దారి దానిదే, ఒకటి మరొక దానికి ఆటంకం కారాదన్నది యీ పైలావచ్చీసు యువజన విద్యార్థి నాయకుడి ఆశయంగా తోస్తూంది. స్వతంత్ర భారత దేశంలో మేజరై యిప్పటికి ఒక్కసారి మాత్రం ఓటు వేసిన యీ విద్యార్థి నాయకుడికి స్వాతంత్ర్య సమర చరిత్ర చదువుకుంటేనే తెలుస్తుంది. కాని యిటీవలి దేశంలోని అల్లకల్లోలాలు, అలజడులు, అధిక ధరలు అవినీతి, అస్తవ్యస్త విద్యావిధానం యివన్నీ ఉక్కిరి బిక్కిరి చేస్తున్న అయోమయావస్థలో పెడుతున్న చిక్కులు అనుభవం మీద తెలుసుకుంటున్నాడు.

కాలేజీల్లో కూడా తెలుగు మీడియం వుండాలన్నది అతని వాదం. రేపు తాను లాయరైతే కోర్టులో తెనుగులోనే వాదించాలన్నది ధ్యేయం కూడాను. అయితే తెనుగుభాషలోనే చదవాలి అంటూ బలవంతంగా దాన్ని యింగ్లీషు మీడియం కావాలన్న వారి మీద రుద్దకూడ దంటాడు. వెంకయ్య నాయుడు విద్యా విధానంలో మార్పులు, కూర్పులు చేర్పులు విషయంలో, రాష్ట్ర ప్రభుత్వంవారు వేసిన 20 మంది సభ్యుల ఎద్యుకేషన్ ప్యానల్‌లో విశ్వవిద్యాలయ విద్యార్థి ప్రతినిధి హోదాలో సభ్యుణ్ణని చెప్పాడు.



రాజకీయాల అధ్యయనం, అవగాహన రెండూ విద్యార్థులకు అవసరం అన్నది యీ యువకుని నమ్మకం — అయితే పార్టీల స్టైయిల్లో విద్యార్థి జీవితాలలోకి, సంఘాలలోకి రాజకీయ ముఠాతత్వాలు ప్రవేశించటాన్ని యీ యువకుడు తీవ్రంగా ఖండిస్తాడు. తద్ వ్యతిరేకమైన ఉద్బోధలు గంభీరంగా తన సహాధ్యాయులలోను,సహచరులలోను చేయగలడని యీతని భావ వ్యక్తీకరణ పటిమ తెలిసినవాళ్ళు ఆశించవచ్చును. వెంకయ్యనాయుడు తనకు మనసులో గల భావాలను గంభీరమైన ఉపన్యాసాలలో వేలాది ప్రేక్షకుల మధ్య నిలబడి చెప్పగల దిట్ట. కనుక యితని అధ్యయనం, ఆశయ నిష్ఠ పెరిగినకొలదీ ఉపయోగపడగల యువకుడు కాగలడు. 'హింస'ను అన్ని దశలలోను వ్యతిరేకించే యితను వ్యక్తి చైతన్యం పట్లశ్రద్ధ, వర్గ చైతన్యానికి అది తొలిమెట్టు అన్న విశ్వాసాన్ని ప్రకటించాడు. — 'కో ఎద్యుకేషన్' మంచిదే. అన్ని స్థాయిలలోను విద్యార్థులకు పరీక్షలుండాలి. వాటిని తీసెయ్యకూడదు. టీచర్‌లలో పరిపక్వ మనస్తత్వం, పరిణత బుద్ధి గలవారుండాలి. అన్నవి అతని అభిప్రాయాలు. ఆర్. ఎస్. ఎస్. శిక్షణ చిన్ననాటి నుంచి వున్న యితను క్రమశిక్షణకు విలువ జాస్తీగా యిస్తాడు. పత్రికలలో రాజకీయాలను క్షుణ్ణంగా చదువుతాడు. అటల్ బిహారీ వాజ్‌పేయీ అంటే యిష్టం. జైప్రకాశ్ ఉద్యమంమీద మక్కువగల వెంకయ్యనాయుడు, నేడు దేశంలో అవకాశవాదం, నియంతృత్వం రెండు ప్రధానమంత్రి ప్రోత్సహిస్తున్నదని అభిప్రాయ పడుతున్నాడు. ప్రణాళికలు వేయటంలో గల లోపాలు, అవకతవకలు అధిక ధరలకు మూలమనుకుంటున్నాడు.

కొండంత లక్ష్యాలకు గోరంత ఆత్మ స్థైర్యం, జలపాతమంత ఆవేశానికి మైదానదశ నందుకోడానికి అవసరమైన అధ్యయనం యీ యువ తరంలో ఉంటే రేపటిగురించి కొంత ఆశలు పెట్టుకోవచ్చు మనం.

కాఫీకూడా త్రాగను. పొగపీల్చను అన్నాడు, వెంకయ్య నాయుడు — యీ 'నిగ్రహం' కొనసాగి యీ నిండైన విగ్రహం గల పాతికేళ్ల కుర్రవానికి భవిష్యత్ శుభప్రదం కావాలని, సమాజానికి వినియోగపడాలని ఆశిస్తాను.

[వీరాజీ]

14

శ్రీధర్ ఇల్లు చేరుకున్న తక్షణమే, తాను శ్రీనివాస్‌ని చూసినట్టు, అతణ్ణి తప్పించుకుని, అతనితో తిరుగుతున్న విజయ అనే అమ్మాయితో మాట్లాడిన వైనమూ, ఆమె శ్రీనివాస్ కపట ప్రవర్తనని అర్థం చేసుకొని, అతనికి గుణపాఠం నేర్పి, సీత జీవితాన్ని చక్కదిద్దాలని వేసిన పథకం వివరాలూ, అన్నీ పూస గ్రుచ్చినట్టు చెప్పాడు అందరికీ. అందరి మొహాలూ వికసించాయి. సీత ఆనందానికి అంతులేకపోయింది. ఎప్పటికయినా, శ్రీనివాస్ తన భర్తే ! ఆ బంధం పవిత్రమైనది. అతణ్ణి యెప్పుడు చూస్తానా, యెప్పుడు కలుసుకుంటానా, అన్న ఆరాటం ఆమెలో యినుమడించింది. మనసులో యేవేవో మధురభావాలు మెదిలినయ్. బాబుని ఓసారి హృదయానికి హత్తుకుని, ముద్దుల వర్షం కురిపించింది.

''శ్రీనివాస్ నిన్ను చూడలేదుకదా ?'' ప్రశ్నించాడు, రామరాజు.

''లేదు నాన్నా ! అతను నన్ను చూడకుండా, నేనే జాగ్రత్త పడ్డాను.''

''అయితే, ఫరవాలేదు. నిన్ను చూస్తే, ఆ స్కాండల్ యీ నగరంసించే మాయం కావొచ్చు.''

''అందుకే, అతనితో మాట్లాడలేదు. అతని

చిగురించిన జీవితం

వెంట వున్న విజయ అనే అమ్మాయిని కలుసుకుని అంతా చెప్పాను... అదే మంచిదయ్యింది.''

''అంతా విధి నిర్ణయం. మన చేతుల్లో యేమీ లేదని, కేవలం విధిచేతిలో కీలుబొమ్మలమని, మరో సారి ఋజువయ్యింది.'' వేదాంతిలా అనేశాడు, రామరాజు ఓ నిట్టూర్పు విడుస్తూ. ఆ నిట్టూర్పులో ఒక విధమైన సంతృప్తి, సంతోషం, వున్నాయి.

''అమ్మాయి అదృష్టవంతురాలు...'' అంది యశోదమ్మ, సీత తల నిమురుతూ.

సీత మురిసిపోయింది. ఆమె మొహంలో కొత్త వెలుగు ప్రకాశించినట్టయ్యింది.

ఆ రోజు ఆ ఇంట్లో పండగే అనుకోవాలి.

* * *

కుమార్ విజయ అన్నయ్య. ఓ కంపెనీలో ఇంజనీరుగా పన్జేస్తున్నాడు. స్వతంత్రమైన అధునాతన భావాలుగల వ్యక్తి. అతను 'లత' అనే అమ్మాయిని మనసారా ప్రేమిస్తున్నాడు. ఆమె కూడా కుమార్‌ని ప్రాణప్రదంగా చూసుకుంటుంది. కుమార్‌కి ప్రేమంటే ఒక పవిత్రమైన భావం వుంది. ప్రేమ పేర, యెవరు అన్యాయంగా, అక్రమంగా ప్రవర్తించినా, సహించలేని వ్యక్తుల్లో అతనొకడు. అందుకనే, విజయ శ్రీనివాస్ కపట ప్రవర్తన గురించి చెప్పినపుడు, కోపంతో కంపించి పోయాడు.

''శ్రీనివాస్ క్షంతవ్యుడుకాడు చెల్లాయ్. అటువంటి వంచకుణ్ణి, కపట వ్యక్తిని మన గడప త్రొక్కనివ్వకూడదు. అతని మొహం చూడకూడదు.'' వుద్రేకంతో అన్నాడు, కుమార్.

విజయ తేలిగ్గా నవ్వింది.

''మంచివాడివే నన్నయ్యా ! మన గడప త్రొక్కనివ్వకపోతే, అతనికి పోయిందేమీ లేదు. కాని, మనం సాధించవల్సింది సాధించలేం.''

''అంటే...'' అదోలా చూస్తూ అన్నాడు, కుమార్.

''అతను నమ్మించి మోసంచేసిన యువతి బ్రతుకును చక్కదిద్దాలి. అతడామెని భార్యగా స్వీకరించేట్టు చెయ్యాలి. పాపం, ఆ యువతి పెళ్లికాకుండా బిడ్డను కని, యెలా గుండెనిబ్బరంతో జీవిస్తుందో, తల్చుకుంటేనే హృదయం ద్రవించి పోతోంది. ఆమె అన్నయ్య, ఆ పసికందును తన బిడ్డగా లోకానికి చాటిచెప్తూ, తన భార్య ప్రసవించి చనిపోయిందని చెల్లాయికోసం భార్యావియోగంతో పరితపిస్తున్న దురదృష్ట జీవిగా బ్రతుకుతూ, గొప్ప త్యాగం చేశాడు. నిజంగా అతను అనుభవిస్తున్న ఆవేదన అంతా యింతా కాదు.



ఈ చుక్కల వెంబడి కత్తిరించండి.

ఈ కూపన్ కత్తిరించండి. మీ పేరు, చిరునామా ఇంగ్లీషులో వ్రాసి కూపన్‌లో గల చిరునామాకు పంపండి. ఆపైన మీకు ప్రత్యేకమైన ఓ డిస్కౌంట్ వౌచర్ లభిస్తుంది. ఆ డిస్కౌంట్ వౌచరను మీ డీలర్ వద్దకు తీసుకువెళితే, అతను మీకు హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్‌ను మామూలు ఖరీదుకన్న రూ. 1.50 తక్కువకు ఇస్తారు.

ఈ ప్రత్యేకమైన తగ్గింపు సౌకర్యం కొద్ది కాలానికే పరిమితం. అందుకే త్వరపడండి.
నేడే మీ కూపన్ పోస్ట్ చేయండి.

COUPON


To
Halo Veil of Love Talc D.O. APW
C/o Colgate-Palmolive (India) Pvt. Ltd.
12-A Ritchie Street, Madras 600 002.

Dear Sirs,
I would like to have my Halo Veil of Love Talc discount voucher sent to:

Name ____________________
Address ____________________
____

HT.G.2 TL

చిగురించిన జీవితం



పోస్ట్‌మాన్ : అమ్మాయ్‌గారూ, మీ కథలన్నీ తిరిగొచ్చాయ్. మొయ్యలేక ఛస్తున్నా.

అందుకనే శ్రీనివాస్ పట్ల అసహ్యంతోపాటు, ఆవేశమూ కలిగింది. అతనికి గుణపాఠం నేర్పాలని, యీ ఆదివారం నా పుట్టినరోజు జరుపుకుంటు న్నాను.''

''నీ పుట్టినరోజు అప్పుడే యెక్కడొచ్చింది ? ఇంకా నాలుగు నెలల వ్యవధి వుందికదా ?'' వింతగా చెల్లాయికేసి చూస్తూ అన్నాడు, కుమార్.

''కేవలం వాళ్లని కలపడంకోసమే ఈ నాటక మాడుతున్నట్టు, వేరుగా చెప్పాలేవిఁటన్నయ్యా! ఆపాటి అర్థం చేసుకోలేవూ ?''

''ఐసీ ! అదా సంగతి ! అయితే, ఆరోజు యెవరెవరొస్తారేంటి ?''

''పరాయివాళ్ళెవ్వరూ రారు. నువ్వూ, నేను, లత, శ్రీనివాస్, శ్రీధర్, ఆయన చెల్లెలూను. అంతే! వీళ్ళమధ్యే నా నకిలీ పుట్టినరోజు జరుపు కుంటాను.'' నిండుగా నవ్వింది, విజయ.

చెల్లెలి పథకాన్ని అవగాహన చేసుకున్నాడు, కుమార్. ఆమె యేం చేసినా, ఆలోచించి, నేర్పుతో చేస్తుందని, అతనికి బాగా తెలుసు.

''అయితే, నేను చెయ్యాల్సిందేమైనా వుందా?''

''లేకేం అన్నయ్యా ! ఓ చిన్న పార్టీ యివ్వాలి కదా ! అందుకు సంబంధించిన యేర్పాట్లన్నీ నువ్వు చేసెయ్యాలి.''

''అలాగే! రియల్లీ, యిటీజ్ యాన్ ఆడ్వెంచర్...''

''ఔననుకో ! ఒక మంచిపని చేస్తున్నామన్న తృప్తి వుందన్నయ్యా !''

''నిజమే ! ఔనూ, యిన్ని యేర్పాట్లు చేస్తున్నావు... ఆ సమయానికి నాన్నగారుంటే, కొంప మునిగిపోదూ ?''

''ఆ విషయం ఆలోచించాను అన్నయ్యా ! అందుకనే అయిదు గంటల తరువాత యేర్పాటు చేశాను. నాలుగింటికే నాన్నగారు ఇంటినుండి వెళ్ళిపోతారుగా !''

''ఔనౌను. మర్చేపోయాను ... సరే, నేనలా వెళ్లొస్తాను...'' అంటూ బైటికి నిష్క్రమించాడు, కుమార్.

విజయ, తృప్తిగ నవ్వుకుంది.

15

ఆరోజు ఆదివారం. సాయంత్రం నాలుగూ నలభై అయిదు అయ్యింది. రంగనాథం నాలుగ్గంటలకే యింట్లోంచి వెళ్లిపోయాడు. కుమార్, విజయ అన్ని ఏర్పాట్లూ ముగించుకొని, తీరిగ్గా డ్రాయింగ్ రూమ్‌లో కూచున్నారు. శ్రీనివాస్ రాక కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకూ అంటే, అతణ్ణి నాలుగున్నరకే రమ్మని చెప్పింది విజయ. ఎవరో వస్తోన్న చప్పుడయ్యేసరికి, శ్రీనివాసే వొస్తున్నాడనుకుని, ఆసక్తితో లేచి నుంచున్నారిద్దరూ. తీరా, ఆ వచ్చిన వ్యక్తి 'లత' అయ్యేసరికి, నవ్వుకున్నారు.

''రా, లతా !'' అంటూ ఆహ్వానించింది, విజయ. కుమార్ మాత్రం, అందంగా ముస్తాబై వచ్చిన లతకేసి తదేకంగా చూస్తూ, చిరునవ్వు నవ్వేడు.

''రియల్లీ, యివ్వాళ నువ్వు అప్సరసలా అగుపిస్తున్నావు లతా !'' వుండబట్టలేక అన్నాడు కుమార్.

లత, సిగ్గుపడిపోయింది.

''అబ్బ ! అప్పుడే పొగడ్తలు ప్రారంభించావు కుమార్. ఐడోంట్ లైకిట్.'' అంది మొహం దించుకుని, మందహాసంతో.

''తాను వలచింది రంభ అని వూరికనే అన్నారా పెద్దలు ? ఈ మగాళ్లంతా, అంతేలే లతా ! పొగడ్తలతోనే పడతుల్ని మైమరపించి, తమ పిడికిట్లోకి తీసుకుంటారు ... డ్రాప్ ది మేటర్...'' నవ్వుతూ అనేసి ప్రస్తావన్ని కట్ చేసింది, విజయ.

కుమార్, లతకేసి అలా చూస్తూనేవున్నాడు.

''శ్రీనివాస్ యింకా రాలేదా ?'' అడిగింది,లత.

కుమార్ విస్తుపోతూ, లతవేపు చూశాడు.

''అంటే, చెల్లాయి యీ పథకమంతా నీతో చెప్పేసిందన్నమాట ?''

''అన్నమాటేవిఁటి ? వున్నమాటే ! అంతా చెప్పింది. అందుకేగా, వట్టి చేతుల్తో వచ్చాను?'' చిలిపిగా చూస్తూ అంది, లత.

''అయితే, యీ యింట్లో అప్పుడే ఓ స్థానాన్ని సంపాదించుకున్నావన్నమాట...''

''తప్పేముందన్నయ్యా ! నీ హృదయంలో స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి, ఈ యింట్లో స్థానం సంపాదించుకోకుండా వుంటుందా ? లత దగ్గర నేనేమీ దాయను. తెలుసా ?'' చిరునవ్వుతో అంది, విజయ.

''మైగాడ్ ! అయితే, నేను జాగ్రత్తగా వుండాల్సిందే !'' నవ్వేశాడు, కుమార్.

విజయ, లత కూడా నవ్వుకున్నారు.

ఆటోరిక్షా ఇంటిముందాగిన శబ్దం వినవచ్చింది.

''కొంపదీసి, శ్రీధర్ వాళ్ల చెల్లెల్ని తీసుకుని వచ్చేశాడా ఏవిఁటి ?'' మెల్లగా గొణుక్కుంది కంగారుపడుతూ. శ్రీనివాస్ వచ్చిన తరువాతనే వాళ్ళు రావడం మంచిదని ఆమె వుద్దేశం. అప్పుడే నాటకం రక్తి కడుతుందనుకుంది. ఆమె దృష్టి ద్వారంకేసి కేంద్రీకరించి వుంది.

వచ్చినవాడు శ్రీనివాస్ ! బిస్కెట్ కలర్ సూటు, ఎర్రని 'టై'లో మనిషి ఎంతో అందంగా, హుందాగా అగుపిస్తున్నాడు. అయితే, ఆరోజు అతని అందం, హుందాతనం విజయకి జుగుప్స కలిగించాయంటే, ఆశ్చర్యంలేదు. అతని చేతుల్లో రంగు రంగుల పూలతో కట్టిన ఓ అందమైన బుకే, మరో ప్రెజెంటేషన్ పేకెట్టూ వున్నాయి.

''హల్లో...'' అన్నాడు వస్తూనే శ్రీనివాస్, చిన్న మందహాసంతో.

''సుస్వాగతం శ్రీనివాస్...'' అంటూ మందహాసంతోనే ఆహ్వానించింది, విజయ.

కుమార్, శ్రీనివాస్‌తో చెయ్యికలిపాడు. ''నీకోసమే ఎదురుచూస్తున్నాం, శ్రీనివాస్...'' అన్నాడు, కుమార్.

''ఈ బుకే కట్టించడంలో కాస్త ఆలస్యమయ్యిందంతే ! మరేం అనుకోవద్దు. ఔనూ, యింకెవ్వరూ రాలేదేవిఁటి ?'' అంటూ చుట్టూ ఓసారి కలయజూసి, ''బర్త్‌డే కేక్, వగైరా వగైరా ఏర్పాట్లేవీ జరిగినట్టు లేదే ! ఏవిఁటి విశేషం ?'' అన్నాడు గుక్కతిప్పుకోకుండా.

''ఏర్పాటులన్నీ రెడీయే శ్రీనివాస్. ఎక్కువ మందిని ఆహ్వానించలేదులే. కొద్దిమంది రావల్సి వుంది...మా నాన్నగారుకూడా రావాలి.'' తడుముకోకుండా అంది విజయ.

విజయ, చేతి వాచీని చూసుకుంది. అయిదు గంటలు కావడానికి, యింకా అయిదు నిమిషాల వ్యవధి వుంది. వాళ్ళు వచ్చేస్తూ వుంటారు ... అనుకుంది మనసులో.


శ్రీనివాస్, విజయ మొహంలోకి పరిశీలనగా చూశాడు. ఆమె ఆరోజు వుత్సాహకరంగా మునుపటిలా డాషింగ్‌గా ఎందుకు లేదో, అతని వూహకి అందలేదు.

''ఔనూ, నీ పుట్టినరోజు పండగనాడు నువ్విలా ఉదాసీనంగా అగుపిస్తున్నావేవిఁటి విజయా? ఎప్పుడూ నీలో వుండే హుషారు, వుత్సాహం, నీలో యీరోజు కరువయినట్టుంది...'' సందేహాస్పదంగా అన్నాడు.

కృత్రిమమైన ఓ నవ్వుని తెచ్చిపెట్టుకుంది, విజయ.

''అదేవిఁటి శ్రీనివాస్ అలా అంటావు ? నేను వుత్సాహంగానే వున్నానే ! కావాలంటే, మా అన్నయ్యనీ, లతనీ అడుగు...'' అంటూ, తనని తాను సమర్థించుకుంది.

అప్పుడే బైట ఆటోరిక్షా ఆగిన చప్పుడయ్యింది. ఎందుకో విజయకి ఆరాటం అధికమయ్యింది. మామూలుకంటె అధిక వేగంతో, గుండెలు కొట్టుకుంటున్నట్టు అనుభూతి పొందింది. మనసులో ఓసారి భగవంతుని ప్రార్థించుకుంది, తన యీ ప్రయత్నాన్ని విజయవంతం చెయ్యమని. [ఇంకా వుంది]



ఆలోచనలే అభివృద్ధికి బంగారు సంకెళ్ళు, ఆదర్శాలే మనుషులకు వీడని-సంకెళ్ళు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
కె. రాఘవ
కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
రాజశ్రీ
రమేష్‌నాయుడు మధుసూదన్ బాలు సి.హెచ్.ఇ.ప్రసాద్‌రావు
తారకరామ నవభారత్ శ్రీతారకరామ

వారఫలం

28-2-1975 శుక్రవారంమొదలు
6-3-1975 గురువారం వరకు

మేషం :— ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

వృషభం :— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు అందగలదు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగు తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. ఎవరితోను వాద ప్రతివాదాలు తగవు.

మిధునం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. మీ అంచనాలు తారుమారు కాగలవు. స్త్రీలకు— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు— బంధు మిత్రులను కల్సుకొంటారు. విలాసవస్తువులు కొంటారు.

కన్య :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

తుల :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. రావలసినడబ్బు అందు తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

వృశ్చికం :— వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. మీ తాలూకు వస్తువులుపోవచ్చును. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం మధ్యలో వ్యతిరేకత యేర్పడు తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో అనవసరమైన శ్రమ కలుగు తుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం :— మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా వుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.


కుంభం :— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మీనం :— ఆందోళన కలుగు తుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆలోచనలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

— మహేష్



మొన్న తవరి సన్మానానికి చాల ఖర్చు అయింది! అదయినా గిట్టుబాటు అయేలా చూడండి!



పులిచంపిన లేడి నెత్తురు

పి. విజయలక్ష్మి

'దీనికంతటికీ నువ్వే కారణం.' అని నిష్ఠూరించాడు భర్త. మౌనంగా భరించింది పార్వతి. ఎవరేమన్నా భరించటం అలవాటయింది ఆమెకి ఈమధ్య.

కృష్ణ ఆమెకి ఒక్కగానొక్క కొడుకు. క్రితంరాత్రి బాగా ప్రొద్దుపోయి ఇల్లు చేరాడు కృష్ణ. అప్పుడు జోరున వర్షం పడుతూవుంది. ఇంట్లో అందరూ గాఢ నిద్రలో వున్నారు. పార్వతికి ఎంతగా ప్రయత్నించినా నిద్ర రాలేదు. మనసంతా కొడుకుని గురించిన ఆలోచనలతో నిండిపోయింది. నిద్ర లేమికి కళ్లు మంటలు పెడుతూ వున్నాయే గాని రెప్పలు మూతలు పడనేలేదు. నిద్ర పోదామని ప్రయత్నించినా నిద్ర రాలేదు.

అప్పుడు తలుపుతట్టి పిలిచాడు కృష్ణ. 'అమ్మా. అమ్మా.' అన్న ఆ పిలుపు విని చెంగున లేచి వెళ్లి తలుపు తీసింది పార్వతి. నిలువెల్లా తడిసిపోయి గజ గజ వణుకుతూ వున్నాడు కృష్ణ. తలంతా తడిసి జుట్టు నీరు ఓడుతూ వుంది. బట్టలు ఒంటికి అతుక్కుపోయి వున్నాయి.

'రా బాబూ. అయ్యో! అలా తడిసి పోయావేంరా?' అంటు గబగబ లోపలికి తీసుకుపోయి కొంగుతో తల తుడిచింది. కృష్ణ బట్టలు మార్చుకొనే సమయంలో కోడల్ని నిద్రలేపి 'అబ్బాయి వచ్చాడు' అని చెప్పింది, కళ్లు ఇంత చేసుకొని ఆనందంగా. అయితే ఏమిటన్నట్టు విసుగ్గా చూసి మరల నిద్రలోకి జారుకుంది కోడలు; నిర్లక్ష్యంగా.

కోడలు వట్టి పెడసరం మనిషి. గయ్ గయ్ మంటుంది పూర్కే. మొగవాడ్ని ఎలా ఆకట్టుకోవాలో తెలీదు. అది చూసి మరింత రెచ్చిపోతాడు కృష్ణ. ఇద్దరికీ ఏరోజూ పడదు. పోట్లాడుకొంటారు. సర్ది చెప్పపోతే విన్పించుకోరు, ఎవరూ. ఇదంతా చూసి ముసలాయన రుసరుసలాడుతాడు. 'ఇందులో కాదన్నేది ఏముంటుంది? తప్పేది ఏమిటి వుంది?' — అంటే కయ్‌మంటాడు 'ఖర్మ. ఖర్మ' అని గ్రుడ్లురిమి చూస్తాడు. నిందిస్తాడు. పార్వతినే పట్టుకొని అంటాడు ఏదైనా.

పొయ్యి వెలిగించి నెయ్యి కరగపెట్టేసరికి 'అన్నం పెట్టు అమ్మా. ఆకలి వేస్తోంది.' అంటూ వచ్చి పీట వాల్చుకొని కూర్చున్నాడు కృష్ణ.

'అయ్యో! నాతండ్రీ. ఎంత ఆకలిగా వున్నావోగదా.' అంటు కంచం పెట్టి వడ్డించింది. అంతవరకు పీటమీద కూర్చుని కొడుకు తన మొహంలోకే చూస్తూ వున్నట్టు గమనించలేదు పార్వతి.

'బాబూ తిను' అంది తల వంచుకొని వడ్డిస్తూనే, నిద్ర మొహంతోనే.

'అమ్మా!'

'ఏరా?! తిను నాయనా. ఆకలన్నావు గదా?'

'ఇంట్లో అందరూ తిన్నారు గదా, అమ్మా?'

'ఆ. అయినయి.'

'నీ కోడలు.'

'పసిపిల్ల. నీ కోసం కనిపెట్టుకొని వుంటానంటె వద్దని కోప్పడి నేనె తినమన్నాను.'

నవ్వుకున్నాడు కృష్ణ.

'మరి నువ్వో, అమ్మా?'

అనుకోని ప్రశ్నకి నిరుత్తర అయింది, పార్వతి.

'నాకుతెలుసు అమ్మా, ఎవరికిపట్టినా పట్టకపోయినా నా గురించి నీవు మాత్రం భోజనం మాని కనిపెట్టుకొని ఉంటావు. అమ్మా.'

'పోన్లేరా. ఆకలి అన్నావు. ముందుతిను, నాయనా.'

'తిననమ్మా.' దృఢంగా అన్నాడు. కృష్ణ కూర్చునే.

'అదేమిరా?!'


'నువ్వుకూడా పెట్టుకో. ఇద్దరం తిందాము, కలిసే.'

'నేను తరువాత తింటాలేరా.'

'ఊహూ.' అని బలవంతంచేసి కూర్చోపెట్టాడు. ఇద్దరూ కలిసి తింటూ కష్టసుఖాలు వెళ్ళపోసుకొన్నారు.

'ఒక్కమాట చెపుతాను. కోపగించుకోవుగా బాబూ?' అంది పార్వతి.

మీకోసం మా విమాన సర్వీసులన్నీ తిరిగి ప్రారంభించబడ్డాయి!



యూరోప్


యూరోప్‌కు వారానికి 11 సర్వీసులు

మా '747' విమానాలు మళ్ళీ లండన్‌కు వారానికి 8 సార్లు, ఫ్రాంక్‌ఫర్ట్‌కు 4 సార్లు, రోమ్, పారిస్‌లలో ఒక్కొక్క చోటుకూ 5 సార్లు, జెనీవాకు ఒకసారి పయనిస్తున్నాయి. అంతేకాదు, మా '707' విమానాలు మళ్ళీ వారానికి రెండు సార్లు మాస్కోకు ఒక్కొక్కసారి జెనీవా, లండన్‌లకు పయనిస్తున్నాయి.

న్యూయార్క్

న్యూయార్క్‌కు వారానికి 7 సర్వీసులు

మా '747' విమానాలు రోజుకు ఒకసారి, వారంలో ప్రతిరోజూ, మధ్య ప్రాచ్యదేశాలు మరియు యూరోప్ గుండా పయనిస్తున్నాయి. మా ఎక్స్‌కర్షన్ టికెట్టు ఖరీదుపైన మీరు పయనిస్తుంటే, రాకపోకలకు మీకు ఒకసారి వెళ్ళేందుకయ్యే ఖరీదు కన్నా తక్కువే పడుతుంది.



మధ్యప్రాచ్యదేశాలు

మధ్యప్రాచ్య దేశాలకు వారానికి 18 సర్వీసులు

కువెయిట్, బీరూట్‌లలో ఒక్కొక్క చోటుకు 5 సర్వీసులు. దుబాయ్, బెహరెయిన్‌లలో ఒక్కొక్కచోటుకు 3 సర్వీసులు. అబూధాబి, ధహరాన్, టెహరాన్‌లలో ఒక్కొక్కచోటుకు 2 సర్వీసులు. అంతేగాక ఏడెన్, మస్కత్, దోహా, కైరోలలో ఒక్కొక్కచోటుకు వారానికి ఒక సర్వీస్ ఉన్నాయి.

అంతేగాకుండా, ప్రతివారం

తూర్పు ఆఫ్రికాకు
3 సర్వీసులు

దక్షిణ పూర్వ ఆశియాకు
10 సర్వీసులు

జపాన్‌కు
6 సర్వీసులు

మోరిషస్‌కు
2 సర్వీసులు

ఆస్ట్రేలియాకు
2 సర్వీసులు

ఎయిర్-ఇండియా

'ఊహు. చెప్పమ్మా. కోపమెందుకు ?'

'నువ్వు ఇలా ఇల్లుపట్టకుండా తిరగటం ఏం బాగాలేదురా. నిన్ను నమ్మి కట్టుకున్న ఇల్లాలుంది. మా సంగతి అలావుంచితే, నువ్వు కోడలి కష్టసుఖాల్ను గురించయినా ఆలోచించాలి.'

'ఇప్పుడు దానికి ఏం తక్కువైందమ్మా?' నవ్వాడు.

'ప్రతి ఆడదీ భర్తనే నమ్ముకుంటుంది. భర్తనుంచి లాలనా పాలనా కోరుకుంటుంది. అది లభించనిరోజు మనసు విరుగుతుంది. అపుడు సంసారం నరకమౌతుంది. అది ఎవరికీ మంచిది కాదు. ఎవరూ ఆ పరిస్థితిని కోరుకోరు.'

'నేను మాత్రం ఏం చెయ్యనమ్మా. నేను దగ్గరకి వెళితేనే తను చిరుబురు లాడుతుంది. నాపొడే గిట్టదు, దానికి.'

'అందుకు కారణం వుంది నాయనా. నువ్వు ఇల్లు పట్టకుండా ఇష్టంవచ్చినట్టు తిరిగి డబ్బు నాశనం చేస్తున్నావని తనబాధ. అంతేగాని కోడలు మంచిపిల్లేరా.'

'పోనీలే అమ్మా. నేను దుర్మార్గుడ్నీ, చెడ్డవాడ్నీ అనేగా నీ కోడలి ఆరోపణ? తనే మంచిది. నేనే చెడ్డవాడ్ని. అని తను అనుకుంటే అనుకోనీ. ఇందులో పోయిందేముంది?'

'అదిగాదు బాబూ. నీ గురించి మీ నాన్న కూడ బాధపడుతున్నారు. అది గమనించాలి గదా.'

'ఏనాడూ ఆయన నేనంటేనే రుసరుస లాడ్తాడు. కాదు కూడదని మెడలువిరిచి పెళ్ళి చేసాడు. సుఖం లేదు. శాంతి లేదు. నేను ఇట్లాకూడా బ్రతకటం ఆయనకిష్టం లేదా అమ్మా ?'

పార్వతి ఏడ్చింది.

'బాబూ ! అటువంటి మాటలు అనవద్దు. నీ సుఖమే మేము కోరుకొనేది.' అంది.

మజ్జిగ అన్నం కలుపుకుంటూ కృష్ణ అన్నాడు. 'నువ్వు ఏడ్వకమ్మా. నేను చూడలేను. కానీ. అయ్యేదేదో అవుతుంది. కాదని మనం చేయగలిగింది లేదు. నేను అసలు చెడ్డవాడ్నే కాదమ్మా. నన్ను మీరు అందరూ కలిసే చెడ్డవాడ్ని చేశారు.' గద్గదికంగా అన్నాడు కృష్ణ.

'నువ్వు ఎన్నటికీ చెడ్డవాడివి కాదురా.' అంది పార్వతి నిశ్చయంగా : మొదలెట్టిన విషయం తేలకుండానే భోజనాలు ముగిసాయి.

పులిచంపిన లేడినెత్తురు

ఎప్పుడూ అంతే. అర్ధాంతరంగానే సంభాషణ ముగుస్తుంది.

చెయ్యి తుడ్చుకొంటూ కృష్ణ గారాలు పోయాడు, పార్వతిదగ్గర పసివాడివలె.

'అమ్మా. అమ్మా. డబ్బుకావాలే.'

'డబ్బా ! ఎంతరా ?'

'ఐదువందలు'

'అంత మొత్తమే ఎందుకుబాబూ ?'

కృష్ణ నసిగాడు. 'స్నేహితుడొకడు ప్రాణంమీదికి వచ్చి అడిగాడు. అతని భార్యకి



జబ్బుచేసి ప్రాణాపాయ స్థితిలో వుంది. పాపం అతను చాలా దయనీయమయిన స్థితిలో వచ్చి అడిగితే సరేనన్నాను. మాటదక్కించాలి అమ్మా'

'సర్లె చూద్దాంలె'

'అలాకాదు ఇపుడె ఇవ్వాలి మరి' బలవంతం చేశాడు.

ఇనప్పెట్టె తాళంతీసి డబ్బుచేతిలో పెడూ అంది 'రేపట్నుంచి నువ్వు ఇంటిపట్టునే వుండాలి మరి. మంచి కొడుకువి, మంచి భర్తవి అన్పించుకోవాలి.

'అలాగేలేవే'

వంటగదిలో అన్నీ సర్దుకొని పార్వతి నడుం వాల్చేసరికి, గదిలో కొడుకు కోడలు అర్ధరాత్రి వాదులాడుకొంటున్నారు. ఆకేకలికి పిల్లాడు లేచి ఏడ్వసాగాడు. అది గమనించకనే వాళ్ళు కేకలు వేసుకోవటంలో పడిపోయారు. ముందు వెనుకలు లేవు, మంచి చెడు లేదు. పిల్లచేష్టలు. వాళ్ల అరుపులకి ముసలాయన లేచి, చిరాగ్గా "వీడు ఇంటికేడ్చినట్లుందే. రాగానే రాద్ధాంతమా? ఛీ ఛీ వెధవ బ్రతుకు" అని చీదరించుకొన్నాడు. పిల్లవాడ్ని సముదాయిస్తూ వుండిపోయింది పార్వతి. ఆమె మౌనం ముసలాయన్ని రెచ్చగొట్టింది.

'ఇదిగో నిన్నే. నీకు బుద్ధుందా?' అని గర్జించాడు, పార్వతిని వుద్దేశించి. నిలువుగ్రుడ్లు వేసుకొని చూసింది పార్వతి.

'వాడు ఈ రాత్రివేళవచ్చి పిలిస్తే తలుపెందుకు తీశావని అడుగుతున్నాను'— అని రెట్టించాడు ముసలాయన.

'సర్లెండి పడుకోండి'— అంది పార్వతి.

'నీమొహం పడుకోవాలి. ఛీ ఛీ ఏళ్లురాగానే సరా ? అటువంటి వాడ్ని కన్నందుకు నువ్వు సిగ్గుపడాలే.'

'సరేలెండి'

'సరేనంటే కాదు. నలుగురు మొ... వ్వుస్తున్నారు. వాడు అసలు మనిషేనా అని. వాడు గొడ్డుకన్నా అన్యాయం అయిపోయాడు గదే. ఎందుకు నీ బతుకు వాడిబ్రతుకు ? నలుగుర్లో పలచన. అల్లరి. ఛీ.'

'వూర్కోండి'

'నేనన్నది సబబుకాదంటావా ? కాదంటే నన్ను చెప్పుచ్చుకుకొట్టు పడతాను' అరిచాడు, ముసలాయన. 'కాదని నేను ఎప్పుడన్నాను? మీరు చెప్పింది సబబే' గుండెల్లోని బాధని అణుచుకొంటూ అంది, పార్వతి.

'మరి ఏంచెపుతావు ?' రెట్టించాడు.

'రేపు చెపుతాగాని, పడుకోండి అసలే మీ ఆరోగ్యం మంచిదిగాదు. నాతప్పుని ఒప్పుకుంటున్నాగా పడుకోండి' అంది.

గొణుగుతూ పడుకొన్నాడు ఆయన.

అప్పటికి గుద్దులు, ఏడ్పులు, మొత్తుకోళ్ళు అయి గదిలో సందడి కూడా సద్దుమణిగింది. రోజూ ఇది మామూలె. అందుకె ఇరుగు పొరుగుపట్టించుకోరు. నిద చెడగ ఎందుకని.

తెల్లవారుతూనే, తెల్లబట్టలు వేసుకుని

నల్లబూటు తొడుక్కొని జేబులో డబ్బు పెట్టుకొని ప్రయాణమయ్యాడు, కృష్ణ.

'మరలి ఎక్కడికిరా?' అంది, వాకిట్లో ఎదురయి పార్వతి.

'చెప్పాగా అమ్మా. స్నేహితుడికి డబ్బు ఇచ్చివస్తాను' అన్నాడు నమ్మకంగా.

'సర్లే. త్వరగా వచ్చెయ్యి' అంది. కృష్ణ వెళ్లేక కోడలు యుద్ధం పార్వతితో పెట్టుకొంది. రెండు చేతులు కలవకపోయినా తప్పెటలు మోగించింది, గాలిలో. పార్వతి మౌనంగా వున్నకొద్దీ రెచ్చిపోయింది; కోడలు.

అది విన్న ముసలాయన చిరాకుపడి 'ఏమిటి గొడవ?'అని అడిగాడు. కోడలు చెప్పింది, వున్నదానికి మరింత అనుకున్నదాన్ని కలిపి.

'నిజమేనా?'అని అడిగాడు, రౌద్రంగా. అసలే చిరాకు మీదున్నాడు.

'అవును. బిడ్డ. కష్టం వచ్చిందని అడిగాడు. ఇచ్చాను'అంది పార్వతి. 'ఏట్లా అయితే కన్నావు బిడ్డని. బిడ్డలు ఎవరికిలేరు? నేను చెపుతున్నాను. విను నువ్వు. ఇదుగో. ఇట్లాగే చెడగొట్టటం. అందుకే నేను మొత్తుకొనేది' అన్నాడు. కంటతడి పెట్టింది పార్వతి.

'వాడు పూర్తిగా చెడిపోయాడు. నువ్వే చెడగొట్టావు. ముమ్మాటికీ నువ్వే. దానికంత

పులివంపిన లేడినెత్తురు

టికీ నువ్వేకారణం' అని రంకెలు వేసాడు 'తాళాలు నీ చేతిలో పెట్టటం అసలు నాదే తప్పు. తీరిగ్గా కర్చు పెట్టుకు పోతే కొండలు కరుగుతాయి. ఏ కర్చుకయినా అర్థం పర్థం వుండాలి. నీకు మతిలేదు. వాడు వచ్చి, అడగటం తడవు తీసి ఇస్తావు'అని ఇనుపపెట్టె తాళాలు వూడలాక్కుని కోడలికి ఇచ్చాడు, ముసలాయన, ఆ కోపంలో.

కోడలు సంతోషపడింది. మొహం కళకళలాడింది. ఏ నాడు లేనిది ఆరోజు తనే పూనుకొని ఇంటిపనుల్లో సాయం చేసింది పార్వతికి.

అంతా తనే అన్నట్లు ఇల్లంతా కలియ తిరిగింది. కొడుకుని ఎత్తుకొని పదేపదే ముద్దులు పెట్టుకొంది.

పార్వతి ఆ సాయంత్రం దొడ్లో దానిమ్మ చెట్టుదగ్గరుండగా దగ్గరకివచ్చి అడిగాడు ముసలాయన.

'కోపం వచ్చిందా? నిన్నే?'

'ఎందుకు?' అంది పార్వతి నిర్లిప్తంగా.

'అదే. తాళాలు లాక్కొని కోడలికిచ్చానని'

'ఇస్తే ఏమయిందిప్పుడు?'అంది. అతను ఆశ్చర్యపడ్డాడు.

'నువ్వు వట్టి పిచ్చి మొద్దువి. నాకు కోపం తెప్పిస్తావు మరి! తర్వాత అంత కోపమూ నీ అమాయికత్వం ముందు కరిగి నీరవుతుంది. అసలు అదిగాదు. వాడుపూర్తిగా చెడిపోయాడు. లేని చెడ్డ అలవాటు లేదు. పట్నంలో వీడు వేసే వేషాలన్నీ నాకు తెలుస్తునే వున్నాయి. వాడు చెడిపోగూడదనే గదా నా ప్రయత్నం. అందుకే తాళాలుకోడలు పిల్లకి ఇస్తే, ఆరకంగానయినా దారిలోకి వస్తాడేమోనని...'


'నా బిడ్డ అటువంటివాడు కాదు. మీరు కానివాళ్ల మాటలు నమ్ముతున్నారు' అంది, పార్వతి.

'అదేం గాదు. వాడు పూర్తిగా చెడిపోయాడు. నువ్వే గుడ్డిగా వాడి అబద్ధపు మాటలు నమ్ముతున్నావు నా మాట నమ్ము. వాడు ఇక బాగుపడి బట్ట కడతాడా అని!'

'పోన్లెండి.'

'ఎందుకు పోనివ్వాలి? వాడ్ని బాగుచెయ్యాల్సిన బాధ్యత మనకి లేదా? కనీసం ఆ ప్రయత్నమయినా చెయ్యాలి గదా. ఎన్ని అబద్ధాలు నేర్చాడు. నిలకడలేదు. ప్చ్.'

పార్వతి కన్నీరు పెట్టుకొంది. అది చూసి అతను చివ్వున లేచాడు.



'ఎందుకు కన్నీరు? ఒక్కగానొక్క కొడుకని గారంచేసి నువ్వే వాడ్ని చెడగొట్టావు. ఇప్పుడు ఏడ్చి మొత్తుకొని ఏం లాభం?' అన్నాడు. పార్వతి రోషాన్ని తొక్కిపట్టి అంది.

'అది కాదు ఇష్టంలేని పెళ్లిచేసి మీరే వాడ్ని పిచ్చివాడ్ని చేసారు' అంది పార్వతి ఆవేశంగా. ముసలాయన తెల్లబోయాడు. కాసేపటికి తెప్పరిల్లి.

'సరే. అయిపోయింది. అయిపోయింది గనుక సర్దుకు పోవాలిగాని పాడయి పోవటమే పరిష్కారమా? వెనకాల ఆ'నలుసా'కడు ఎదిగి వస్తువుండె కనీసం నీ కొడుకు వాడ్ని గురించయినా బుద్ధి తెచ్చుకోవాలా? వద్దా?' అన్నాడు.

పార్వతి మౌనంగా వుండిపోయింది. 'చదువు లేదు. పోనీ పనీ పాటా అంటే అదీ లేదు. ఇష్టానుసారం ఆడింది ఆటగా పాడిందిపాటగా వాడి వేషాలు సాగనిచ్చి నువ్వే వాడ్ని చెడగొట్టావు. అసలు దీనంతటికీ నువ్వే కారణం' అన్నాడు. అని, రుసరుసలాడుతూ బయటికి వెళ్లిపోయాడు.

ఆ వెళ్లటం వెళ్లటం మూడోనాడు రాత్రికిగాని జేబుకాళీ అయినాక గాని దిగలేదు కృష్ణ. అన్నాళ్లూ కళ్లు కాయలు కాసేట్టు చూసింది పార్వతి. అడిగితే కన్నమనసు కాదన లేదు. ఎప్పటి కప్పుడు ఇంతే. మాయ మాటలు చెపుతాడు. గుండెల్లో జాలి పుట్టిస్తాడు. కొడుకు కొడుకు అని కొడుకు కోసం తపించి నందుకు అందరూ పార్వతినే అంటారు. పోనీ, అంటేఏం?

'అమ్మా! అమ్మా!' అర్ధరాత్రివేళ ఆ పిలుపు విని తలుపు తీయటాన్కి వెళ్లింది పార్వతి. అప్పటికే కోడలు లేచి వెళ్లి తలుపు తీసింది; మొగుడికి మంచి పరిణామమే. ఎవరయినా కావాలనుకొనేదే,

కాని—మాటలు పేలేయి. చిటపట మన్నాయి. బాణాల్లా గుండెలలో సూటిగా దిగినయి. రుసరుసలాడుతు గదిలోకి వెళ్లింది కోడలు.

'అమ్మా' అంటు వచ్చేడు కృష్ణ.

'ఏం బాబూ?'

'అన్నం పెట్టమ్మా. ఆకలిగావుంది.'

'ఇన్నాళ్లకి ఆకలి గుర్తు వచ్చిందా, తండ్రీ?' నీర్సంగా అంది.

'అవునమ్మా. ఆకలి గుర్తు వచ్చింది. వెంటనే అమ్మా గుర్తుకి వచ్చింది. అందుకే వచ్చేసానమ్మా, ఇంటికి. నన్ను క్షమించమ్మా'

'అన్నం మెత్తబడింది బాబూ; కూరమాడి పోయింది, నా మనసుకి మల్లేనే, బాబూ. అవే పెట్టనా' గాద్గదికంగా అంది. మమత శోకపు వెల్లువే అయింది. కృష్ణ ఏడ్చాడు. 'అంత మాట అనకమ్మా ఏదో ఒకటి నీ చేత్తో పెట్టమ్మా. అదే నాకు అమృతం.' అన్నాడు కళ్లు తుడుచ్చుకొని.

పార్వతి కన్నీరు తుడుచుకొని అన్నం పెట్టింది. తనూ పెట్టుకొంది. అన్నంతింటూ మరల పాతపాటే పాడేడు. జాలినిపుటించేడు. ఏడ్చు ఏడ్చేడు. అన్నీ తెలిసి మరల మమత యొక్క మాయలో పడింది పార్వతి.

'అమ్మా, ఇప్పుడు డబ్బుకట్టకపోతే నన్ను జైల్లో పెడతా'రే' అన్నాడు కొడుకు. 'ఎలాగోలాగు నన్ను రక్షించుకోమ్మా.'

'నేనేంచెయ్యను? ఇప్పుడు నా చేతిలో ఏంలేదురా బాబు! తాళాలు లేవురా.'

'అమ్మా. ఎట్లాగే? నేను చెడిపోయిన వాడ్నే. అబద్ధాల కోరునే. ఐనా, నీ కొడుకుని కాకపోతానా?'

'నన్నేంచెయ్య మంటావురా?' అంటు ఏడ్చింది పార్వతి.

'సర్లె.' అంటు లేచిపోయాడు, అన్నం దగ్గర్నుంచి కృష్ణ.

'ఆ మర్నాడు తెల్లవారేటప్పటికే కృష్ణ వెళ్లిపోయాడు. పార్వతి నిద్రలేచి మెడ తేలికగా అన్పించి తడిమి చూసుకొంది. అక్కడ వుండవల్సిన 'నానుతాడు' గొల్సు లేదు! పదినవర్సులు బంగారం. పోన్లె అనుకుని పనుల్లో పడింది. కాని ఆ మధ్యాన్నాని కల్లా కోడలు కనిపెట్టేసి ముసలాయనకి వూదింది.

ముసలాయన నిగ్గదీసాడు. దోషిగా నిలబెట్టాడు పార్వతిని. 'నీ మెళ్లోది ఏమయింది?' అని అడిగాడు.

'నేనే ఇచ్చాను' అంది.

'ఎందుకిచ్చావు? ఎవర్నడిగి ఇచ్చావు?' అన్నాడు, కోపంగా. గంతులు వేసాడు. కోడలు ముసిముసిగా నవ్వింది. పార్వతికి జవాబు తట్టలేదు. ఏదోఒకటి చెప్పింది

'ఇచ్చాను. కొడుకు కావాలని అడిగితే ఇచ్చాను. ఏం?' అంది పౌరుషంగా.

చంపి పేలింది. ముసలాయన చేతి అయిదు వేళ్ళూ ముద్ర పడి గబ గబ పొంగుకొచ్చాయి. విసురుగా బయటికి వెళ్లిన ముసలాయన

సాయంత్రానికి గాని ఇల్లు చేరలేదు. రాగానే దగ్గరకి వచ్చి కొబ్బరినూనె తీసుకొచ్చి పొంగిన చంపకి రాశాడు. 'పార్వతీ నన్ను క్షమించు. నేను రాక్షసుడ్ని' అన్నాడు.

'పోన్లెండి మర్చిపోండి' అంది క్షమించి.

'కాదు. కాదు. నేను మొరటువాడ్ని, మాయ మాంత్రికుడ్ని, నా పోలికలే నా కొడుక్కి వచ్చాయి. చేసుకున్నందుకు నేను, కన్నందుకు వాడు నిన్ను చంపుకు తింటున్నాము. మమ్మల్ని ఏంచేసినా పాపం లేదు పార్వతీ!' అంటూ కంటతడి పెట్టాడు. ఆ కళ్లు తుడిచి, ముసలాయన్ని అనునయించి తనలోనే పార్వతి నవ్వుకుంది.

'సర్లెండి వూర్కోండి. ఏం మాటలవి?' అని మందలించింది.

శ్రావణ శుక్రవారం పేరంటానికి వెళ్లింది పార్వతి. తిరిగివచ్చేసరికి ఇల్లు గందరగోళంగా వుంది. దద్దాయాగంగా వుంది.

ముసలాయన కర్రపుచ్చుకొని కోపంతో రంకెలు వేస్తున్నాడు. కోడలు నానా గగ్గోలుగా అరుస్తూవుంది. నలుగురూచేరి వింత చూస్తున్నారు.

పులిచంపిన లేడినెత్తురు

అంతలో –

మాసిన బట్టలతో – పెరిగిన గడ్డంతో, లోతుకుపోయిన కళ్లతో, ఆ కళ్లలోని ఎరుపుదనంతో పిశాచంవలె వున్న ఒక మనిషి గడ్డపలుగు ఒకటి తీసుకువచ్చి,ఇనప్పెట్టి బద్దలు కొట్టటం ప్రారంభించాడు.

'ధన్ ధన్' మని మోగిపోతూ వుంది, గుండెలు అదిరేటట్టు.

'కృష్ణా! ఒరేయ్. చంపుతాను. పో. అవతలకి పో.' అంటూ గర్జించాడు ముసలాయన. కోపంతో, అసహ్యంతో వణికిపోతున్నాడు ఆయన. ముసలాయన చేతిలోని కర్ర పైకి లేచింది విసురుగా.

పార్వతి నిలువెల్లా వణికిపోయింది.

'నాయనా! కృష్ణా. ఆగు. నా మాట విను.' అంటు పరుగెత్తి కొడుకుని కావలించుకొనింది; కావలించుకొని ఏడ్చింది. గుండెలు పగిలేట్టు శోకించింది. మనసు ద్రవీభూతమై బాధాతప్తమయింది. మమత పొంగి కాల్వలు కట్టింది. క్షణాలు గడిచాయి.

అప్పటికే –

అయిపోయింది. అకార్యం జరిగిపోయింది, అనుకోకుండానే.

పార్వతి తల పగిలి, రక్తం పొంగింది.

పొంగి కొడుకుని ముంచివేసింది, ఎర్రగా.


'అమ్మా!' – అమ్మ గుండెలలోని మమతారుురులని గుర్తించలేక ఇంతకాలమూ అమ్మని మోసం చేయటానికే అలవాటు పడిన నీచుడయిన కొడుకు భయవిహ్వలుడై ఆక్రోశించాడు.

'పార్వతీ'– కోమలమయిన ఆ మనసుని కర్కశంగా శాసించటమూ, అణచి వుంచడమూ మాత్రమే తెలిసిన ముసలాయన, కన్నుచెదిరి గుండెలు పగిలేలా అరిచాడు.

'అత్తయ్యా' – స్త్రీత్వంలోని సున్నితత్వాన్నీ గొప్పదనాన్నీ గ్రహించి అనుసరించటానికి నిరాకరించిన కోడలు కెవ్వున అరిచింది!

ముగ్గురూ గోడుగోడున ఏడ్చారు!

ఎవరు ఎన్నివిధాలుగ ఏడ్చి ఉపయోగం లేదన్నట్టు, స్మశానంలోంచి ఒక నక్క తన ఏడుపు ఏడ్చింది.



మీ పిల్లలకి కాల్షియం శాండోజ్
ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్టంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్న పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ యియ్యండి.
గట్టి పళ్లు, పటిష్టమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు యిస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B12తో అది పుష్టివంతం చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది.
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న, 4 నెలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది.

dCP/CS/7e. Tel

ధర్మపథం: వివిక్త ప్రదేశపు విశిష్టత

విద్యాభ్యాసమువకు గాని, నిశ్చలమైన ధ్యాన మునకు గాని ప్రశాంతత మిక్కిలి అవసరము. ఆ ప్రశాంతత వివిక్త స్థలము నందే- నిర్జనమైన చోటనే సులభము.

ప్రారంభావస్థలో సాధనకు ఈ ప్రశాంత ప్రదేశము ఆవశ్యకమై యుండును. కాని, సాధనలో ఆరితేరిన పెద్దలకు మాత్రము దీనితో పనిలేదు. ఎట్టి ప్రదేశము నందు ఉన్నను వారి ధ్యాన నిష్ఠకు ఎట్టి ఆటంకము కలుగదు. లౌకిక విషయములు ఏమాత్రము వారి మనస్సులను చలింపజేయ లేవు.

విద్యాభ్యాస కాలంలోనే శిష్యునికి మనో నిశ్చలత్వం కోసం ప్రశాంత ప్రదేశం ఉండ వలెనే కాని, విద్యాపరిపూర్ణులైన పండితులకు అక్కరలేదు. ఏ స్థలంలోనైనా వారు తమ పాండిత్య ప్రకర్షను ప్రకటించగలరు.

ఈ విషయాన్ని ఒక చక్కని ఉదాహరణతో వివరించవచ్చును.

ఒక చిన్న మొక్క ఉన్నది అనుకుందాం. దానికి పాదుచేసి, నీళ్ళుపోసి, పెంచితే అది పెద్దదవుతుంది. లేకపోతే చచ్చిపోతుంది. దాని ఆకులు మేకలు అవీ తినివెయ్యకుండా చూడాలి. అందుకోసం దానిచుట్టూ ముళ్లకంచె వెయ్యాలి. అలా చేసినప్పుడే దాన్ని జాగ్రత్తగా పెంచడం సాధ్యమవుతుంది.

బాలారిష్టాలు దాటి ఆ మొక్క బాగా పెరిగి వృక్షమయేవరకూ జాగ్రత్తగా ఉండవలసిందే! అది మహావృక్ష మయాక దానికి ఎట్టి రక్షణా అక్కరలేదు. అది ఎత్తుగా పెరిగిపోవడంవల్ల దాని ఆకులు మేకలు మొదలైనవాటికి అందవు. దానిచుట్టూ ముళ్లకంచె అనవసరం. నీటిని పొయ్యనక్కరే లేదు.

అందువల్ల ఉపాసకునికి ప్రారంభావస్థలోనే సాధనకు వివిక్త ప్రదేశం ముఖ్యగునవి కావాలి.

సాధనలో ఆరితేరిన తర్వాత ప్రశాంత ప్రదేశం అక్కరలేదు. ఎట్టి జనసమ్మర్దం గల చోటులోనయినా అతడు తన సాధనను కొనసాగించగలడు.

—బులుసు వేంకటరమణయ్య.

డాక్టర్ సలహాలు

డా. కె. వెంకటేశ్వరరావు

పి. వి. పి. భీమవరం

మా కజిన్ ఒకతనికి 20 సం.లు. అతనికి అత్యవసర పరిస్థితులలో ఒక కిడ్నీ తీసివేయవలసి వచ్చినది. ప్రస్తుతము బాగానే వున్నా భవిష్యత్తుకు ఏ విధంగానైనా ఆటంకము కలుగుతుందా?

మూత్ర పిండాలు రెండింటిలో ఒకటి మాత్రం తీసివేయటం వల్ల ప్రాణానికి ఏ మాత్రం అపాయం లేదు. కాని తీసివేయబడిన మూత్ర పిండము ఏ కారణం చేత అయితే ఆదే కారణం.

ఇ. ఎస్. రాయగడ.

నా కుమారుని వయస్సు 9 సం. లు. నిద్రపోయే సమయంలో వూపిరి సరిగా పీల్చలేడు. నోటితో గాలి పీలుస్తుంటాడు. నెలకొకసారైనా జ్వరం వస్తూ వుంటుంది.

ఇలా జరగటం— ముక్కులోపలి ప్రదేశంలో అందరికీ ఉండే 'అడినాయిడ్స్' అనే గ్రంధులు వాయటం వలననే. ఈ గ్రంధి వాయటం వలననే జ్వరం రావటం, ముక్కునుంచి గాలి పోయేమార్గంలో అవరోధం ఏర్పడటం వల్ల, నోటితో గాలి పీల్చటం జరుగుతుంది. 'ఇ— ఎన్.టి.' వైద్యుల సలహా ప్రకారం మందులు వాడటం, అవసరమైతే శస్త్ర చికిత్స చేయించుకోవటం వల్ల ఈ రోగాన్ని నివారించవచ్చును.

ఎల్. కె —సిరిపురం

మా చెల్లెలుకు 18 సంవత్సరములు 12 వ ఏటనే పుష్పవతి అయినది. రెండు సంవత్సరములవరకూ బుతుక్రమము సరిగానే వున్నది. ఇప్పుడు బుతుక్రమము ఆగిపోయినది. ఈ కాలంలోనే వైట్ డిశ్చార్జి కూడా వుంటున్నది. దీనికి తగిన సలహా ఇవ్వండి.

శరీరంలో రక్తం లోపించటం., ఆడవారికి వుండవలసిన హార్మోనులు తగిన పరిమితిలో లేక తగ్గివుండటం, జననేంద్రియాలలో రాగల కొన్ని రోగాలు ఇలా రావటానికి ముఖ్యకారణాలు. వీటికి నిపుణులైన లేడీడాక్టర్ను పరీక్షించి, తగిన చికిత్స చేస్తారు.

ఇలాంటి రోగాలకు రోగిని పరీక్షించకుండా సలహా చెప్పటమో, లేక మందులు వ్రాయటమో కష్టం.

FREE! ఉచితం!

నమ్మకస్థులు

చాల కాలమువెనుక ఇంగ్లండుదేశములోని ఒక పల్లెలో ఒకరైతు తన పొలములో పనిచేయుచుండగా గుర్రాలమీద ఎక్కి తన చేను మధ్య నుండి దాటిపోతున్న కొంతమంది సైనికులనుచూచాడు. అతడు అపురూపంగా పెంచుతున్న తోటని ఈ గుర్రాలెక్కడ తొక్కివేస్తాయో అనే భయం తన దగ్గరనున్న ఒక పనివానిని పిలిచి "వారు ఆ భాగాన్ని తొక్కివేయకుండా ఆ ద్వారం వ: మూసి వేయమని ఎంత అడిగిన తెరవవలదని" ఆజ్ఞాపించాడు. యజమాని ఆజ్ఞను శిరసావహించి ఆ బాలుడు గుర్రపు రవుతులు దాటిపోకుండ ద్వారం మూసివేసి అక్కడే నిల్చున్నాడు. గుర్రపు రవుతులు దగ్గిరకు వచ్చారు. మూసిన ద్వారాన్ని తెరువమని ఆజ్ఞాపించారు. ఆ కుర్రవాడు ఏమాత్రం జంకకుండా ద్వారం తెరచుటకు నిరాకరించాడు. బ్రతిమాలాడారు. భయపెట్టారు. లంచంఎరచూపారు. బాలుడు దేనికి లొంగలేదు. తన్ను ఏమి చేసినా సరే యజమాని ఆజ్ఞను అతిక్రమించనన్నాడు.

ఇంతలో ఆ రవుతుల మధ్యనున్న ఒక వ్యక్తి ముందుకు వచ్చి "ఒరే! నేనెవ్వరో తెలుసా నన్నుడ్యూక్ఆఫ్ వెల్లింగడన్ అంటారు. నేను సైన్యములో ఒక గొప్ప అధికారిని, నేను ఈ సైనికులు దాటిపోవునట్లు ఈ ద్వారం తెరువమని ఆజ్ఞాపించుచున్నాను." బాలుడు ఏమాత్రం భయపడలేదు. తనతల మీదనున్నటోపితీసి చేతుల్లో వుంచికొని, తన శిరస్సువంచి అతి గౌరవముతో సనమస్కరించాడు. "ప్రభు! సైన్యములో ఇంతగొప్ప పదవిలో నుండి, నా యజమాని నాకిచ్చిన ఆజ్ఞను అతిక్రమించమని ఆదేశిస్తున్నారా! మన్నించండి, ఎటువంటి పరిస్థితి వచ్చినా ఈ ద్వారం తెరువను, మిమ్ములను ఈ మొక్కల మధ్యనుండి దాటనియ్యను. అది నా యజమాని ఆజ్ఞ. దానిని అతిక్రమించలేను ప్రభు"

బాలుని నిజాయితీకి మెచ్చిన అధికారి ఒక బంగారుకాసును తీసి వాని చేతులో వుంచుతూ ఎవ్వరికీ తలవంచక "ఎవ్వరికీ భయపడక, లంచానికి కూడా లోబడక తమ కర్తవ్యం నిర్వహించే నీలాటి వారికి నా జేజేలు" అంటూ మరొక మార్గములో సాగిపొయ్యారు.

దేవుడు మానవున్ని తన స్వరూపములో సృష్టించాడు. తనసుగుణాలను అలవర్చుకొని, నమ్మకమైన కావలివారుగ మనముకూడ ప్రవర్తించాలని, మరణపు పర్యంతము తనకోసమే నిలబడాలని ఎటువంటి లోభమునకు లోబడగూడదని ఆ దేవుడు తన బిడ్డలను కోరుకొంటున్నాడు.

ఎన్నడైనా ఘాటు మధ్యం త్రాగాలని, మత్తుమందు సేవించాలని, పొగాకు చుట్ట సిగరెట్టు కాల్చాలనేశోధన కలిగినప్పుడు మీ నోటి ద్వారాలను బంధించి వుంచండి. అబద్ధాలు కల్పించమని, అవిధేయత చూపమని, అక్రమముగా ప్రవర్తించమని, చేయకూడని కృత్యాలు చేయమని ఎవ్వరైనా బోధించినప్పుడు మీ చెవుల ద్వారం బంధించండి చెవిటి వానిగా ప్రవర్తించండి. లోకమంతా జయింపవచ్చుగాని తన్నుతాను జయించుకోవటం బహుకష్టం. అలా శోధనలు జయించువారు ధన్యులు. వారు శోధనలకు నిలచినవారై దేవుడు తన్ను ప్రేమించు వారికి వాగ్దానము చేసిన జీవకిరీటమును పొందెదరు.


– చదలవాడ చంద్రమతీదేవి.

ఉచితం	ఉచితం
మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధనమీద చక్కని సర్టిఫికెట్ పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకములు కావాలన్నా ఒక కార్డు మీద మీ అడ్రసుతో స్పష్టంగా వ్రాయండి. పోస్టుఖర్చులుకూడా మావే. HOPE.	ఇదీ అడ్రసు : ఎస్. జాన్ డేవిడ్, నిరీక్షణ, పోస్టుబాక్సు నెం : 12, చిలకలూరిపేట, (గుంటూరుజిల్లా) A.M.G.

The Gospel Message Inserted by Mr. S. John David, Nireekshana, Post Box No: 12, Chilakaluripet, For A.M.G. Through M/s. Hope Advertising & Public Relations, Swamy Street, Gandhinagar, Vijayawada-520003.



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పించు
DHRUVA CHITHRA
ధ్రువ చిత్ర వారి
చిన్ననాటి కలలు
LAKSHMI PUBS
దర్శకత్వం: టి. లెనిన్ బాబు B.Sc., నిర్మాతలు: టి. భరద్వాజ్ B.E., ఇ. యస్. రెడ్డి M.B.B.S.,
ఆంధ్ర-నైజాం: లక్ష్మి ఫిలింస్ సీడెడ్ హక్కుదార్లు: విజయమల్లేశ్వరి కంబైన్స్ రిలీజ్: జయలక్ష్మి పిక్చర్స్ మైసూరు: సుధాచిత్ర